

## అంతా ఏఐ మాయ!

మోదీ, రాహుల్‌కు బార్బీ మేకోవర్..

ఈ చిత్రం పుణ్యమాని అంతటా గులాబీ రంగు పులుముకొంది 10


/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
29-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 178
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


శ్రావణ మాసం, శనివారం, తిథి : ఏకాదశి మ.01.05 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, తె :12.55 వరకు, వర్జ్యం: సా.08.04-09.32 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.40-08.32 వరకు, రాహుకాలం: ఉ.09.10-10.46 వరకు




## గ్రూపింగ్‌కు కన్వీనర్‌ను నియమిస్తాం

మేము 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాం: ఖర్గే

ఆగస్ట్ 15 తర్వాతే ముంబయిలో ప్రతిపక్ష కూటమి మూడో సమావేశం!

**న్యూఢిల్లీ, జూలై 28 :** ప్రతిపక్ష కూటమి 'ఇండియా'(ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్) తన మూడో సమావేశాన్ని ఆగస్టు 15 తర్వాత లేదా సెప్టెంబర్ మొదటి వారంలో ముంబైలో నిర్వహిస్తుందని కాంగ్రెస్ మహారాష్ట్ర అధ్యక్షుడు నానా ..మిగతా 10లో

# విషాదం మిగిల్చిన వరద





## జంపన్న వాగులో గల్లంతైన మొత్తం 9మంది మృతదేహాలు లభ్యం

మృతదేహాలు వెలికితీసిన రెస్క్యూ టీమ్

భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్థం

మోరంచలో మేటవేసిన బురద, ఇసుక

ఇప్పుడే నీటినుంచి తేరుకుంటున్న గ్రామం

మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

ఎప్పుడూ పడనంతగా భారీ వర్షంతోనే తీవ్రనష్టం

అన్ని విధాలుగా అండగా ఉంటామన్న మంత్రి సత్యవతి

**ములుగు, జూలై 28 (మనం న్యూస్):** జిల్లాలో రెండు, మూడు రోజులుగా కురుస్తు్న భారీ వర్షాలకు జనజీవనం స్థంభిచిపోయింది. వాగులు, వంకలు పొంగి పొర్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా, ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో గురువారం వరదలో గల్లంతైన తొమ్మిది మంది మృతి చెందారు. శుక్రవారం ఉదయం గల్లంతైన వ్యక్తులలో ఐదు మృతదేహాలు లభించగా మధ్యాహ్నం వరకు మరో నాలుగు మృతదేహాలు లభించినట్లు సమాచారం. దీంతో గడిచిన 24 గంటల్లో ములుగు జిల్లాలో తొమ్మిది మంది వ్యక్తులు వరదల కారణంగా మృతి చెందారు. వర్షం కొంత తెరిపి వ్వడంతో జలదిగ్భందంలో చిక్కుకుని మునిగిపోయిన ఇండ్లు తేలాయి. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లు ధ్వంసమైపోయాయి. వరద ఉధృతికి పలుచోట్ల రహదారి కొట్టుకుపోయాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. బాధితులకు ప్రభుత్వం ..మిగతా 2లో



## ప్రతిష్ఠంభన మధ్యే విపక్షాల ఆందోళన

పార్లమెంట్ సోమవారానికి వాయిదా

వరుసగా ఏడోరోజూ మణిపూర్ మంటలు

టిఎంసి నేత ఒబ్రెయిన్‌పై మండిపడ్డ ధన్‌కడ్

సమస్య చర్చించడానికి రూల్ 267 కావాలని లేదు : గోయల్

**న్యూఢిల్లీ, జూలై 28 :** మణిపూర్ అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యులు పట్టువిడుపులు లేని ధోరణ ప్రదర్శించడంతో వరుసగా ఏడోరోజు కూడా పార్లమెంటు సమావేశాలు వాయిదా పడ్డాయి. ఉభయ సభల్లో ప్రతిష్టంభనతో పార్లమెంట్ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో చైర్మన్ జగ్దీప్ ధన్‌కఢ్, టీఎంసీ నేత డెరిక్ ఒబ్రెయిన్ మధ్య తీవ్ర వాగ్యుద్ధం చోటుచేసుకుంది. మణిపూర్ అంశంపై రూల్ 267 కింద విపక్షాలు ఇచ్చిన నోటీసును ధన్‌కఢ్ తోసిపుచ్చడంతో టీఎంసీ ఎంపీ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో వీరిమధ్య వాదన చోటుచేసుకుంది. దీంతో సభను చైర్మన్ వాయిదా వేశారు. అటు, లోక్‌సభలోనూ మణిపూర్ అంశంపై విపక్ష నేతలు ఆందోళన కొనసాగించడంతో సభ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా పడింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపజేస్తున్నాయి. కాంగ్రెస్, టీఎంసీ, ఆప్ తదితర పార్టీల ఎంపీలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఘర్షణలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్య వాడివేడి సంభాషణ జరిగింది. చివరికి సభ అర్ధాంతరంగా వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా ..మిగతా 10లో



## ఢిల్లీలో డెంగ్యూ విజృంభణ..

అధికారులతో సీఎం కేజ్రీవాల్ సమీక్ష

దోమల ఉత్పత్తికి అవకాశమిచ్చే ఇళ్లకు రూ. 1000, వాణిజ్య సంస్థలకు రూ. 5000కు జరిమానా

**న్యూఢిల్లీ, జూలై 28 :** వరుసగా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా వైరల్ జ్వరాలతోపాటు డెంగ్యూ ..మిగతా 10లో

# మహోగ్ర గోదావరి!



భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ

53.1అడుగులకు పెరిగిన నీటిమట్టం.. హైఅలర్ట్ జారీ

నేడు 54.5 అడుగులకు చేరవచ్చని సీడబ్ల్యూసీ హెచ్చరికలు

ఎగువ గోదావరిలో అన్ని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత

దిగువన భారీగా పెరిగిన వరద ఉధృతి

**హైదరాబాద్/మంథని, జూలై 28 (మనం న్యూస్):** గోదావరి నది మహోగ్రరూపం దాల్చింది. ఎగువన మహారాష్ట్రలోని బాబ్లీ బ్యారేజీ నుంచి తెలంగాణలోని సీతమ్మసాగర్ దాకా అన్ని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో వరద ఉధృతి పెరుగుతోంది. పరీవాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో శుక్రవారం రాత్రి 9 గంటలకు భద్రాచలం వద్ద ..మిగతా 2లో

# 31న కేబినెట్ భేటీ

3నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

వచ్చే ఎన్నికల దృష్ట్యా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం


ఎజెండాలో 40 నుంచి 50 వరకు అంశాలు...

నిరుద్యోగ భృతి లాంటి అమలు కాని హామీలు, పెండింగ్ అంశాలపై చర్చించే చాన్స్

కొత్త హామీలు, పథకాల ప్రకటనపైనా పరిశీలన!



**హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్):** ఆగస్టు నెల 3వ తేదీ నుంచి రాష్ట్ర శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నిరోజులన్నది బిఎసి సమావేశంలో నిర్ణయిస్తారు. చర్చించే వివిధ అంశాలపైనా ఇందులో ఖరారు చేస్తారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్‌కు మరో మూడు నెలలే సమయం మిగిలి ఉన్న నేపథ్యంలో అమలు చేయాల్సిన కార్యాచరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోవడానికి వీలుగా సీఎం కేసీఆర్ ఈ నెల 31న రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే కేబినెట్ భేటీకి భారీ ఎజెండాను ఖరారు చేశారు. 40 నుంచి 50 అంశాలపై మంత్రివర్గం చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకునే ..మిగతా 2లో



## కావాలనే లీక్ చేశారు

మణిపూర్ నగ్న ఊరేగింపు ఘటనపై హోం మంత్రి వ్యాఖ్యలు

దేశాన్ని కుదిపేసిన మణిపూర్ కీచక పర్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే ఆ వీడియోను విడుదల చేశారని.. దీని వెనుక కుట్ర దాగి ఉందనేది తేల్చాల్సి ఉందని తెలిపారాయన. 10

**మంచిమాట**

పదిమంది మనం చేసే ప్రతీ పనిని ప్రశంసించాలని ఆరాటపడటం వల్ల మనలోని బలహీనత బయటపడుతుంది

**శుభోదయం**



## ఓ ఎంపికి సమాచారం ఇవ్వకపోతే ఎలా?

ఓఆర్ఆర్ టెండర్ల సమాచారంలో గోప్యత ఎందుకు?

టెండర్ సమాచారాన్ని పదిహేను రోజుల్లోగా ఇవ్వండి

రేవంత్ పిటిషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం 2



## కాలనీలు జలమయం

వరంగల్ వరదలపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిరంతర పర్యవేక్షణ: మంత్రి ఎర్రబెల్లి

**హనుమకొండ, జూలై 28 (మనం న్యూస్):** నలభై ఏండ్లల్లో ఎన్నడూ లేని వర్షాలు ఈసారి పడ్డాయని, వరదలపై విపక్షాలు రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరదలతో చాలా కాలనీలు జలమయం ..మిగతా 2లో

## మేం నిర్మాణాత్మక సూచనలే చేస్తున్నం




భాగ్యనగరాన్ని భ్రష్టుపట్టించి ప్రతిపక్షాలపై నిందలా ?

కల్వకుంట్ల కుటుంబమే రాజకీయాలు చేస్తోంది

మంత్రి కేటీఆర్‌కు కిషన్ రెడ్డి కౌంటర్

జూబ్లీహిల్స్ వెంకటగిరిలో పర్యటించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 2



## తెలంగాణలో అంతా 'గ్రీన్'!

ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో ప్రారంభం

రాష్ట్రంలోని 1000 గ్రామాల్లో గంగదేవిపల్లి గ్రీన్ మోడల్

దేశంలో మొట్టమొదటి గ్రీన్ బిల్డింగ్, గ్రీన్హోమ్, గ్రీన్ ఎయిర్‌పోర్టు లాంటివి గర్వకారణం

మంత్రి కేటీఆర్ 2

## మేం నిర్మాణాత్మక సూచనలే చేస్తున్నం

హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్): భాగ్యనగరాన్ని భ్రష్టుపట్టిస్తూ ప్రతిపక్షాలపై నిందలు వేస్తారా అని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ విమర్శలకు బీజేపీ స్టేట్ చీఫ్ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం జూబ్లీహిల్స్ వెంకటగిరి డివిజన్ లో పొంగిపొర్లుతున్న నాలాలను ఆయన పరిశీలించారు. స్వయంగా నీళ్లలో నడుస్తూ సమస్యలు తెలుసుకున్నారు. అక్కడి నుంచే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము రాజకీయం చేయడం లేదు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు చేస్తుంటే... రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే రాజకీయాలు చేస్తోంది. వారం రోజులుగా హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో అధిక వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. జనజీవనం స్తంభించిపోయింది.హైదరాబాద్‌లో వరద కాలువలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా స్పందించలేదు. వర్షపు నీటి కాలువలు పూడిక తీయని కారణంగా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పూడిక తీసే కాంట్రాక్టర్లకు జీహెచ్ఎంసీ సకాలంలో బిల్లులు చెల్లించక పనులు ఆగిపోయాయి. హైదరాబాద్ నగరాన్ని ఇస్తాంబుల్ చేస్తం.. సింగపూర్, లండన్, న్యూయార్క్, వాషింగ్టన్ చేస్తామని ముఖ్యమంత్రి అనేక సార్లు చెప్పారు. కానీ చిన్న వర్షాని కే హైదరాబాద్ అతలాకుతలమై జన జీవనం స్తంభించిపోయింది' అని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో అంతా 'గ్రీన్'!

హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా గ్రీన్ బిల్డింగ్ మూవ్మెంట్ 2001 నుంచి ప్రారంభమైందని, దాని ప్రధాన కార్యాలయం హైదరాబాద్లో ఉండడం గర్వకారణమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు పేర్కొన్నారు. మాదాపూర్లోని హైటెక్స్‌లో శుక్రవారం నుంచి మూడురోజుల పాటు నిర్వహిస్తున్న ఐజీబీసీ (ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్) గ్రీన్ ప్రాపర్టీ షో–2023ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే మొదటి గ్రీన్ బిల్డింగ్, గ్రీన్హోమ్స్, గ్రీన్ ఎయిర్పోర్టు, రైల్వేస్టేషన్, ఫ్యాక్టరీ బిల్డింగ్లు తెలంగాణలో ఉన్నాయని కేటీఆర్ చెప్పారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణలో గ్రీన్ ఫుట్‌ప్రింట్స్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భవనాలు, ఆస్పత్రులు, ఇండస్ట్రియల్ పార్కులు, ఐటి పార్కులు ఐజీబీసీ ప్రమాణాలతో ఉండేలా చూస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన సెక్రటేరియేట్, టీహబ్, టీవర్క్స్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, 33 జిల్లాల్లోని నూతన కలెక్టరేట్ భవనాలు, ప్రతి జిల్లాలో ఆస్పత్రులు, హెల్త్కేర్ క్యాంపస్లు గ్రీన్ సర్టిఫికేషన్కు లోబడి ఉన్నాయని చెప్పారు. భవనాలే కాకుండా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వంటి పట్టణాలు ఐజీబీసీ ప్రమాణాలను పాటిస్తున్నాయని తెలిపారు. తెలంగాణలో హరితహారం 24 శాతం నుంచి 33 శాతానికి పెరిగిందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ఏఐపీహెచ్ గ్రీన్సిటీ అవార్డు హైదరాబాద్కు దక్కిందని చెప్పారు.

పట్టణాలు, గ్రామాలకు కేటాయించిన బడ్జెట్లో 10 శాతం పచ్చదన పరిరక్షణకు కేటాయించామని కేటీఆర్ తెలిపారు. గత 8 సంవత్సరాలలో 2.60 కోట్ల మొక్కలు నాటామని, వాటిలో కనీసం 85 శాతం మొక్కలను రక్షించే విధంగా కార్యక్రమాలను చేపట్టినట్టు చెప్పారు. గ్రామాలలో కూడా ఎల్ఈడీ లైట్లను అమర్చినట్టు తెలిపారు. వరంగల్లోని గంగాదేవి పల్లి గ్రామానికి గ్రీన్ విలేజ్ రేటింగ్లో ప్లాటినం అవార్డు వచ్చిందని చెప్పారు.

### అన్ని పట్టణాల్లో స్వచ్ఛబడి

తెలంగాణలోని అన్ని పట్టణాల్లో స్వచ్ఛబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఆసియాలోనే అతిపెద్ద వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ జవహర్నగర్లో ఉంది. బిల్డర్లు రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, రీచార్జి వంటి నాలుగు సూత్రాలను పాటించి గృహ నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. సీఐఐ (కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్) తెలంగాణ చైర్మన్, ఐజీబీసీ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సి.శేఖర్రెడ్డి తదితరులు మాట్లాడారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలు జలమయం

(మొదటిపేజీ తరువాయి)

అయ్యాయని చెప్పారు. నీట మునిగిన కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. వారికి ఆహారం, మంచినీటి బాటిళ్లు అందించామని తెలిపారు. హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని జవహర్కాలనీ, గుండ్ల సింగారం ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ.. అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు చాలా కష్టపడ్డారని, వారి శ్రమ వెలకట్టలేదని చెప్పారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు సహాయం అందించారని తెలిపారు. వరంగల్ వరదలపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని వెల్లడించారు. అనంతరం మామునూరు హెలీప్యాడ్ నుంచి ఏటూరు నాగారం, కొండాయిలో వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార పొట్లాలు, తాగు నీరు, మందులను హెలికాప్టర్ ద్వారా పంపించారు. భద్రాచలం ప్రాంతంలో వరదల్లో చిక్కుకుని ఆందోళన చెందుతున్న బాధితుల కోసం ప్రత్యేక హెలికాప్టర్ను, సహాయక బృంధాలను పంపించారు.

## ఇళ్ళలో ఒక్క వస్తువు కూడా పనికి వచ్చేలా లేవు

### బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే.. ఉమ్మడి వరంగల్ జిల్లాను వర్షా అతలాకుతలం చేశాయి. వరంగల్ జిల్లాలో వరద నీరు పోటెత్తడంతో.. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అంతేకాకుండా.. కొన్ని చోట్ల ప్రజలు వరదల్లో చిక్కుకొని కొన్ని గంటలపాటు బిక్కుబిక్కుమంటూ గడిపారు. అయితే.. ఇవాళ హనుమకొండ జిల్లాలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పది ఫీట్లకు పైగా వరద వచ్చిందని, ఇళ్ళలో ఒక్క వస్తువు కూడా పనికి వచ్చేలా లేవని ఆయన అన్నారు. బియ్యం, పప్పు, ఉప్పు అన్ని తడిచి ముద్ద అయిపోయాయన్నారు ఈటల రాజేందర్. గతంలో వరదల సమయంలో కేటీఆర్ తో కలిసి వచ్చి పర్యటించానని, గతంలో కొన్ని ఆక్రమణలను మా ముందే అప్పుడు కూల్చి వేశారన్నారు. వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, నష్టపోయిన వారికి కనీసం 25 శాతం అయినా డబ్బులు చెల్లించే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేస్తున్నా అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటికి 25వేల రూపాయల చొప్పున, వ్యాపారస్తులకు లక్ష రూపాయల లోపు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి బేషాజాలకు పోకుండా డబ్బులు రిలీజ్ చేయాలని ఆయన అన్నారు.

# విషాదం మిగిల్చిన వరద..

అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇదిలావుంటే రాష్ట్రంలో ములుగు జిల్లాలో పడినంత వర్షం చరిత్రలో ఎప్పుడు చూడలేదని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. వరద బాధితులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ లో ములుగు జిల్లా ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి యస్. కృష్ణాదిత్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి గౌతమ్ పొట్రూ, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 70 సెంటీమీటర్లు పైగా భారీ వర్షపాతం నమోదు కావడం జిల్లా చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు. భారీ వర్షాల వల్ల ఇప్పటివరకు జిల్లాలో 8 మంది మృత్యువాతపడ్డారని వివరించారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, అన్ని విధాలుగా నష్టపోయిన వారికి రూ.25 వేలు తక్షణమే అందిస్తామని అన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ కోటి రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరువంచ గ్రామంలో ముగ్గురు వ్యక్తులు నీటి ప్రభావంలో కొట్టుకపోయారని వెల్లడించారు. రెండు జిల్లాలలో వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. నీటిలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్ కేటాయించారని తెలిపారు. వరద బాధితులకు ఆహారం, మంచినీరు అందిస్తున్నామని వివరించారు. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో 80 మంది గ్రామస్తులు నీటిలో చిక్కుకోగా వారికి హెలికాప్టర్ ద్వారా ఆహారం, మంచినీరు అందిస్తున్నామని అన్నారు. వర్షాల వల్ల అనారోగ్యం బారిన పడకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజలకు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఏటూరు నాగారం సమీపంలోని రామన్నగూడెం వద్ద గల పుష్కర ఘాటు వద్ద గతంలో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 18 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నదని అన్నారు. జిల్లాలో 27 పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆయా కేంద్రాలను వెయ్యికి పైగా మంది బాధితులు ఉన్నారని, రానున్న రోజులలో ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. చేపలు పట్టేందుకు చెరువులో దిగే మత్స్యకారులపై [illegible] నమోదు చేయాలని ఆదేశించారు. కూలిపోయే ప్రమాదకరంగా ఉన్న రోడ్ల రాకపోకలను నిలిపివేశామని, దెబ్బతిన్న రోడ్లను పరమ్మతులు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

### ఇంకా జలదిగ్బంధంలోనే కొండాయి గ్రామం

జంపన్నవాగు ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. ఏటూరునాగారం మండలంలోని చాలా గ్రామాలను ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. కొండాయి గ్రామంతో పాటు, మల్యాల, దొడ్ల గ్రామాల్లో సైతం పూర్తిగా ఇళ్ల పైకప్పు స్థాయిలో వరద మట్టం చేరింది. ఆయా గ్రామాల ప్రజలు బెంబేలెత్తిపోయారు. హాహాకారాలు చేస్తూ దిక్కు తోచని స్థితిలో ఎవరికి తోచిన దారిన వారు సురక్షిత ప్రాంతాలకు పరుగు తీశారు. ఎటు వెళుతున్నారో తెలియదు, ఎలా ఆశ్రయం పొందాలో తెలియదు.. ఒక్కసారిగా భయాందోళనకు గురై వరద ముంపు నుంచి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేశారు. గురువారం ఉదయం 7 గంటల సమయంలో ఊరి చుట్టూ చేరిన వరద నీరు ఒకేసారిగా ఊరంతా కమ్ముకుపోయి ఏకంగా ఇళ్లను సైతం ముంచివేసింది. జంపన్నవాగు వరద నుంచి కాపాడేందుకు నిర్మించిన కరకట్ట కూడా తెగిపోయింది. వాగుపై నిర్మించిన వారధి కుంగిపో గా వరద ఉద్ధృతికి బ్రిడ్జి కొట్టుకుపోతుందేమోనన్న భయానికి గురయ్యారు. కొండాయి గ్రామం ఇంకా జలదిగ్బంధంలోనే ఉంది.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామాన్ని వరద చుట్టు ముట్టేసింది. అంతా ఆదమరచి నిద్రపోతున్న వేళలో ఒక్కసారిగా ప్రవాహం గ్రామాన్ని కమ్మేసింది. ప్రాణాలు రక్షించుకోవడమే తప్ప వేరే వస్తువు తీసుకు వెళ్లే పరిస్థితి లేకపోయింది. నిద్ర నుంచి లేచే సరికి ప్రజలంతా నీటిలో వస్తువులు కొట్టుకుపోతున్నాయి. కళ్లముందే ముంచేస్తున్న వరద.. ఏం చేయాలో తెలియక మోరంచపల్లిలో హాహాకారాలు మిన్నంటాయి. ప్రాణాలను రక్షించుకునేందుకు కుటుంబాలను రక్షించుకునేందుకు పరుగులు పెట్టాల్సి వచ్చింది. కష్టపడి సంపాదించుకున్న వస్తువులన్నిం టినీ వదిలేసి ప్రాణాలను అరచేతిలో



పట్టుకొని సురక్షిత ప్రాంతాల కోసం వెతుకులాడారు. అకస్మాత్తుగా ముంచేసిన వరదతో కొందరు మేడపైకి వెళ్లి తలదాచుకుంటే... ఇంకొందరు చెట్లు ఎక్కి ప్రాణాలను రక్షించుకున్నారు. ఇలా తెల్లవార్లు బిక్కుబిక్కుమంటూ భయంతో గడిపారు. బాహ్యప్రపంచానికి విషయం తెలిసి అధికారులు వెళ్లేంత వరకు అంటే దాదాపు 10 గంటల సమయం చెట్లపై, మిద్దెలు, మేడలపై నిల్చొని ఉన్నారు. సహాయం చేయడానికి వనరులున్నా జోరు వాన అడ్డంకిగా మారింది. వారిని రక్షించేందుకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పడవలను ఉపయోగించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో అది వీలు పడలేదు. దీంతో హెలికాప్టర్ సాయంతో వారిని రక్షించే ప్రయత్నం చేశారు. ఆర్మీ హెలికాప్టర్లను అక్కడకు పంపించి వారందర్నీ సురక్షిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో ఉంచారు. సుమారు 1500 మంది జనాభా ఉండే గ్రామం మునిగిపోవడంతో జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించారు. ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు ధైర్యం చెప్పారు. పడవల్లో వీలైనంత మందిని రక్షించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వరద శాంతించిన తర్వాత గ్రామానికి వెళ్లి అక్కడి పరిస్థితులు చూసిన ప్రజలకు దుఃఖం ఉబికి వస్తోంది. ఊరంతా ఇసుక మేటలు వేసింది. ఇళ్లన్నీ బురద మయమయ్యాయి. చాలా వరకు నిత్యవసర వస్తువులు వరదలో కొట్టుకుపోయాయి. ఫర్నీచర్ పూర్తిగా తడిసి పాడై పోయింది. కొంత వరదలో కొట్టుకుపోయింది. తినడానికి తిండి లేదు. కూర్చోవడానికి, పడుకోవడానికి స్థలం లేదని బోరుమంటున్నారు మోరంచపల్లి వాసులు.

## 31న కేబినెట్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

అవకాశముంది. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 'నిరుద్యోగ భృతి'లాంటి అమలు కాని హామీలతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఇతర అంశాలపై చర్చించే అవకాశాలున్నాయి. పాక్షికంగా అమలైన పంట రుణాల మాఫీ లాంటి అంశాలు కూడా చర్చకు రానున్నట్టు తెలిసింది. అలాగే ఎన్నికలు పురస్కరించుకుని కొత్త హామీల ప్రకటనకు ఉన్న అవకాశాలను కేబినెట్ సమీక్షించనున్నట్టు సమాచారం. సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించడానికి ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తుల స్వీకరణను ప్రభుత్వం ఇంకా ప్రారంభించలేదు. ఇందుకు సంబంధించి మంత్రివర్గం నిర్ణయం తీసుకోవచ్చు.

### ఉద్యోగులకు వేతన సవరణ, పదోన్నతులు..

గత ఏప్రిల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పీఆర్సీ వర్తింపజేయాల్సి ఉండగా, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ను నియమించలేదు. ఈ నేపథ్యంలో పీఆర్సీ ఏర్పాటు, మధ్యంతర భృతి(ఐఆర్) ప్రకటనకు ఉన్న అవకాశాలను మంత్రివర్గం సమీక్షించే అవకాశాలున్నాయి. ఉపాధ్యాయులు, భాషా పండితులు, పీఈటీలు దీర్ఘకాలంగా పదోన్నతులు, బదిలీల కోసం నిరీక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న 2 లక్షల మందికి పైగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. నెలల తరబడిగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ అంశాలపైనా కేబినెట్ చర్చించ వచ్చని చెబుతున్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు వేతన సవరణ అమలు, సంస్థ ఆర్థిక పరిస్థితిపై మంత్రివర్గం చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. ఈ అంశాన్ని కేబినెట్ ఎజెండాలో చేర్చారు.

### వర్షాలు, వరదలపై...

భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రంలో జరిగిన నష్టం, భవిష్యత్తు లో తీసుకోవాల్సిన నివారణ చర్యలపై కేబినెట్ సమీక్షించనుంది. వానాకాలం పంటల పరిస్థితిని అంచనా వేయడంతో పాటు అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై చర్చించనుంది. రహదారులు తెగిపోవడం వంటి వాటిపై చర్చించి నష్టాన్ని అంచనా వేయనుంది. యుద్ధప్రాతిపదికన రోడ్ల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకోనుంది.

## మహోగ్ర గోదావరి!

(మొదటిపేజీ తరువాయి)

గోదా వరి వరద 14,32,336 క్యూసెక్కులకు, నీటిమట్టం 53.1 అడుగులకు చేరింది. దీనితో అధికారులు మూడో ప్రమాద హె చ్చరికను జారీ చేశారు. శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో నీటి మట్టం 54.5 అడుగులకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) హెచ్చరించింది. దీనితో అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ముంపు ప్రాంతాలు, కాలనీల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. సహాయక చర్యల్లో పాలుపంచుకునేందుకు ఆర్మీ హెలికాప్టర్ భద్రాచలం చేరుకుంది. శనివారం మధ్యాహ్నం నాటికి నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పట్టనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఎగువ నుంచి ప్రవాహాలు..

శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువన నుంచి శ్రీరాంసాగర్‌కు 1.75 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా.. 58వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. కడెం నుంచి 25,517 క్యూసెక్కులు వదులుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 6,44,871 క్యూసెక్కుల వరద వస్తుండగా.. 6,94,482 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఈ నీటికి దిగువన ప్రాణహిత, ఇంద్రావతి, ఇతర ఉపనదులు, వాగులు తోడై.. లక్ష్మి బ్యారేజీ వద్ద 13,79,910 క్యూసెక్కులు, సమ్మక్కసాగర్‌కు 14,47,560 క్యూసెక్కులు, సీతమ్మసాగర్ వద్ద 13,48,091 క్యూసెక్కులు వరద నమోదైంది. ఆ నీరంతా దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా.. మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతి బ్యారేజీలోకి భారీగా వరద చేరడంతో చందనాపూర్ వాగు బ్యాక్ వాటర్ సరస్వతి పంపుహౌస్ సమీపంలోకి చేరింది. పంపూహౌస్ నుంచి బ్యారేజీ డెలివరీ వ్యవస్థ వరకు వేసిన పైపులైన్ల మీదుగా వరద ప్రవహించింది.

### బిరబిరా కృష్ణమ్మ పరుగులు

ఎగువన విస్తారంగా వానలు పడుతుండటంతో కృష్ణా ప్రధాన నదిలో వరద పెరుగుతోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజె క్టులు దాదాపు నిండటంతో లక్షన్నర క్యూసెక్కుల వరదను దిగువకు వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టుకు 1.90 లక్షల క్యూసెక్కులు వస్తుండగా.. గేట్ల ద్వారా, విద్యుదుత్పత్తి ద్వారా 1,58,277 క్యూసెక్కులను వదిలేస్తున్నారు. దీనికి దిగువన ప్రవాహాలు తోడై.. శ్రీశైలం ప్రాజెక్టులోకి 1.25లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. జలాశయంలో నీటి మట్టం 826.5 అడుగులకు, నిల్వ 46.13 టీఎంసీలకు చేరాయి. ఇక నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు శుక్రవారం సాయంత్రం 20వేల క్యూసెక్కుల వరద కొనసాగుతుండగా.. ఎనిమిది గేట్లు ఎత్తి 19,223 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ఈ ప్రవాహం పులిచింతలకు చేరుతోంది. అక్కడ నీటి నిల్వ 25.67 టీఎంసీలకు పెరిగింది. కృష్ణా ప్రధాన ఉప నది తుంగభద్రపై ఉన్న డ్యామ్లోకి 1,07,118 క్యూసెక్కులు ప్రవాహం చేరుతోంది. నీటి నిల్వ 59 టీఎంసీలకు చేరింది.

## ఓ ఎంపికి సమాచారం ఇవ్వకపోతే ఎలా?

హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్): ఓఆర్ఆర్ టెండర్ల సమాచారాన్ని గోప్యంగా ఉంచడంలో అర్థం లేదని, ఓ ఎంపి అడిగితే దానిని ఎందుకు ఇవ్వడం లేదని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అడిగిన సమాచారాన్ని లిఖితపూర్వకంగా 15రోజుల్లో ఎంపి రేవంత్ రెడ్డికి ఇవ్వాలని ఆదేశించింది. ఇందుకు ప్రభుత్వం కూడా హైకోర్టులో ఒప్పుకుంది. సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారని, ఆర్టీఐ పిటిషన్ ద్వారా అడిగినా ఇవ్వడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఆర్టీఐ ఉన్నది ఎందుకని విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా అడిగిన సమాచారం ఇవ్వకపోతే చట్టసభల్లో వారు ఏం మాట్లాడుతారని ప్రశ్నించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అడిగిన సమాచారం మొత్తం ఇస్తామని ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ కోర్టుకు తెలిపారు. రెండు వారాల్లోగా రేవంత్ రెడ్డి అడిగిన సమాచారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఓఆర్ఆర్ టెండర్లపై 26న ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. లీజు టెండర్ల విషయంలో తక్కువ మొత్తానికి కేటాయించి ముంబైకి చెందిన కంపెనీకి కట్టబెట్టారని, ఇందులో అధికార బీఆర్ఎస్ హస్తం ఉందని రేవంత్ పదే పదే ఆరోపిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టీఐ కూడా సమాచారం ఇవ్వకపోవడం.. ప్రభుత్వం నుంచి పెద్దగా స్పందన రాకపోవడంతో హైకోర్టులో పిటిషన్ వేశారు. రాజకీయవర్గాల్లో చర్చనయాంశమయింది. ఆర్టీఐకి కమిషనర్‌లు లేకపోవడంతోనే సమాచారం రావడం లేదని చెబుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్ లీజ్ పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొంత కాలంగా సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లీజులో భారీ స్కామ్ జరిగిందని, ఈ కుంభకోణంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు చేతులు మారాయని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ ఓఆర్ఆర్ లీజ్ స్కాములో తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సీఎస్ సోమేష్ కుమార్, మరో అధికారి అరవింద్ కుమార్ కీలక పాత్రధారులు అంటున్నారు. ఓఆర్ఆర్ లీజ్ స్కామ్ లో విచారణ సంస్థకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడులకు కీలకంగా మారిన ఓఆర్ఆర్ కు ప్రతి సంవత్సరం రూ. 700 నుండి రూ.800 కోట్ల వరకు టోల్ రూపంలోనే వస్తాయని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఈ టెండర్ దక్కించుకునేందుకు నాలుగు కంపెనీలు టెండర్ల కోసం బిడ్లు దాఖలు చేయగా.. దరఖాస్తుల పరిశీలన తర్వాత ఐఆర్బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఎల్1గా నిలిచింది. మొత్తం రూ.7,380 కోట్లకు బిడ్ ఖరారు అయింది. ఈ మొత్తం ఒకేసారి ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. లీజు కుదరడం తో ఇక నుండి నిర్వహణ నుండి టోల్ వసూలు వరకు ప్రైవేట్ సంస్థ పరిధిలోకి వెళ్లనున్నాయి. గత సంవత్సర కాలంగా దీనిపై హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచింది. మార్చి నెలాఖరుకు టెండర్ గడువు ముగిసిన తర్వాత మొత్తం 4 కంపెనీలు తమ బిడ్లను దాఖలు చేశాయి. ఎక్కువగా కోట్ చేసిన సంస్థకు ఓఆర్ఆర్ ను టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో లీజుగు అప్పగించారు. ఇందులో భాగంగా ముంబయికి చెందిన ఐఆర్బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ కి బిడ్ దక్కింది. ఇందులో అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఓఆర్ఆర్‌ను మొత్తం 158 కిలోమీటర్ల మేర నిర్మించారు. పలు జాతీయ, రాష్ట్ర రహదారులు దీనికి అనుసంధానమై ఉన్నాయి. ఓఆర్ఆర్ పై ఎక్కి, దిగడానికి 44 పాయింట్లు ఉన్నాయి. అలాగే 22 ఇంటర్ ఛేంజ్ జంక్షన్లు ఉన్నాయి. టోల్ వసూళ్ల కింద ఏటా రూ.400 నుండి రూ.450 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. దీనిని ఏటా 5 శాతం వరకు పెంచుకునే వెసులుబాటు ఉంది. అయితే రేవంత్ రెడ్డి ఆరోపణలన్నీ తప్పని ఇప్పటికే హెచ్ఎండీఏ ఆయనపై పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేసింది. అవి కూడా కోర్టులో ఉన్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం క్షమించరానిది : బండి

హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్): భారీ వర్షాలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే.. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు వరద దాటికి ఇళ్లు వదిలి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాల్సి వచ్చింది. అయితే.. రాష్ట్రంలో కురిసిన వర్షాలపై బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. అలర్ట్ చేసినా.ముందస్తు చర్యలేవి? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం క్షమించరానిదని, దొంగలు పడ్డ ఆర్నెళ్లకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది సర్కార్ తీరన్నారు. ఇంతవరకు సీఎం కేసీఆర్ నోరెందుకు మెదపడం లేదని, ముందే మేల్కొని ఉంటే ఇంత ప్రాణ, ఆస్తి నష్టం జరిగేది కాదన్నారు బండి సంజయ్. అంతేకాకుండా.. 'రాష్ట్ర అధికారులు కష్టపడుతున్నా సర్కార్ నుండి ఆశించిన సహకారమేది? ఎన్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగేదాకా ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలెందుకు తీసుకోలేకపోయారు? చనిపోయిన కుటుంబాలకు రూ.20 లక్షలు, ఇండ్లు కోల్పోయిన వారికి రూ.10 లక్షలివ్వాలి. యుద్ధ ప్రాతిపదికన సహాయక, పునరావాస చర్యలు తీసుకోవాలి. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటిస్తానని ఆయన వెల్లడించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల తెలంగాణలో అపార ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. ఇప్పటికే 20 మంది చనిపోయారు. మరో 25 మంది గల్లంతయ్యారు. ఇంతవరకు వారి ఆచూకీ లేదు. వేలాది సంఖ్యలో పశువులు చనిపోయాయి. వేలాది ఇండ్లు మునిగిపోయాయి. లక్షల ఎకరాల్లో పంట, ఆస్తి నష్టం జరిగింది. రోడ్లు ధ్వంసమయ్యాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు వరదలవల్ల మరణాలు సంభవించాయే తప్ప భారీ వర్షాల కారణంగా ఇంత పెద్ద సంఖ్యలో ఎన్నడూ చనిపోయిన దాఖలాల్లేవు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యమే. దొంగలు పడ్డ అర్నెళ్లకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది రాష్ట్ర ప్రభుత్వ తీరు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూనే ఉంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. ముంపు బాధిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ముందే మేల్కొని ఉంటే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే అవకాశముండేది. కేంద్ర ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగేవరకు రాష్ట్ర బృందాలు ముంపు ప్రాంతాల్లోకి వెళ్లలేకపోయాయి. రాష్ట్ర అధికారులు కష్టపడుతున్నా ప్రభుత్వం నుండి సరైన సహకారం అందకపోవడంతో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఇప్పటికీ అనేక జిల్లాల ప్రజలు భారీ వర్షాలతో అల్లాడుతున్నారు. ఈ విషయంలో కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం క్షమించరానిది. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయ పునరావాస చర్యలు తీసుకోవాలి. మరణించిన వారి కుటుంబాలకు రూ.20 లక్షలు, ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం అందించాలి. బీజేపీ కార్యకర్తలంతా ముంపు బాధిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నా. అందులో భాగంగా ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముంపు బాధిత ప్రాంతాల్లో పర్యటించబోతున్నా.' అని బండి సంజయ్ వెల్లడించారు.

## టేకేదార్లకు ప్రమాదబీమా

- త్వరలోనే వెల్లడిస్తామన్న మంత్రి హరీష్‌రావు
- కృతజ్ఞతలు తెలిపిన జిల్లా టేకేదారులు





సిద్దిపేట అర్బన్, జూలై 28, మనం న్యూస్: టేకేదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, టేకేదార్లకు పెన్షన్‌తోపాటు ప్రమాదబీమా చేయిస్తామని, ఇందుకు త్వరలోనే శుభవార్త వెల్లడిస్తామని మంత్రి హరీష్‌రావు తెలిపినట్లు బీడి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంచె నర్సింలు, టేకేదారుల ప్రతినిధి సింగిరెడ్డి ఐలారెడ్డిలు అన్నారు. టేకేదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. సిద్దిపేట జిల్లాలోని సుమారు వంద మంది టేకేదారులతో కలిసి మంత్రి హరీష్‌రావును హైదరాబాద్‌లోని కార్యాలయంలో కలిసి సమస్యలు విన్నవించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే టేకేదార్లకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. టేకేదార్లకు ఏ సమస్య వచ్చినా ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అందుబాటులో ఉండి తమ సహాయ సహకారాలు అందిస్తారన్నారు. టేకేదారులు ప్రతి రోజు కంపెనీలకు బీడీలు తరలించే క్రమంలో రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తు న్నారని, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గంలోని టేకేదారులకు రూ.5 లక్షల ప్రమాదబీమా చేయిస్తామని హామీ ఇచ్చారు. టేకేదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్‌రావుకు టేకేదారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, మల్లేశం, భాస్కర్, శేఖర్, అమర్‌నాథ్, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి



హుజూర్‌నగర్ జూలై 28, మనం న్యూస్: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అసంక్రమిత వ్యాధుల రోగుల పేదల రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని రకాల మందులు ఉచితంగా సకాలంలో అందించాలని ఆర్టిఐ సామాజిక కార్యకర్త ఎస్కే. మన్సూర్‌అలీ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఐల వెంకన్నలు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 4నెలలు నుండి అసంక్రమిత వ్యాధి గ్రస్తులు నిత్యం ఉపయోగించే అన్ని రకాల మందులు ఫార్మసీలో అందుబాటులో ఉండటం లేదని, డాక్టర్లు మందులు రాసి ఇచ్చినప్పటికి బీపీ, షుగర్‌లకు వాడే కాంబినేషన్ మందులు అందుబాటులో ఉండకపోవడంతో అసంక్ర మిత వ్యాధిగ్రస్తులు అట్టి మందులను బయట డబ్బులు చెల్లించి కొనుగోలు చేసి ఉయోగించాల్సి వస్తుందని తెలిపారు. అన్ని రాకల అసంక్రమిత వ్యాధులకు, సీజనల్ వ్యాధులకు సబంధించిన అన్ని రకాలమందులు ఫార్మసిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- అశ్వారావుపేట ఎంఎల్ఏతో తుమ్మల భేటి



దమ్మపేట, జూలై 28(మనం న్యూస్): అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు తన స్వగ్రామైన తాటి సుబ్బన్న గూడెంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. వారిద్దరు కొద్దిసేపు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యంగా చూడాలని ఎమ్మెల్యే తో అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అర్వపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

జాజిరెడ్డిగూడెం, జూలై 28, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని పీహెచ్‌సీని శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. అలాగే ఆసుపత్రులలో తేలు, పాము కాటు మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ హర్షద్, సీహెచ్‌వో ఎల్. చరణ్‌నాయక్, పల్లెదావాఖాన డాక్టర్ నగేష్, వైద్య సిబ్బంది కుంభం వీరయ్య, సైదమ్మ, శకుంతల ,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పట్ల అలసత్వం వహించరాదు







- ప్రజలు కాచి చల్లార్చిన నీటినే సేవించాలి
- వైద్య శిభిరాలను మూడు రోజుల పాటు కొనసాగించాలి
- వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు
- దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, జూలై 28, మనం న్యూస్: ప్రజల ఆరోగ్యం విషయంలో అలసత్వం వహించవద్దని, ఏదైనా సంఘటన జరిగిన తర్వాత చర్యలు చేపట్టేబదులు ముందుగానే ముందస్తు ప్రణాళికలు చేపడితే నష్టాన్ని నివారించవచ్చని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం రోజున దుంపలపల్లి, బల్వంతాపూర్, నార్లన్‌గడ్డలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌లను ఆయన పరిశీలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది పన్నెండు రోజుల నుండి ఏ గ్రామంలో చూసినా మిషన్ భగీరథ నీరు రంగుమారి వస్తున్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని, పగిలిన మిషన్ భగీరథ పైప్‌లను సరి చేయకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అధికారులు వాటిపై దృష్టి సారించాలన్నారు. నిన్నటి రోజున సుమారు 40 మంది అస్వస్థతకు గురి కావడం బాధాకరమని, కాచి చల్లార్చిన నీటినే ప్రజలు వాడుకోవాలని, సంఘటన జరిగిన ప్రాంతాల్లో వైద్యాధికారులు బ్లీచింగ్ పౌడర్ చల్లి ఆ వాతావరణం అపరిశుభ్రంగా ఉండకుండా చూడాలన్నారు. కలెక్టర్, డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్‌లతో మాట్లాడడం జరిగిందని, వెంటనే అక్కడి పరిస్థితులను చక్కదిద్దాలని అధికారులకు సూచించామన్నారు. ప్రజలు కూడా ముందస్తుగా ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని, తినేముందు కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో మున్సిపల్ సిబ్బంది సమ్మెలో ఉన్నారని, గ్రామ సెక్రటరీలు, సర్పంచ్‌లు చెత్తాచెదారంతో పేరుకుపోకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలుఎన్ని రోజులు కురుస్తాయో సరైన సమాచారం లేదని, కొనసాగిస్తున్న వైద్య శిభిరాలను మూడు రోజుల పాటు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అంతకుముందు దుబ్బాక మండలం ఆకారం, తుజాల్‌పూర్ గ్రామాల మధ్య ఉన్న వంతెనను ఆయన పరిశీలించారు. నీటి ప్రవాహం అధికంగా ఉందని, ప్రజలెవరూ చేపల వేటకు వెళ్లి తమ ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ఆయన సూచించారు. యువకులు నేడు సెల్ఫీలు దిగుతూ వాగుల వద్దకు వెళ్తున్నారని, దీనివల్ల ప్రాణనష్టం ఏర్పడుతుందని, ఎవరు కూడా పారుతున్న వాగుల వద్దకు వెళ్లవద్దని ఆయన సూచించారు. అనంతరం పద్మశాలిగడ్డలో అస్వస్థతకు గురై మృతి చెందిన సుంగూరి కుంటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు. ఆయన వెంట బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అరిగె కృష్ణ, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, నాయకులు సుంకు ప్రవీణ్, పుట్ట వంశీ, తొగుట రవిందర్, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, మాధవనేని భానుప్రసాద్, సప్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## తుది శ్వాసవరకు ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి నరసింహారెడ్డి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్




సిద్దిపేట అర్బన్, జూలై 28, మనం న్యూస్: రైతాంగ సాయుధ పోరాట యోధులు, జనగామ మాజీ ఎమ్మెల్యే, తుది శ్వాస విడిచే వరకు ఎత్తిన జెండా దించకుండా ప్రజా సేవకే అంకితమైన కమ్యూనిస్టు యోధులు అమరజీవి నరసింహారెడ్డి అని, ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అన్నారు. సిపియం సిద్దిపేట జిల్లా కార్యలయంలో ఏసిరెడ్డి నరసింహారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలు, భూ స్వాములకు వ్యతిరేకంగ ఎదురించాడన్నారు. శ్రమకు తగ్గ ఫలితం కావాలని ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొని తుపాకీ తూటాలకు కూడా బలై తీవ్ర గాయాలపాలైనప్పటికీ ఎర్రజెండా ఎత్తుకొని పేద ప్రజలను విముక్తిగావించిన గొప్ప పోరాటయోధుడు ఏసిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. జనగామ ప్రాంత శాసనసభ్యుడిగా పార్లమెంట్‌లో కూడా ఉద్యమించారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారని, ప్రజలే తన ఆస్తిగా తన చివరి శ్వాస విడిచే వరకు త్యాగం చేసిన నాయకుడని కొనియాడారు. ఆయన జీవితం నేటి పాలకులకు, యువతరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, నాయకులు, జాలిగపు శిరీష, రెడ్డమైన అరవింద్, వంగ రవిందర్‌రెడ్డి, ఆంజనేయులు, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

- పిఏసిఎస్ ఛైర్మన్ కె. హరికృష్ణారెడ్డి



తొగుట, జూలై 28, మనం న్యూస్: అనారోగ్యంతో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స చేయించుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ గంగనిగల్ల మల్లయ్యలు అన్నారు. తొగుట మండలం గుడికందుల గ్రామంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని, గ్రామానికి చెందిన పులి స్రవంతికి రూ. 24 వేలు, అల్లిమెల్లి జనార్ధన్‌కు రూ. 13 వేలు చెక్కులను అందించినట్లు తెలిపారు. ప్రైవేటు దవాఖానాలకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలను అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పులి రాజు, కొప్పుల పరశురాములు, తాడెం నరేష్‌లు పాల్గొన్నారు.

## మోకాళ్లపై కూర్చొని కార్మికుల నిరసన



కొండపాక, జూలై 28, మనం న్యూస్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతూనే ఉంది. శుక్రవారం కొండపాకలో గ్రామపంచాయతీ కార్మికులు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ప్రభుత్వం గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కృషి చేసే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం చాలా బాధాకర మన్నారు. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాగల లక్ష్మణ మండల జేఏసి నాయకులు నర్సింలు, ప్రభాకర్, శ్రీనివాస్ ఆయా గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన ఎంపీలు

- సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి టౌన్, జూలై 28 (మనం న్యూస్): కేంద్ర మంత్రి నితిన్ గడ్కరినీ ఎంపీలు బండి పార్థసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించారు. కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తయిన తర్వాత, ప్రధాన ట్రాఫిక్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రహదారికి మళ్లించబడిన, ఖమ్మం -అశ్వారావుపేట రహదారిని గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానించేందుకు సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో సరైన ఎగ్జిట్, ఎంట్రీ పాయింటు లేకపోవడంతో స్థానికంగా తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, కల్లూరు మండలం లింగాల వద్ద (కల్లూరు-వూటుకూరు రహదారిపై), వేంసూరు మండలం, లింగపాలెం, వేంసూరు శివారు (సత్తుపల్లి-విజయవాడ రహదారిపై) ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లు ఇవ్వాలని, అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని పినపాక నుండి తల్లాడ టౌన్ వరకు, కల్లూరు టౌన్, పెనుబల్లి నుండి లంకపల్లి వరకు, కిష్టారం వై జంక్షన్ వద్ద నుండి సత్తుపల్లి టౌన్ లిమిట్స్ వరకు, సత్తుపల్లి పట్టణ శివారు నుండి గంగారం వై జంక్షన్ వరకు పోలీస్ శాఖ వారిచే 11 (బ్లాక్ స్పాట్లుగా) రోడ్డు ప్రమాద హెచ్చరికలుగా గుర్తించినందున సెంట్రల్ లైటింగ్ తో 4 లైన్ రోడ్ కు అనుమతులను, నిధులను మంజూరు చేయాలని క్రితంలో ఎంపీ నామ నాగేశ్వరావు , రాష్ట్ర మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దరఖాస్తు అందచేశారు. ఈ సదరు ప్రతిపాదనపై రిపోర్టును తెలపాలని హైదరాబాదు నేషనల్ హైవేస్ రీజనల్ ఆఫీసుకు ఢిల్లీ జాతీయ రహదారుల శాఖ నుండి ఆదేశాలు వచ్చాయి. అనుమతులు మంజూరుకు సానుకూలంగా తెలుపుతూ రిపోర్టును హైదరాబాద్ నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీస్ వారు ఢిల్లీ జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కి పంపారు. ప్రస్తుతం ఢిల్లీలో జాతీయ రహదారుల శాఖ వద్ద ఉన్న రిపోర్టును త్వరితగతిన పరిశీలన చేసి మంజూరుకు నిధులను అనుమతులను మంజూరు చేయాలని కోరుతూ ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రిని ఎంపీలు,ఎంఎల్ఏ కలిశారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందచేశారు.

## మత్తడి వద్ద తెగిన వల

- చేపలన్నీ కొట్టుకుపోయాయని మత్స్యకారుల ఆవేదన
- ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం





సిద్దిపేట అర్బన్, జూలై 28, మనం న్యూస్: ఎడతెరిపి లేకుండా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు నిండకుండల్లా మారి వరదలు పారుతున్నాయి. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామ చెరువులో చుట్టుపక్కల కాలువల నుండి జోరుగా నీరు వచ్చి చేరింది. రికార్డు స్థాయిలో మత్తడి దూకడంతో చేపలకు అడ్డుగా ఉంచిన వలలు సైతం తెగిపోవడంతో చేపలన్నీ కొట్టుకుపోయాయని ఎన్సాన్‌పల్లి గ్రామ మత్స్యకారులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో మత్స్యకారులు అధిక సంఖ్యలో ఉన్నారని, విస్తారంగా వర్షాలు కురవడంతో చెరువులో నీరు వచ్చి చేరి తీవ్ర స్థాయిలో మత్తడి పారిందన్నారు. దీంతో మత్తడి వద్ద చేపలు వెళ్లకుండా అడ్డుగా పెట్టిన జాలీలు ఒక్కసారిగా పడిపోవడంతో సుమారు రూ. 10 లక్షలు విలువ చేసే చేపలన్నీ మత్తడి ద్వారా బయటకు వెళ్లిపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మత్స్యసంపదపైనే ఆధారపడి ఉన్నామని, వర్షాల కారణంగా సుమారు పది లక్షల రూపాయల విలువ చేసే చేపలు బయటకు వెళ్లడంతో జీవనోపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ మత్స్యకారుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆదుకోవాలని స్పంచ్ రవిందర్ గౌడ్, వైస్ ఎంపిపి ఎల్లం, స్థానిక ఎంపిటిసి నాగుల స్రవంతి ప్రశాంత్, నాయకులు కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య కారులు కట్కూరి నర్సయ్య, పంపరి రాజు మల్లేశం, రవి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా

- మందుల



జాజిరెడ్డిగూడెం, జూలై28(మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ మందుల సామేలు అన్నారు. శుక్రవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గంలోని రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని తిమ్మాపురం- సంగెం రహదారి వర్షాలకు వాగులు ప్రవహించి రాకపోకలు నిలిచిపో యాయని వెంటనే వంతెన నిర్మించాలని కోరారు. రైతులకు రైతు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దిర్శనపు కృష్ణమూర్తి, రమేష్‌రెడ్డి, యాకస్వామి, యాదగిరి, చిరంజీవి, శ్రీను, సత్తయ్య, అంజి పాల్గొన్నారు.

# మల్హార్‌లో మానేరు వరద బీభత్సం



- వరద తగ్గి.. పొలాల్లో ఇసుక మిగిలింది
- ఎడారిని తలపిస్తున్న పంట పొలాలు
- వెయ్యి ఎకరాల్లో ఇసుక మేటలు
- వరదలో కొట్టుకపోయిన 50 ట్రాన్స్ఫార్మర్లు, 150 బోర్లు
- మల్లారం వద్ద కొట్టుకుపోయిన రోడ్డు
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న రైతులు..

మల్హార్, జూలై 28, మనం న్యూస్: భారీ వర్షాలు మల్హార్ మండలాన్ని అతలాకుతలం చేశాయి. వరద తగ్గాక పంట పొలాలను పరిశీలించిన రైతులు జరిగిన విధ్వంసాన్ని చూసి కంటనీరు పెట్టు కున్నారు. మానేరు తీరంలో ఏ పొలంలో చూసిన ఇసుక మేటలు, బురద,



కొట్టుకపోయిన ట్రాన్స్ఫార్మర్లు, బోర్లు కనిపిస్తున్నాయి. మానేరు, ఆరె వాగు వరద పోటెత్తడంతో సమీప గ్రామాలు జలదిగ్బంధమయ్యా యి. మండలంలోని కుంభంపల్లి, వల్లెంకుంట, పీ.వీ నగర్, మల్లారం, రావుల పల్లి, అడవాలపల్లి, దుబ్బపేట, చిన్న తూండ్ల గ్రామాల్లో మానేరు వరద ఉధతికి 50 ట్రాన్స్ఫార్మర్లు కొట్టుకొనిపోయాయి. వ్యవసాయపు మోటర్లు,





స్టార్టర్లు, పైపులు, 150కి పైగా బోర్లు ఎక్కడికక్కడ మానేరులో కొట్టుకొని పోయాయి. సుమారు 1000 ఎకరాల్లో ఇసుక మేటలు వేసి ఎడారిని తలపిస్తున్నాయి. దీంతో మానేరు సమీపంలోని గ్రామాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. మల్లారం వద్ద ఆరెవాగు ఉదతంగా ప్రవహించడంతో తాడిచెర్ల నాగులమ్మ వైపు వచ్చే రోడ్డు పూర్తిగా కొట్టుకపోయింది. కుంభంపల్లి, వల్లెంకుంట వద్ద మానేరు బీభత్సం సష్టించింది. దీంతో కరెంటు పోల్స్ నేలకొరిగి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. మానేరు వరద తాకిడికి నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్ డ్యామేజ్ అయింది. ఎడ్లపల్లి పరిధిలోని మధ్యతరహా ప్రాజెక్టు అయిన బొగ్గుల వాగు ప్రాజెక్టు మత్తడి దుంకింది. చిన్న తూండ్ల, మల్లారం గ్రామాల్లో వరద నీరు ఇండ్లలోకి చేరింది. ఇసుక మేటలు వేయడంతో రైతుల పొలాలు ఈ ఏడు వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్లారం విద్యుత్తు సబ్ స్టేషన్ లోకి వరద నీరు చేరడంతో పలు గ్రామాలకు గురువారం సాయంత్రం నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇసుక మేటలు వేసిన పొలాలను జిల్లా ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి ప్రభుత్వం తరపున రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు కోరుకుంటున్నారు.

## వరద బాధితులకు 100 ట్రంకు పెట్టెలు, పిండి పదార్థాలు పంపిణీ



వరంగల్ టౌన్, జులై 28, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరద బాధితులకు 100 ట్రంకు పెట్టెలు, పిండి పదార్థాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకలు రాజనాల శ్రీహరి శుక్రవారం పంపిణీ చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతంలోని సిఆర్ నగర్ లో గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షం తో ఇండ్లు మునిగిపోయిన వారికి తన వంతు సహాయంగా 100 ట్రంకు పెట్టెలు, పిండి పదార్థాలను పంపిణీ చేసి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం రాజు, కొక్కుల అభిలాష్, మామిడాల కార్తీక్, రావుల శ్రవణ్ కుమార్, పోలేపాక ప్రసాద్, సంజు రామచందర్, శివ తోపాటు తదితరులు పాల్గొన్నారు.


## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హనుమకొండ, జూలై 28, మనం న్యూస్ : హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు రెడ్‌క్రాస్ సొసైటీ విపత్తు నిర్వహణ సెల్ ద్వారా ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందుల పంపిణి చేశారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న బారి వర్షాలకు సాయిబాబా టెంపుల్ ఎదురుగా ఉన్న దినసరి కూలీల గుడిసెలు నీట మునిగాయి. దీంతో వరద నీటి బాధితులు టెంపుల్ దగ్గర ఉన్న పునరావాస కేంద్రంలో తలదాచుకున్నారు. వీరిలో కొందరు అస్వస్థకు గురి అయినారు, జ్వరాల బారిన పడ్డారు. వారికి హనుమకొండ రెడ్ క్రాస్ తమ వంతు సహకారం అందించాలని పాలకవర్గం శుక్రవారం రోజున ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి దాదాపు 300 మందికి పిల్లలకు, పెద్దలకు ఉచిత మందులు, పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి విజయ్ చందర్ రెడ్డి, పిల్లల డాక్టర్ డాక్టర్ ఎం శేషుమాదవ్, గైనకాలోజిస్ట్ డాక్టర్ సిహెచ్ సంధ్యారాణి, రెడ్ క్రాస్ డాక్టర్ జి కిషన్ రావు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో చైర్మన్ డాక్టర్ పి విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలక వర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ ఎం శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సిహెచ్ సంధ్యారాణి, రెడ్ క్రాస్ వాలంటీర్స్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 300 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేసినారు.



# పర్యాటకులకు ఆమడ దూరంలో పాకాల





- గుడి నిర్మాణంపై దృష్టి సారించని అధికారులు

నర్సంపేట, జూలై 28, మనం న్యూస్: దేశంలోనే సరస్సులలో మంచినీటి సరస్సు పాకాల సరస్సు ఒకటి అని చెప్పుతుంటారు . మానవ నిర్మితమైన 30 చదరపు కిలోమీటర్ల వైశాల్యంతో పాకాల సరస్సును నిర్మించిన ఆనాటి కాకతీయుల రాజు గణపతి దేవుడు ఏర్పాటు చేశారు అని చరిత్ర చెబుతుంది. గణపతి దేవుడు నిర్మించిన సరస్సుకు రెండు తూములు ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు పంటలు పండించే విధంగా నీటిని సరఫరా జరిగేలా ఏర్పాటు చేయడం జరిగింది. కాకతీయులు నిర్మించిన చెరువుపై ఆనకట్ట దఢంగా ఉండటం ఆనాటి రాజుల యొక్క గొప్పతనం. అప్పటినుండి ఇప్పటివరకు సంవత్సరాలు గడుస్తున్న ప్రజా ప్రతినిదులు మారుతున్న ,అధికారులు మారుతున్న కనీస సౌకర్యాలు కల్పించడం లేదని పర్యాటకులు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమయానుకూలంగా పాకాలకు విచ్చేసి పూజలు చేయడం పరిపాటిగా జరిగిపోతుందన్నారు .కానీ చెరువు కట్టపై మొదటి భాగం నుండి చివరి మత్తడి పోసే వరకు సరైన రోడ్డు లేకపోవడం కట్టపై వాహనాలకు, పాదచారులు నడవాలంటే గుంతలతో నీరు నిండిపోయి ఇబ్బందులకు గురవుతున్నామని వెళ్లబుచ్చారు .కట్టకు ఇరువైపులా చెత్తతో నిండిపోయి అపరిశుభ్రంగా ఉండటం చూసి పర్యాటకులకు విసిగిపోతున్నారు. పాకాల మైసమ్మ తల్లి దీవెనలతో ఈరోజు రైతన్న లకు చెరువు ద్వారా నీటిని సరఫరా చేస్తుందన్నారు.కానీ మైసమ్మ తల్లి దేవత భూమిలో ఉండడం కట్ట పైకి రావడం పర్యాట కులకు పూజలు చేయాలంటే ఇబ్బంది కరంగా ఉందన్నారు. దేశంలోనే టూరిజం శాఖగా పేరుగాంచిన పాకాలకు ప్రభుత్వం ద్వారా నిధులు రాకపోవడం కారణమా లేదా ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా మైసమ్మ గుడిని నూతన నిర్మాణం చేపట్టక పోవడానికి కారణాలు ఏమిటి అని ప్రశ్నార్థకంగా మారిపోయిందన్నారు. మైసమ్మ దగ్గరలోనే కట్టకు నిర్మిం చిన సైడ్ గోడ కూలిపోవడంతో పర్యాటకులు రాకపోకలతో భయాందో ళనలకు గురవుతున్నామని అన్నారు. అటవి అధికారులు పాకాల అంద చందాలను చూడాలంటే వాహనాలకు, పర్యాటకులకు ప్రత్యేక రుసుము వసూలు చేస్తున్న అభివద్ధి మాత్రం శూన్యం అన్నారు. లక్షలాది డబ్బులు వసూలు చేస్తున్న ఎందుకు అభివద్ధి చేయడం లేదని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. కట్టపై అధికారులు రూప్ వే నిర్మించారు కానీ పర్యాటకులకు నిరుపయోగంగా మారిందన్నారు .సరస్సులో ప్రతి సంవత్సరం పర్యాటకులకు అందుబాటులో బోటి షికారు ఉండేదని గత రెండు సంవత్సరాల నుండి బోటును కూడా రద్దు చేయడంతో పాకాలకు పర్యా టక తాకిడి తక్కువ అయిందన్నారు .పర్యాటకులకు విడిది కోసం కోట్లాది రూపాయలు పెట్టి కాటేజీలు నిర్మించి అసౌకర్యాల మధ్య నిరుపయోగ మారిపోవడం గమనార్హం ఉన్నారు. ప్రతి సంవత్సరం పాకాల సరస్సు మత్తడిపోస్తూ నియోజవర్గ ప్రజలకు అన్నదాతలకు గొప్ప వరంగా మారిం దన్నారు. కానీ టూరిజం అని చెబుతున్న పాకాలను , టూరిజం ప్రాంత మని చెప్పుకునే విధంగా ఎలాంటి వసతులు కానీ కనీస సౌకర్యాలు లేవని చెబుతున్నారు .టూరిజం శాఖ నుండి పాకాల అభివద్ధి కోసం నిధులు రావడం లేదా వచ్చిన అభివద్ధి జరగడం లేదా అని రైతన్నలు చర్చించుకొనుచున్నారు .ఇప్పటికైనా పర్యాటకుల తాకిడి జరగాలంటే కట్టపై ఇరువైపులా చెత్తచెదారం లేకుండా చేసి కట్టపై మత్తడి వరకు పక్కా రోడ్డు వేసి పర్యాటకులకు సందడి కలిగేలా సౌకర్యాలు ఏర్పాటు చేసి టూరిజం శాఖకు గుర్తింపు తెచ్చే విధంగా చేయాలని కోరుచున్నారు. మైసమ్మ తల్లి నూతన దేవాలయం నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని , బోట్ షికార్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరుచున్నారు. సౌకర్యాలు ఏర్పాటు చేసి మరోసారి పాకాలను పర్యాటకుల మనసులో గుర్తుండిపోయే విధంగా వసతులు ఏర్పాటు చేసి మైసమ్మ తల్లి దీవెనలు పొందాలని అన్నారు.



# పేదలకు వరం సీఎం సహాయనిధి

- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా

వరంగల్, జూలై 28, మనం ప్రతినిధి : పేదలకు వరంలా సిఎం సహాయనిధి మారిందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన 45 మంది ఇటీవలే వివిధ కారణాలతో చికిత్స చేసుకున్న వ్యాధి బాధితులకు 14,44,000 రూపాయల విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తు బంగారు తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కషి చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించాలని కోరారు.

**లబ్ధిదారుల వివరాలు:**

పరకాల మున్సిపాలిటీ (4)- 78,000/- , పరకాల మండలం(9)- 3,03,500/-, నడికూడ మండలం(11)- 2,46,000/-, ఆత్మకూర్ మండలం(15)- 6,99,500/-, దామెర.మండలం(6)- 1,16,500/- ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం.. మంత్రులు... ప్రజాప్రతినిధులు సహాయ చర్యల్లో పాల్గొంటున్నారు

- స్టేషన్‌ఘన్‌పూర్ పెద్ద చెరువు మత్తడిని పరిశీలించిన మాజీ ఉపముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ
- కడియం శ్రీహరి వరద నీటిలో కొట్టుకుపోయిన కుటుంబాలకు ప్రభుత్వ చేయూత
- వార్త సేకరణలో మీడియా పాత్ర మరువలేనిది





స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 28, మనం న్యూస్ : గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలన్నీ అతలాకు తలవ ంయ్యాయి ఎక్కడ పడితే అక్కడ హీరో నిలిచి ఇప్పుడు నీ గ్రామాలలో నీళ్ల రాకిడికి తట్టుకోలేక పంటలన్నీ మునిగిపోయాయి వాగులు చెరువులలో నీరు నిండిపోయాయి రహదారుల వెంట గ్రామాలకు వెళుతున్న కొంత మంది నీటి ప్రవాహ వేగానికి కొట్టుకొని పోయి మరణించారు వీటన్నింటినీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్రామాలలోని ప్రజాప్రతిలం దరూ సహాయ చర్యలు పాల్గొన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని పెద్ద చెరువు ముత్తడి వద్ద గంగమ్మకు ప్రత్యేక పూజలు కడియం శ్రీహరి నిర్వహించారు అనంతరం స్థానిక మార్కెట్ చైర్మన్ సిహెచ్ నరేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజులలో నుండి భారీగా వర్షాలు రావడంతో ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్నట్లు విధంగా ప్రతి రోజు భారీ వర్షం కురవడంతో ప్రజ లు దిక్కు తోచని స్థితిలో పడ్డారు వరంగల్ అనుమకొండ పట్టణ మొత్తం అతలా కుతలమయ్యాయి ఇళ్లలోపు నీరు చొరబడ్డాయి పెద్ద ఎత్తున వరదలు రావడంతో ప్రజా ప్రతినిధులు అధికారులు పోలీసు అధికారులు సైతం సహాయ చర్యలో పాల్గొనడం కొంత ఊరట ఇచ్చింది ముఖ్యంగా హెచ్డి ఆర్ ఎఫ్ వారు సహసంగా ప్రతి వార్డులలో తిరుగుతూ సహాయక చర్యలు చేపట్టారు ఇందులో మీడియా పాత్ర కూడా చాలా ఘన నియమైనా పాత్ర పోషించిందని వారికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కడియం శ్రీహరి తెలిపారు.

### పర్యాటక కేంద్రంగా అభివద్ధికి నా వంతు కృషి చేస్తా

ఘనపూర్ చెరువును పర్యట కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పర్యాటకశాఖ అధికారులతో నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడానని తప్పకుండా ఈ ప్రాంతంలో మల్లన్న కండి ధర్మసాగర్ ఘన్పూర్ పెద్ద చెరువుకు పర్యాటక కేంద్రంగా అభివద్ధి పరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర దష్టికి తీసుకువెళతానని ఆయన అన్నారు.

### ఎన్నికల కంటే ముందే ఘన్పూర్ మున్సిపాలిటీ ఏర్పాటు

స్టేషన్ఘన్పూర్ చాగల్లు సోనుపల్లి మూడు గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీ రానున్న ఎన్నికల కంటే ముందు ఏర్పాటు చేస్తామని వేలేరు సభలో రాష్ట్ర మంత్రి రామారావు ప్రకటించారని తప్పకుండా ఇది సఫలీకతం అయ్యేందుకు నా వంతు కషి చేస్తానని వారన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు వెంకన్న శివుని పెళ్లి ఎంపిటిసి బూర్ల లతా శంకర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సారంగపాణి. రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాపోలు మధుసూదన్ రెడ్డి. నమిలికొండ ఎంపీటీసీ రజాక్ యాదవ్ .చిన్న పెండ్యాల సర్పంచి లింగారెడ్డి సర్పంచి స్వర్ణలతఅయోధ్య. మాజీ జడ్పీటీసీలు స్వామి నాయక్ రాజేష్ నాయక్. ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు. నీల గట్టయ్య మాజీ .సర్పంచ్ .ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ ఫాతి కుమార్ కడియం యువసేన అధ్యక్షులు నాగరాజు. అశోక్ .జీడి ప్రసాద్ పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు యువసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వరదల్లో కూడా బురద రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది

- ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్, జులై 28, మనం న్యూస్ : పరకాల మండలం మల్లక్కపెట, పైడిపల్లి గ్రామాలలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన చెరువు కట్టలను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. చెరువు కట్టల మరమ్మత్తులకు కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేసివ్వాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వరదల్లో కూడా బురద రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంత అతి భారీ వర్షం (ఒక్క రోజులో 60 సెం.మీ) పడితే ఒకవైపు ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడుతుంటే కనిపిస్త లేదా అని ప్రశ్నించారు. ఈ చిల్లర రాజకీయాలు మానుకోకపోతే ప్రజలే మిమ్మల్ని తరిమికొడతారు. ప్రజలకు మంచిచేయకపోయిన పర్వాలేదు చేసే వారిని విమర్శించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది విశ్వ నగరమా.. విషాద నగరమా?

- జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడించిన కాంగ్రెస్ పార్టీ

ఎల్బీనగర్, జూలై 28, (మనం న్యూస్): ఇది విశ్వ నగరమా విషాద నగరమా అని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడిలో మల్ రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కొద్దిపాటి వర్షాలకే అతలాకుతలం అవుతున్న నగరాన్ని పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల వైఖరి ఖండిస్తూన్నా మనీ అన్నారు. వర్షాలతో, వరదలతో ఇబ్బంది పడుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతుంటే ఏమాత్రం పట్టనట్లు కేసీఆర్, కేటీఆర్లు మాత్రం ఫామ్ హౌస్లకే పరిమితమయ్యారని రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు వర్షాలు పడితే, పేద ప్రజలకు పదివేల రూపాయలు ఇస్తామని మాయమాటలు చెప్పి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మీ నాయకులు, కార్యకర్తలు పంచుకోవడం నిజం కాదా అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పుడు వారం రోజులుగా వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతుంటే మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకు లు, కార్యకర్తలు ఏమైపోయారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పనులను 30 శాతం కమీషన్ కి కక్కుర్తి పడి అవగాహన లేని కాంట్రాక్టర్లకు ఇస్తే, చాలా పనులు మధ్యలోనే ఆగిపోయి ఈరోజు ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.



వందల కోట్లు ఖర్చు పెడుతున్నామని మీడియాల ముందు కల్లబొల్లి మాటలు చెబుతూ.. ప్రధాన రహదారులలోని ఫ్లై ఓవర్లు మాత్రం చూపిస్తూ కాలనీలను ఏమాత్రం పట్టించుకోకపోవడం వలన ఈరోజు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరసింహ యాదవ్, కిషోర్ గౌడ్, మంజులారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గాంధీ నాయక్, రమేష్ నాయక్ పన్యాల జైపాల్ రెడ్డి, చందులాల్, షరీఫ్, కరీం, సుజాత రెడ్డి, కల్పన రెడ్డి, శరత్ రెడ్డి, కళ్యాణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం పర్యటన



ఆర్మూర్, జూలై 28, (మనం న్యూస్): ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు. ఆర్మూర్ మండలంలోమచ్చర్ల, గోవింద్ పెట్ రెండు గ్రామాలు స్వచ్ఛ సర్వేక్షన్లో ఎంపికైనాయి. ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గ్రామంలో ససర్ ఫీట్, ఇంకుడు గుంతలు, త్రాగునీటి వాటర్ ట్యాంకులను, చెత్త డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు. తడి చెత్త ,పొడి చెత్త పై గోవింద్ పెట్ గ్రామస్తుల నుండి వాటి పనితీరును,వివరాలను సేకరించారు. ఇట్టి కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రతినిధుల బృందం అధికారులుకిషోర్ గౌడ్, రాకేష్, జిల్లా అధికారులు అదనపు డిఆర్డిఓ సంజీవ్, డిఆర్డిఏ డిపిఎం శ్రీనివాస్, ఏపీఎం గంగారం, గ్రామ సర్పంచ్ బండ మీది జమున గంగాధర్, ఎంపిటిసి రాజ్ కుమార్, గ్రామ కార్యదర్శి సుకన్య, ఐకెపి సిసి సాయన్న, గ్రామ మహిళా సిఎలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా పదోన్నతి పొందిన ఆర్డీవోలు

- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వేముల



భీంగల్ జులై 28, (మనం న్యూస్): భీం గల్ తాహాశీల్దార్గా పనిచేస్తున్న శ్రీధర్ ,వే ల్పూర్ తహశీల్దార్ గాభీంగల్ పురపాలక సం ఘం ఇన్చార్జి కమిషనర్ గా పనిచేస్తున్న రా జేందర్ లు ఆర్డిఓలు గా నూతనంగా పదో న్నతి పొందడంతో వేల్పూర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రశాంత్ రెడ్డిని శుక్ర వారం మర్యాదగా పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వారికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రుచిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థి చదువు ఆర్ధిక చేయూత

- విద్యార్థి చదువు కోసం ఆర్థిక సహాయం అందజేస్తున రుచిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సతీష్



ఎల్బీనగర్ జులై 28, (మనం న్యూస్): పేదలకు చేయూతను అందించడంతో రుచిత చారిటబుల్ ట్రస్ట్ ముందు ఉంటుందని రుచిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోడుపునూరి సతీష్ అన్నారు. పేద విద్యార్థి రోహన్ చదువుకోసం శుక్రవారం రుచిత చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ. 35500 వేల ఆర్థిక సహాయం సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన సతీష్ మాట్లాడుతూ పేద విద్యార్థి రోహన్ చదువు కోసం మానవతా దృక్పథంతో గత సంవత్సరం ఆర్థిక సహాయం అందజేమని తెలిపారు. అదే. స్ఫూర్తితో విద్యార్థి రోహన్ చదువుకోసం ఈ విద్యా సంవత్సరం కూడ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు విద్యార్థి తల్లికి ఆర్థిక సహాయం చెక్కను అందజేశారు. పేద విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా అనేక పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్నామని తెలిపారు.

## నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన మల్లికార్జున్ రెడ్డి



భీంగల్ ,జూలై 28, (మనం న్యూస్) భీంగల్ మండలంలో భారీవర్షానికి దెబ్బతిన్న పంటపొలాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కప్పల వాగు కింద నాసిరకంగా నిర్మించిన రెండవ చెక్ డ్యామ్ తెగిపోయి సుమారు 100 ఎకరాల పంటపొలాలు వరదకు కొట్టుకపోయి నష్టంవాటిల్లిందన్నారు. రెండవ చెక్ డ్యామ్ అవసరం లేకున్నా ఇష్టారీతినా నిర్మించారని దానివల్ల ఇప్పుడు భారీ వర్షాలకు వరదనీరు రావడంతో ఆ చెక్ డ్యామ్ తెగిపోయి వరద నీరు పంటపోలాల నుంచి రావడంతో పంటపొలాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. దీంతో రైతులందరు తీవ్ర దుఃఖంలో ఉన్నారన్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడం మాత్రమే కాదని రైతులనుకూడా ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టివుంటే రైతులకు ఇలాంటి సందర్భాల్లో చాలా మేలు జరిగేదన్నారు. రైతులకు మేలు చేయలేని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైపాల్, నరసయ్య ,మధు, లక్ష్మణ్ గౌడ్, చిన్నినర్సయ్య, తోట ఈశ్వర్ ,పతాని ప్రవీణ్, నరసయ్య, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి



రంగారెడ్డి , జూలై 28, మనం న్యూస్ : జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యుజే -ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నాడు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లతో కలసి సీఎం కేసీఆర్ కు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్ట్ లు పోషించిన భూమిక అత్యంత కీలకమైనది అనీ అనేక సార్లు సీఎం కేసీఆర్ జర్నలిసులకు ప్రశంసించి ఉద్యమ నేతగా ఆ తర్వాత ముఖ్యమంత్రి గా జర్నలిస్ట్లకు అనేక హామీలు ఇచ్చారు కానీ ఇప్పటివరకు హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు . జర్నలిస్టుల చిరకాల స్వప్నం అయినా ఇళ్ల స్థలాలు అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకస్మాత్తుగా అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స పొందే ఆర్థిక స్తోమత లేక అర్ధాంతరంగా మృత్యువాత పడుతున్నారని మరి కొందరు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టు ఆరోగ్య పథకం కింద అందించిన హెల్త్ కార్డులు అమలయ్యేలా వెంటనే చర్యలకు తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న జర్నలిస్టులను గుర్తించి జర్నలిస్టు బంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని తమ సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలో భాగంగా వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్ కు పదివేల పోస్టు కార్డుల పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంచార్జి సామ జైపాల్ రెడ్డి, సాక్షి జిల్లా ప్రతినిధి శ్రీశైలం, సూర్య ఉమ్మడి జిల్లా ప్రతినిధి గణేష్, ప్రజాపక్షం ఉమ్మడి జిల్లా ప్రతినిధి జంగయ్య, దిశ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సురేష్, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## కూలిన ఇండ్లు తెగిన రోడ్లు

- పరిశీలించిన అధికారులు



నర్మెట్ట, జూలై 28, మనం న్యూస్ : గత వారం రోజులుగా మండ లంలో 485 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా చెరువు లు కుంటలు పూర్తిస్థాయిలో జల కలను సంతరించుకున్నాయి కాగా 32 ఇండ్లు కూలిపోగా నర్మెట్ట అ మ్మాపురం నర్మెట్ట వెల్దండ వెల్దండా అమ్మపురం రహదారులు కోతకు గురి రాకపోకలు నిలిచిపోయాయి గానుగు పా డువద్ద కల్వర్టు నిర్మాణం నిలిచిపోవడంతో జన గామ న ర్మెట హుస్నాబాదులో బస్సులు రా క పోకలు నిలిచిపోవడంతో ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కొంటున్నారు నాటువేసిన పొలాలు నీట మునిగిపోయాయి.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిపి



వరంగల్, జులై 28, మనం న్యూస్ : వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన పులిగిల్ల రవీందర్ పరకాలచల్లా ధర్మారెడ్డి ని హనుమకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

## మోరంచలో ఎమ్మెల్యే పర్యటన

- బాధితులకు ఆదుకుంటామని హామీ

భూపాలపల్లి, జూలై 28 (మనం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నది. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వానలతో మోరంచ వాగు ఉప్పొంగింది. దానికి గణప సముద్రం వరద తోడటంతో మోరంచ ఉగ్రరూపం దాల్చింది. దీంతో ఊరిని మొత్తం వరద చుట్టుముట్టింది. అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా వరద పోటెత్తడంతో ఇండ్లు మొత్తం నీటమునిగాయి. ఇండ్లపైకి చేరుకున్న గ్రామప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తెల్లవార్లు గడిపారు. ప్రభుత్వం రంగంలోకి దిగింది. హెలికాప్టర్లు, బోట్లతో వాగులో చిక్కుకుపోయినవారిని రక్షించారు. రోజు గడిచింది. మోరంచ వాగు శాంతించింది. జలదిగ్బంధంలో చిక్కుకుని మునిగిపోయిన ఇండ్లు తేలాయి. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లు ధ్వంసమైపోయాయి. వరద ఉధృతికి పలుచోట్ల రహదారి కొట్టుకుపోయింది. అయితే శుక్రవారం ఉదయానే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి , జిల్లా పరిషత్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మోరంచపల్లికి చేరుకున్నారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఇంటింటికి తిరిగి పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. బాధితుల క్షేమసమాచారాలు అడిగితెలుసుకున్నారు. పలువురు వరద ఉధృతిని గురించి గండ్ర దంపతులకు వివరించారు. కాగా, బాధితులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## నిజామాబాద్ను ముంచెత్తిన భారీ వర్షాలు

- కందకుర్తి వద్ద ఉధృతంగా గోదావరి ప్రవాహం
- శ్రీరాంసాగర్లో 32 గేట్లు ఎత్తి నీటి విడుదల

నిజామాబాద్, జూలై 28, (మనం న్యూస్): రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. గోదావరి ముఖద్వారమైన నిజామాబాద్ జిల్లా కంద కుర్తి వద్ద వరద ఉగ్రరూపంలో ప్రవహిస్తున్నది. ఎగువ మహారాష్ట్ర నుంచి 3 లక్షల క్యూసెక్కుల ప్రవాహం కొనసాగు తుండడంతో పాటు నిజాంసాగర్ గేట్లు ఎత్తడంతో మంజీరా నది ద్వారా వరద భారీగా త్రివేణి సంగమం వద్ద పోటెత్తుతున్నది. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని గోదావరి నదిపై నిర్మించిన హై లెవల్ వంతెనకు తాకుతూ గోదారమ్మ ప్రవహిస్తున్నది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని అత్యవసర సమయాల్లో టోల్ఫ్రీ నంబర్కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. ఎగువన వర్షాలతో నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద పోటెత్తింది. మహారాష్ట్ర నుంచి ఎస్ఆర్ఎస్పీకి భారీగా వరదనీరు వచ్చిచేరుతున్నది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 3,08,000 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నది. దీంతో అధికారులు 32 గేట్ల ద్వారా 3 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తికోసం ఎస్కేప్ గేట్ద్వారా 8 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులు తున్నారు. కాగా, శ్రీరాంసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు. ప్రస్తుతం 1,088.70 అడుగుల వద్ద నీరు ఉన్నది. ప్రాజెక్టులో 90 టీఎంసీల నీటిని నిల్వచేయవచ్చు. అయితే ఇప్పుడు 78.661 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఇక కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు 45 వేల క్యూసెక్కుల వరద వస్తున్నది.

దీంతో అధికారులు 5 గేట్లు ఎత్తి 40 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా, ప్రస్తుతం 1404.58 అడుగుల వద్ద నీరు ఉన్నది. జలాశయం గరిష్ఠ నీటి నిల్వ 17.195 టీఎంసీలు. ఇప్పు డు ప్రాజెక్టులో 17.82 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. కాగా, నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని వదలడంతో జిల్లాలోని బీర్కూర్లో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తున్నది. దీంతో ఐదు కిలోమీటర్ల మేర పంట పొలాల్లో నీరు నిలిచిపోయింది.

## హసన్పర్తి పోలీస్స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ని కలిసిన మీడియా కార్యవర్గం

- ఇన్స్పెక్టర్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



హసన్పర్తి, జులై 28, మనం న్యూస్ : హసన్పర్తి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తుమ్మ గోపిని శుక్రవారం హసన్పర్తి మీడియా పాయింట్ కార్యవర్గం పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల హసన్పర్తి పోలీస్ స్టేషన్కు నూతన ఎస్సైగా వచ్చిన అశోక్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిని కలిసిన వారిలో అధ్యక్షులు సందెల కిషోర్ ప్రధాన, కార్యదర్శి నదునూరి బాబు, కోశా ధికారి గొల్లే రవీందర్, ఉపాధ్యక్షులు గడ్డం సంపత్ ఉన్నారు.

## కెసిఆర్తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ తేజావత్ గోవర్ధన్



నర్మెట్ట, జూలై 28, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని కాంగ్రెస్ బిజెపి లవి మాయమాటలు తప్ప చేతలు లేవని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్ అన్నారు. %ఙస్% నిధుల రూపాయలు 20 లక్షలతో డిసి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహిం చిన వారు మాట్లాడారు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న గిరిజనుల అభివద్ధికి బాటలు వేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, సర్పంచుల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు రాముని శివరాజ్, సర్పంచులు శంకర్, నాయక్, జ్వాలా సేత కిషన్, ఉపసర్పంచి రవి, వార్డు సభ్యులు మోహన్, మోతిలాల్, లలిత, కమల నాయకులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

- డిసిపి సీతారాం

నర్మెట్ట జూలై 28, మనం న్యూస్ : వరుసగా కురిసిన భారీ వర్షాలతో రిజర్వాయర్లు చెరువుకుంటలు మత్తళ్లు పోస్తున్నా యని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను వాటి పరిసరాలకు అనుమతించరాదని డిసిపి సీతారామన్నారు మండలంలోని వెల్దండ రిజర్వాయర్ను మత్తడితో కోతకు గురైన వెల్దండ నర్మెట్ట రహదారిని శుక్రవారం పరిశీలించి మరమ్మ తులను త్వరితగతిగా పూర్తి చేయాలని సూచించారు మత్స్యకా రులు చేపల వేటకు యువత ఈతలకు వెళ్లకూడదని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ నర వెంకటరమణారెడ్డి సిఐ నాగబాబు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై అనిల్ కుమార్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు



# కళ తప్పుతున్న..కమలం..!

- పేట జిల్లాలోని నాలుగు సెగ్మెంట్‌లలో అదే పరిస్థితి
- మసకబారుతున్న బిజెపి కార్యక్రమాలు
- పార్టీ శ్రేణుల్లో రానురాను తగ్గుతున్న జోష్
- కసరత్తు చేస్తున్న కాషాయ దళాలు...



సూర్యాపేట జూలై 28 మనం ప్రతినిధిః వెంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్న చందంగా.... బిజెపి పరిస్థితి జిల్లాలో తయారైంది..... ఇటివల రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో ఒక్కసారిగా కమలంపార్టీలో సబ్ధత చోటు చేసుకుంది.... ముఖ్యంగా సూర్యాపేట జిల్లా విషయానికి వస్తే ఆ పార్టీ రానురాను కళతప్పుతుందని ఆపార్టీ నాయకులే బహిరం గంగాచెప్పకనేచెబుతున్నారు..... అధికార బీఆర్ఎస్ పార్టీకి లోపాయి కారికంగా ఒప్పందం ఉందని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పక్షాల పార్టీలు విమర్శిస్తున్నారు...... దీంతో ఒక్కసారిగా ఆయా సెగ్మెం ట్‌లలో బిజె పి కార్యక్రమాలు మసకబారుతున్నాయనటంలో సందే హంలేదు..... గతంతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఊపు తగ్గిందనే విషయాన్ని కాషాయనాయకులు గుసగుసలాడుకుంటున్నారు...... పేట సెగ్మెంట్‌లో అడపదడప కార్యక్రమాలే తప్ప మిగిలిన...... మూడు సెగ్మెంట్‌లలో తన చరిష్మాను ఏమాత్రం కనబరచలేకపోతుండటం లేదు....... దీనికి తెలంగాణలో మంచి ఊపుమీద ఉన్న కమలదళం ఒక్కసారిగా ఆ పార్టీకి రాష్ట్ర నాయకత్వం వహిస్తున్న బండి సంజయ్ మార్పుతో బిసి వర్గాలలో ఒక్కింత వైరాగ్యం ఏర్పడిందని చెప్పవచ్చు...... ఇకపోతే బిసి వర్గానికి చెందిన రాష్ట్ర పార్టీ అధ్యక్షున్ని ఊహించని విధంగా ఆ పార్టీ అగ్రనేతలు మార్చిన విషయం తెలిసిందే..... ఈ పరిణామంతో జిల్లాలో కమలంలో కొనసాగుతున్న బిసి నాయకుల్లో కొంత అసంతప్తి నెలకొంది....... జిల్లాలోని ఆయా సెగ్మెంట్‌లలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఒక్క అడుగు ముందుకు.... నాలుగు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది......... తెలంగాణలో అడపదడప పర్యటిస్తున్న బిజెపి జాతీయ నాయకత్వం హైదారాబాద్‌కే పరిమితం అయిందనే విమర్శలు గుప్పుమంటున్నాయి..... దీంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలలో నైరాశ్యానికి గురవుతున్నారు...... కనీసం జిల్లాలో భారీ బహిరంగ సభతోనైన నాయకులు, కార్యకర్తలలో సమరోత్సహాన్ని నింపేందుకు రాష్ట్ర నాయకత్వం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...... ఇటివల రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆయా జిల్లాలో నిరుపేదల రెండు పడకల గదుల కేటాయింపుకై అధికార బిఆర్ఎస్ పార్టీ విఫలమైందని, ఈ నేపథ్యంలో జిల్లాలోని బిజెపి నాయ కులు కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన... పార్టీకి ఆశించిన స్పందన రాలేదనే ఆ పార్టీ వర్గాలే చెవులు కొరుక్కుంటున్నారు. అయితే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ జిల్లాలో ఆ పార్టీ అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో గట్టి పోటి ఇస్తుందా లేదా అనే సందే హాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. దీనికి తోడు కొన్ని సెగ్మెంట్లలో ఆ పార్టీ అధినాయకుల ఒంటెద్దు పోకడతో సామాన్య నాయ కులు కార్య కర్తలు ఇబ్బందులకు గురవుతు న్నారు..... దీని కారణంగానే ఇటివల కొంత మంది కాషాయ పార్టీకి చెందిన నాయకులు అధికార బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే...... పట్టణంలో ప్రజల సమ స్యలపై పోరాటం చేసే వ్యక్తులను గుర్తించి ఇవ్వాల్సిన పట్టణాధ్యక్ష పదవి సైతం పార్టీపై అవగాహన లేని వ్యక్తులకు అప్పజెప్పారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..... దీంతో పట్టణాలలో పార్టీ బలోపేతం కాకుండా పోతుందనే ఆందోళనను కొందరు కలమం పార్టీ నాయకులు, కార్యక ర్తలు వెల్లబుచ్చుతున్నారు..... ఏది ఏమైనా పేట జిల్లాలో బలంగా ఉన్న అధికార బిఆర్ఎస్, హస్తం పార్టీలను రాబోయేరోజుల్లో ఎదుర్కోనాలంటే కాషాయదళం ఇప్పటినుండే తీవ్ర కసరత్తును చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలి



నడిగూడెం, జూలై28(మనం న్యూస్)ః రాష్ట్ర వ్యాప్తంగా గత 23రోజుల నుంచి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం చవితి తల్లి ప్రేమ చూపిస్తుందని డాక్టర్ అంజియాదవ్ అన్నారు. శుక్రవారం పదవరోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నడిగూడెం బృందావనపురం, గోపాలపురం గ్రామాలలో పర్యటించి డాక్టర్ అంజియాదవ్ మండలకేంద్రంలో 23రోజు నుండి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల శిబిరాన్ని సందర్శించి సంఘీబావం తెలియజేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామాలలో పేరకపోయిన చెత్తను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు చమట నాగరాజు, వెంకన్న, కమలాకర్, అనిల్, శ్రీకాంత్, నాగరాజు, వెంకటమ్మ, సుక్కుబాయి, ఉపేంద్ర, గురవమ్మ, రాజశేఖర్‌నాయుడు, మలాకర్, వెంకటేష్, బాలు, నవీన్,వెంకన్న, బాలు, గోపి, రాజా, సాయి, సంతోష్, గోపి, సునిత, రమణి, నవీన్, అభినవ్, పవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు చెల్లించడం పట్ల హర్షం : ఎంపిపి



తుంగతుర్తి జూలై 28 మనం న్యూస్ః ఇతర రాష్ట్రాలలోని విద్యా సంస్థలలో చదివే బిసి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఫీజు చెల్లిస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించడం పట్ల స్థానిక ఎంపిపి గుండగాని కవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటనలో స్పందిస్తు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటన పట్ల తెలంగాణలో వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు మేలు జరుగుతుం దన్నారు. దేశంలో ఐఐటిలు, సెంట్రల్ యూనివర్సిటీలతో పాటు ఇతర రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకంగా విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన ప్రతిభవంతులైన విద్యార్థులకు మేలు జరుగుతుందని, దీనికి బిసి వర్గాల పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## ఉమ్మడి జిల్లా చెస్ పోటీల సెలక్షన్



సూర్యాపేట టౌన్ జూలై 28 మనం న్యూస్ః ఉమ్మడి జిల్లా చెస్ పోటిలకు సంబంధించి పేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థాని క కిరణామర్చంట్ తాళ్లగడ్డలో ఆదివా రం ఉమ్మడి జిల్లా చెస్ సెలక్షన్ 2023 అఫీషియల్ సెల క్షన్ ఫర్ స్టేట్ అండర్ 11, 19 బాలబాలికలకు నిర్వహి స్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెస్ ఆటపై ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30 తేది ఉదయం 10 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు చరవాణి 8555008996, 9394753343 సంఖ్యలను సంప్రదించాలని పేర్కొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



హుజూర్‌నగర్,జూలై 28,మనం న్యూస్ః గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శుక్రవారంకు 23వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్, గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యానారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, వరి పంటను పరిశీలించిన ఏవో



తిరుమలగిరి, జూలై 28(మనం న్యూస్)ః మండలంలోని తొండ గ్రామంలో రైతుల పత్తి, వరి పంటలను మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. పత్తి మొక్కల సాళ్ల మద్య నీరు నిలవకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని అధిక వర్షాల వలన పత్తి మొక్కలు పసుపు రంగులోనికి మారే అవకాశం ఉందని దీని అధిగమించడానికి మొక్క వయసు బట్టి 10గ్రామాలు పోటాషియం నైట్రేట్ లేదా 19.19.19లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25కిలో యూరియా 10కిలో పోటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని సూచించారు. వరి నాటు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే ఆపొలాలను దుమ్ము చేసి మళ్లీ స్వప్పకాలిక రకాలను ఎంచుకొని నేరుగా విత్తుకోవాలని చల్లటి వాతావనంలో అగ్గి తెగులు సోకే అవకాశం ఉందని దీని నివారణకు ట్రైసైక్లోజోల్, మానుకోజెబ్ 2.5గ్రామలు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఆగస్టు మూడవ తేదిలోపు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె. వెంకట్‌రెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, రైతులు గోలుసులు మల్లయ్యా, బుడిగె సోమనారాయణ, గుగులోతు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు అరికట్టాలి



గరిడేపల్లి,జూలై28,మనంన్యూస్ః మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చీలపై దాడులకు నిరసనగా గరిడేపల్లి మండల కేంద్రంలో గరిడేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతియువ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ... మణిపూర్‌లో అధికార పార్టీ మత ఘర్షణలకు ప్రేరేపిస్తుందన్న వదంతులను తిప్పి కొట్టేలా కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార లెక్కల ప్రకారం 400మందికి పైగా మరణించారనే సమాచారం దేశవ్యాప్తంగా ప్రజలు మాట్లాడుతున్నారని కేంద్రప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మానవహక్కుల కమిషన్ ఎక్కడ బయటికి ప్రపంచానికి మారణ కాండను దాచిపెట్టి ఎందుకు దాడిని ఖండించలేని పరిస్థితిలో ఉన్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. క్రైస్తవులపై, చర్చీలపై దాడులను అరికట్టాలని, మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలన్నారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడి క్రైస్తవులకు మత స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దేవసహాయం, ఉదయ్‌బాబు, రవికాంత్, జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిప్ యూత్ కన్వీనర్ పాస్టర్ జెజె సామ్యూల్ సన్, మండల పాస్టర్లు మంద బెంజమిన్, మత్తయి, ఫిలిప్, జాకబ్, దయాకర్, ఆమోస్, సుధాకర్‌రావు, పీటర్, ధర్మయ్య, ప్రభు, కిరణ్, సుధాకర్, యశ్రోన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





హుజూర్‌నగర్,జూలై28,మనంన్యూస్ః పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ధూళిపాల శ్రీనివాస్‌రావు, గౌరవ సలహదారులుగా కామళ్ళ క్రాంతి కుమార్, దుగ్గి ఉషశ్రీ, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు దుగ్గి విజయ్, పెందుర్తి భాస్కర్,రాపోలు ప్రవీన్‌కుమార్, కోశాధికారిగా కడియాల కిరణ్‌కుమార్, సహయ కార్యదర్శులుగా జట్టి తేజస్, బండి నాగేశ్వర్‌రావు, మల్లెంపల్లి శివభిక్షం,కడియాల రమేష్, షేక్. నాగుల్‌మీరాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వట్టికుటి మహేష్ మాట్లాడుతూ.... జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో అర్హులైన జర్నలిస్టులందరికి గృహలక్ష్మి పథకం క్రింద ఇండ్ల నిర్మాణానికి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజే-143 యూనియన్ రాష్ట్ర చిన్న,మధ్యతరహ ప్రతికల సంఘం కార్యవర్గసభ్యులు కామళ్ళ క్రాంతికుమార్, నియోజకవర్గ 143యూనియన్ అధ్యక్షులు త్రిపురం రమేష్‌రెడ్డి, నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు బెక్కం శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎంతో మందికి జీవనోపాధిని కల్పించిన సైదులు



సూర్యాపేట టౌన్ జూలై 28 మనం న్యూస్ : ఎంతో మందికి ఫోటో గ్రాఫర్లుగా మార్చి వారికి జీవనోపాధిని కల్పించిన వ్యక్తి సీనియర్ ఫోటో గ్రాఫర్ సైదులని రాష్ట్ర ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం సైదులు మృతి చెందటంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సైదులు గత కొన్ని ఏండ్లుగా పట్టణంలోని వాణి ఫోటో స్టూడియోను నడిపించుకుంటు ఎంతో మందికి ఈ వృత్తిలో జీవనోపాధిని కల్పించారని, అంతేకాకుండా అసోసియేషన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు. అందరితో కలగలుపుగా ఉంటు స్నేహపూర్వ కమైన వ్యక్తి ఆకాలంగా మృతి చెందడం జీర్ణించుకోలేక పోతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు కుకూట్ల లాలయ్య, సీనియర్ ఫోటో గ్రాఫర్‌లు వెంకట్‌రెడ్డి, దుర్గా, విక్రమ్, శశిరెడ్డి, గిరి, శేఖర్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్‌టిపిని పరిశీలించిన అదనపు కలెక్టర్



సూర్యాపేట టౌన్, జూలై 28 మనం న్యూస్ః జిల్లాలోని ఇమాంపేట నందు నిర్మాణం చేసిన ఎఫ్ఎస్ టిపి (ఫికరల్ సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్)ను అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ రామాంజులరెడ్డి ప్లాంట్ వివరాలను తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



తిరుమలగిరి జూలై 28 మనం న్యూస్ః మండల పరిధిలోని తొండ గ్రామంలో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది శుక్రవారం గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. వర్షపు నీటిని కుండలు ప్లాస్టిక్ డబ్బాలో నిలువ ఉంచకుండా పారబోయించాలని, నిలువ ఉంచడం వల్ల దోమలు తయారై విష జ్వరాలు, వాంతులు ప్రభలే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ మాధవి, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పంట పొలాలు ఇండ్లు నష్టపోయినవారికి పరిహారం చెల్లించాలి



తిరుమలగిరి జూలై 28 మనం న్యూస్ః భారీ వర్షాల కారణంగా పంట పోలాలతో పాటు నివాసాలు, దెబ్బతిన్న ప్రజలను ప్రభుత్వం అదుకోవాలని, దీంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడాల గ్రామంలో భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంట పోలాలను, దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నాగరి గారి ప్రీతం, పిసిసి అధికార ప్రతినిధి జ్ఞానసుందర్, జిల్లా మహిళాధ్యక్షురాలు తిరుమల ప్రగఢ అనురాధ, ఎల్లోజు నరేష్, అమరేందర్‌రెడ్డి, అంబేద్కర్, హఫీజ్, ఎంపిటిసి జమ్మిలాల్, ప్రేమ్, ప్రసాద్, లింగయ్య, అబ్బాస్, శేఖర్‌రెడ్డి, సుధాకర్, రాజు, సురేష్, రాకేష్, కళ్యాణ్,పాల్గోన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి జూలై 28 మనం న్యూస్ః మండల సర్వసభ్య సమావేశాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఉమేష్‌చారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కూమార్ హాజరవుతారని, వివిధ గ్రామాల ఎంపిటిసి, సర్పంచ్‌లు,ఆయాశాఖలఅధికారులుసకాలంలోహజరుకావాలని పేర్కొన్నారు.

## ప్రభుత్వం పథకాలపై సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాజాత



జాజిరెడ్డిగూడెం, జూలై 28 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో కుమ్మరిగూడెం గ్రామంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటెపాక ప్రియాంక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుబ్బారాయుడు

మంచిర్యాల, జులై 28 (మనం న్యూస్): జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జి.సి. సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత, ముంపు ప్రాంతాలలో ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉన్న వారు కంట్రోల్ రూమ్ ఫోన్ నంబరు 7671001703 లో సంప్రదించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ 24 గంటల పాటు వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బందికి సెలవులు రద్దు చేయడం జరిగిందని, అత్యవసర సేవలలో వెంటనే స్పందిస్తూ ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. అన్ని రకాల మందులను ఆశ కార్యకర్త వరకు అందజేయాలని, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 21 ఆరోగ్య కేంద్రాలలో ఎపిడమిక్ సెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కార్యాలయంలో డి.ఎస్.ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని, ఈ సెల్స్ 24 గంటలు పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో 27 వరద ప్రభావిత గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఈ క్రమంలో హై రిస్క్ గ్రామాల నుండి 17 మంది గర్భవతులను ఆసుపత్రులకు తరలించడం జరిగిందని, వీరిలో 8 మంది ప్రసవించగా మిగతా 9 మందిని



వారి ప్రసవ తేదీ ప్రకారంగా పర్యవేక్షించడం జరుగుతుందని, చెన్నూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో 4 మంది, బెల్లంపల్లిలోని ఆసుపత్రిలో 2 మంది, జిల్లా ఆసుపత్రిలో 3 మంది ప్రసవించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వరద ప్రభావిత గ్రామాలలోని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని, వైద్య సిబ్బంది సహాయక సిబ్బంది శిబిరాలకు హాజరు కావాలని ఆదేశించారు. జిల్లాలోని 36 పునరావాస కేంద్రాలలో వైద్యాధికారులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బందితో వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మునిసిపల్ సిబ్బంది సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం కావడంతో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అవశ్యకతపై వివరించాలని, కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు తమ పరిధిలో వ్యాధులను గుర్తించడంతో పాటు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన మంచినీటిని త్రాగాలని, గర్భవతులు, పిల్లలు, వృద్ధులు అత్యవసరమైతేనే బయటకు రావాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు, ఓడోమాస్ క్రీములు వినియోగించాలని, దోమల వృద్ధిని నిరోధించే విధంగా పారిశుద్ధ్య చర్యలు పాటించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించి విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న వెంటనే సమీప వైద్యాధికారులను సంప్రదించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాముకాటు, తేలుకాటు మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అన్ని గ్రామాలలో ఓ ఆర్ ఎస్ ను నిల్వ ఉంచుకోవాలని, త్రాగునీటి వనరులలో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు విశ్వేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నెలరోజులకే పగుళ్లా..?

- కేబుల్ బ్రిడ్జి నాసిరకం పనులకు మంత్రి గంగుల నైతిక బాధ్యత వహించాలి
- సిపిఐ నగర కార్యదర్శి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి రాజు



కరీంనగర్, జులై 28 (మనం న్యూస్): నగరంలో నిర్మించినకేబుల్ బ్రిడ్జిని తక్కువ సమయంలో అందుబాటులోకి తెచ్చామని గొప్పలు చెబుతున్న మంత్రి గంగుల కమలాకర్ కేబుల్ బ్రిడ్జిరోడ్డు, సైడ్‌గోడ పగుళ్లపై సమాధానం చెప్పాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నగరాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఈ నాసిరకం పనుల పట్ల ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పనుల నిర్వహణ పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే కాంట్రాక్టర్ ఇష్టారీతిన నాసిరకం పనులు నిర్వహించారని ఆరోపించారు. పూర్తి లోపభూయిష్టంగా పనులు నిర్వహించిన కారణంగానే ప్రారంభించిన నెల రోజులకే రోడ్డు కుంగిపోయిందని, సైడ్ గోడలు పగుళ్లు బారాయని వారు పేర్కొన్నారు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించిన ఇంజనీరింగ్ అధికారులపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎక్కడ చూసినా నాసిరకంగా ఉన్నాయని ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కనబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డుకోవలసిన అధికారులే అవినీతికి పాల్పడుతూ పనుల్లో నాణ్యత లేకుండా జేబులనింపుకోవడం సిగ్గుచేటని ఆరోపించారు. కేబుల్ బ్రిడ్జి పనులపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని దీనికి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని, నాసిరకం పనులను ప్రోత్సహించిన మంత్రిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## లెజెండ్ పాఠశాలనా?.. ఐఐటి అకాడమీనా..?

- అకాడమీ పేర్లతో నిబంధనలకు నీళ్లొదులుతోన్న విద్యాసంస్థలు
- నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు
- టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్




కరీంనగర్, జులై 28 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలు ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, ఐఐటి అకాడమీ లాంటి తోక పేర్లు పెట్టుకుని నిబంధనలకు నీళ్లొదులుతూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలకు తోక పేర్లు పెట్టరాదని విద్యాశాఖ స్పష్టమైన ఆదేశాలు ఉన్నా పలు పాఠశాలల యజమానులు పట్టించుకోవడం లేదన్నారు. వీటిని నిలువరించాల్సిన విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టక నిద్రమత్తులో ఉన్నారని విమర్శించారు. స్థానిక భగత్ నగర్‌లోని లెజండ్ పాఠశాల యాజమాన్యం ఐఐటి అకాడమీతో పాఠశాలను నిర్వహిస్తోందని, దీంతో పాటుగా నగరంలోని అనేక పాఠశాలలు తోక పేర్లతో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని గతంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికిని ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని రవీందర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న లెజెండ్ పాఠశాల పేరు మార్చి లెజెండ్ ఐఐటి అకాడమీగా కొనసాగిస్తున్నప్పటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి తోక పేర్లతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## కల్వల ప్రాజెక్టుకు గండి



శంకరపట్నం, జులై 28 ( మనం న్యూస్): గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శుక్రవారం ఉదయం కల్వల గ్రామంలో ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు గండి పడింది.వర్షపు నీరు ఎక్కువ రావడంతో వరద తడికి ప్రధాన కాలువ గండి పడిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు హుజురాబాద్ ఆర్డీవో, స్థానిక తాసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని ప్రాజెక్టు సందర్శించారు, దీంతో వరద నీరు లోటట్టు ప్రాంతాల పొలాలకు వెళ్లాయి. ప్రాజెక్టు కాల్వ కింద రైతులు వరి పంటలను సాగు చేసుకుంటున్నారు. కల్వకు గండి పడటంతో గద్దపాక, వీణవంక, మండలానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ప్రాజెక్ట్ కాలువలనుత్వరతిగతిన. మరమ్మతులు చేయాలని రైతులు ఆర్డిఓను తాసిల్దారును కోరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఆస్తి,ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు..
- ప్రతి అరగంటకు నీటి నిల్వల పరిస్థితి సమీక్షించాలి
- టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, జిల్లా ప్రత్యేక అధికారి సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జూలై 28 (మనం ప్రతినిధి) 24గంటల పాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల కారణంగా వచ్చే వరదల వలన నీటి నిల్వలను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ప్రత్యేక అధికారి సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లు సంయుక్తంగా అధికా రులను ఆదేశించారు. వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి సంగీత సత్యనారాయణ డివిజన్, మండలస్థాయి అధికారులతో శుక్రవారం టెలికా న్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ భారీవర్షాల కారణంగా ఎల్లంపల్లి, పార్వతి బ్యారేజీ, సరస్వతి బ్యారేజీ ప్రాజెక్టులకు భారీగా వరద వస్తుందని, అరగంటకు ఒకసారి వరద పరిస్థితి సమీక్షించాలని, అకస్మికంగా వరద పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో చెరువులు ఓవర్‌ఫ్లో కాకుండా చర్యలు తీసుకోవాలని, హుస్సేన్‌మియా వాగు, బొక్కల వాగు, ఇతర వాగుల ప్రవాహ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే పునరుద్దరణ చేయాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. వరదల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ద వహించాలని, పునరావాస కేంద్రాల వద్ద అవసరమైన మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, వరదలు తగ్గిన తర్వాత ఫీవర్‌సర్వే నిర్వహించాలని ప్రత్యేక అధికారి జిల్లా వైద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో భారీ వర్షాలు, వరదల వలన ఇప్పటి వరకు



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా పని చేశారని కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రాలకు తరలించిన లోతట్టు ప్రాంతాల వారి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు తగ్గినప్పటికిపై ప్రాంతాలలో భారీ వర్షాల కురుస్తున్నాయని వాటి కారణంగా జిల్లాకు వరద వచ్చే అవకాశాలు ఉన్నందున అధికారులు 24గంటలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రాజెక్టులలో నీటి నిలువలపై ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరం మేరకు పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రంలో అవసరమైన మేర దుప్పట్లు, ఆహారం, త్రాగునీరు, మందులు ఇతర సౌకర్యాలు అందు బాటులో ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. వరద నష్టంపై అంచనా వేసి నివేదిక సమర్పించాలని, వెంటనే సహాయం అందించాల్సిన వారి వివరాలు సేకరించాలన్నారు. గోదావరినది, మానేరు నుండి కూడా నీరు విడుదలవుతున్న కారణంగా మంథని ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని, పార్వతి బ్యారేజీ, ఎల్లంపల్లి, సరస్వతి బ్యారేజీ లోయర్ మానేరుడ్యాం నుండి విడుదలచేస్తున్న నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించుకుంటూ దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడే ప్రాంతాలను గుర్తించి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈటెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు అరుణశ్రీ, జి.వి.శ్యాం ప్రసాద్‌లాల్,జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గారూ.. ఇదేనా అభివృద్ధి

- నెల రోజులకే కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగిపోయింది
- సైడ్ వాల్స్‌కు బీటలు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కరీంనగర్, జులై 28 (మనం న్యూస్): కరీంనగర్‌లో అభివృద్ధి మాటున అవినీతి జరుగుతోందని, నెలరోజుల క్రితంప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగిపోవడమే దీనికి నిదర్శనమని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగరాన్ని సుంద రంగా తీర్చిదిద్దుతున్నామని పదేపదే ప్రకటనలిస్తోన్న మంత్రి గంగుల కమలాకర్ లోపభూయిష్టంగా నిర్వహించిన ఈ పనుల గురించి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు దుస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో చేపడుతోన్న అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యత లోపించి ప్రారంభించిన నెలరోజులకే ఎక్కడికక్కడ కుంగి పోవడం, పగిలిపోవడం, బీటలుపారడం సర్వసాధారణంగా మారిందని విమర్శించారు. కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నెలరోజులకే కుంగిపోయి సైడ్ వాల్స్ పగిలిపోయాయని, అవి కనిపించకుండా కవర్లు వేసి దాచే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. వాహనాలు వెళ్లకుండా టిప్పర్ అడ్డంపెట్టి పోలీసులను ఉంచి, అవినీతి భాగోతం బయట పడకుండా ప్రయత్నం చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల పట్ల మంత్రికి చిత్త శుద్ధి ఉంటే కాంట్రాక్టర్‌పై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే విధంగా మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంలు కొట్టుకుపోయాయని, స్మార్ట్ సిటీ పనులు నాణ్యత లోపం వల్ల ఫుట్ పాత్ టైల్స్ ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయని, కూడళ్ల అభివృద్ధి చాటున పెద్ద ఎత్తున స్కాం జరిగిందని వీటన్నిటికి మంత్రి గంగుల కమలాకర్ బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, గడ్డం విలాస్ రెడ్డి, దన్న సింగ్, సయ్యద్ ఖమ్రొద్దీన్, ఎండి చాంద్, చంద్రయ్యగౌడ్, జీడి రమేష్,దండి రవీందర్, ముక్క భాస్కర్, మెతుకు కాంతయ్య, నెల్లి నరేష్, షేక్ షెహెన్షా, మామిడి సత్యనారాయణ రెడ్డి, కంకనాల అనిల్‌కుమార్, తమ్మడి ఎజ్రా, మహమ్మద్ భారీ, శ్రీకర్, ఇమామ్, జిలకర రమేష్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో వెయ్యి ఇండ్లు ఎక్కడా..!?

- కేంద్రం నిధులిచ్చినా.. ఇండ్లు మాత్రం లేవు
- పేదలకు అందే వరకు బీజేపీ పోరాటం
- వరద బాధితులను ఆదుకోవాలి
- బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



పెద్దపల్లి, జూలై 28 (మనం ప్రతినిధి) : నియోజకవర్గంలో పేదలకు వెయ్యి ఇండ్లు కట్టిస్తానని ఇచ్చిన హామి ఏమైందని, నియోజకవర్గంలో వెయ్యి ఇండ్లు ఎక్కడా..అంటూ సీఎం కేసీఆర్‌ను బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు డబుల్‌బెడ్ రూంలు కట్టిస్తానని మభ్యపెట్టిన సీఎం కేసీఆర్ ఇంత వరకు ఆఊసేలేదని మండిపడ్డారు. పెద్దపల్లిలో 500లు, చందపల్లిలో 440,హనుమంతునిపేటలో 460, కాల్వశ్రీరాంపూర్‌లో 260, ఓదెలలో 140,సుల్తానాబాద్‌లో 90 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారని, ఇందులో ఎన్ని ఇళ్లు పూర్తిచేశావో తెలుపాలని డిమాండ్ చేశారు. ఏడాదికి వెయ్యి చొప్పున పదివేల ఇళ్లు కట్టిస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ మొదటి విడుతలో ఇచ్చిన వెయ్యి ఇండ్లు ఇంకా పూర్తి చేయలేదని మండిపడ్డారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కోటి 75లక్షల ఇళ్లను మంజూరు చేసిందని అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నిరంకుశ తీరును నిరసిస్తూ ఆగష్టు 2న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలు, వరదల వలన నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.డబుల్‌బెడ్ రూంల సందర్శన కార్యక్రమానికి లబ్దిదారులు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మీసాఅర్జున్‌రావు, కౌశిక్‌హరి, రాంసింగ్, పిన్నింటిరాజు, కాసర్ల జనార్ధన్‌రెడ్డి, శిలివేరు ఓదెలు, వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, పల్లె సదానందం, జంగ చక్రాధర్‌రెడ్డి, పెండ్యాల కుమార్,ఎండీ ఫహీం, ముస్త్యాల సంతోష్, మంథెన క్రిష్ణ, మల్లారెడ్డి, కొమిరిశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని డ్రైనేజీలకు తరలించాలి

- మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్




మెట్ పల్లి, జులై 28 (మనం న్యూస్): వర్షాల వల్ల నిలిచిన నీటిని కచ్చ నాళాలు ఏర్పాటు చేసి వరదను డ్రైనేజీల్లో కలపాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పారిశుధ్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం పట్టణంలోని 12, 20వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల వార్డులలో ఎక్కడైనా నీరు నిలిచిపోయి ఉంటే స్థానికులు మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని విసడమ్ స్కూల్ దగ్గర వర్షం కారణంగా వరద ఉధృతి కొనసాగుతుండడంతో, ఆ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజీబ్, నరసయ్య, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ కలెక్టరేట్, జులై 28 (మనం న్యూస్) : పద్మశాలీల రాజ్యాధికార సాధనకోసం వచ్చే నెల 13వ తేదీన కోరుట్ల నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి వాల్ పోస్టర్‌ను పద్మశాలీ సంఘ నాయకులు శుక్రవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలను ప్రభావితం చేసే సంఖ్యలో ఉన్న పద్మశాలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి ఎన్నికల్లో పద్మశాలీలను రాజకీయ పక్షాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీల సంక్షేమం కోసం పాలకులు సంక్షేమ పథకాల అమలు చేయడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. యావత్ పద్మశాలీల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఆగస్టు 13న నిర్వహించనున్న ఛలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి ప్రతి ఒక్కరూ హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం సమన్వయకర్త రామ శ్రీనివాసు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల బాలరాజు, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు భోగ వెంకటేశ్వర్లు, జిల్లా సమన్వయకర్త అడిచెర్ల శ్రీనివాస్, మహిళ సంఘం నాయకురాలు ఐల ప్రసన్న, కో-కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జక్కని ఉమాపతి, ప్రచార కార్యదర్శి పోరండ్ల రమేష్, యువజన సంఘ రాష్ట్ర నాయకుడు మామిడాల అనిల్ కుమార్, హుజురాబాద్ మండల కన్వీనర్ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు బండారు సదానందం, పాపా రాష్ట్ర నాయకుడు గోలి వినోద్ కుమార్, గాలి శంకర్ కుమార్, పోతరాజు సంపత్, చింరం అనిల్, దుస నరేందర్, కొక్కుల గోవర్ధన్, ఎలిగేటి శ్రీనివాసు, పిస్కాలక్ష్మి నారాయన, వడ్లకొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బాయిపాలెంలో అగ్నిప్రమాదం

- గ్యాస్ వద్ద ఉండే చేతి వస్త్రానికి మంటలు
- పక్కనే ఉన్న ఫ్రిజ్ పైన పడి షార్ట్ సర్క్యూట్



మరిపెడ, జూలై 28, (మనం న్యూస్): వంట గ్యాస్ వద్ద ఉపయోగించే చేతి వస్త్రానికి మంటలు అంటుకొని ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ఫ్రిజ్ పైన పడి షార్ట్ సర్క్యూట్ అయిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెంలో శుక్రవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని దళిత కాలనీకి చెందిన జినక లక్ష్మి ఇంట్లో వంట చేస్తుండగా చేతి వస్త్రానికి మంటలు అంటుకున్నాయి. క్రమేపీ మంటలు పక్కనే ఉన్న ఫ్రిడ్జ్ వైరుకు అంటుకొని ఇంటి మొత్తానికి షార్ట్ సర్క్యూట్ ఐయ్యింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు వచ్చి గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమైయ్యాయి. స్థానికులు స్పందించి కరెంటు వైర్ తీసేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. దీంతో ఫైర్ స్టేషన్ సమాచారం అందించగా ఫైర్ ఇంజన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో రూ. 60 వేల నగదు, 15 తులాల పట్టీలు మంటల్లో కాలిపోయినట్లు వారి పేర్కొన్నారు. సుమారు మూడు లక్షల రూపాయల, ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు. కాగా షార్ట్ సర్క్యూట్ కు గురైన ఇంటిని మరిపెడ తాహాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ భూఖ్య నందానాయక్ సందర్శించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేస్తూ పంచినాము జరిపారు. ప్రభుత్వం నుండి సహాయం వచ్చే విధంగాపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఆయన వెంట స్థానిక వీఆర్ఏ జినక ఉప్పలయ్య, బిఆర్‌యస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నారంరెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## మృతుల కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సాయం



తొర్రూరు, జూలై 28, (మనం న్యూస్) : పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకుపోయి చనిపోయిన అన్నదమ్ములకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాలతో అన్ని గ్రామాల్లో చెరువులు అలుగు పోస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాల్లో పాలు పంచుకోవాలని అన్నారు, ఈ సమయంలోనే ప్రజలకు అండగా నిలబడాలని అన్నారు. వరదలతో పెద్ద వంగర మండలం పోచంపల్లి ఘటన బాధాకరమని, అన్నదమ్ములు వరదలో కొట్టుకుపోయి చనిపోవడం తనను తీవ్రంగా కలచివేసింది అన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవాతరణి ఆధ్వర్యంలో...

- పునరావాస కేంద్రంలో 2 వ రోజు అన్నదానం



తొర్రూర్ జూలై 28, (మనం న్యూస్ ): తొర్రూర్మున్సిపా లిటీ బీరప్ప నగర్ గత మూడు రోజులగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు తొర్రూరు చెరువు నిండడంతో పక్కనే ఉన్నటువంటి బీరప్ప నగర్ లో వంద మందికి పునరావాసం కింద ముదిరాజ్ కమిటీ హాల్ లో ఉన్నటువంటి ఆ కుటుంబాలకు 2 వరోజు లైన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ సేవా తరణి ఆధ్వ ర్యలో మహా అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమ ములో ముఖ్య అతిదులుగా వైస్ చైర్మన్ జినిగ సురేందర్ రెడ్డి,లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ డా.శారద,జోన్ చైర్మన్ డా. నాగవాణి, సేవ తరుణి అధ్యక్షులు వజినపల్లి శైలజ, ప్రధాన కార్యదర్శి తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, కోశాధికారి సోమ రజని సాదుల అరుణ శ్రీదేవి వాణి రేణుక స్వాతి సోమ రాజశేఖర్ లైన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్, జూలై 28, (మనం న్యూస్) : గత రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డులను సందర్శించారు. రోడ్ల పైపు నీళ్ల నిలిచిన కాలనీలలో నీళ్ల నిలిచిన నీతిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులకు తక్షణమే తొలగించాలని సూచించారు. మున్నేరు వాగువరద తీవ్రతకు తెగిపోయిన రోడ్డును ప రిశీలించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయిరామ్మోహన్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి మున్నేరు వద్ద నేషనల్ హైవే తెగిపోవడాన్ని పరిశీలించారు గత రెండు రోజులుగా వాహనాలను నిలిపివేసి తగు జాగ్రత్తలు చేపట్టారు. నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి సూచనలు చేశారు నేషనల్ హైవే అధికారులు తక్షణ చర్యలుగా జెసిబి తో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ తో పాటుకమిషనర్ ప్రసన్న రాణి గారు, మార్నేని వెంకన్న,మున్సిపల్డీ ఈ ఉపేందర్, గోగుల రాజు, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, బండి వెంకన్న, శివ, వీరేందర్, ఎన్‌హెచ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## గంగమ్మ శాంతించు..

- ఆకెరు వాగును పరిశీలించిన మానుకోట ఎంపీ మాలోత్ కవిత



మరిపెడ, జూలై 28(మనం న్యూస్): వారం రోజులుగా ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలు శాంతించాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని మానుకోట బిఆరెస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత ఆకాంక్షించారు. శుక్రవారం ఆమె మరిపెడ మండలంలోని పురుషోత్తమయాగూడెం వద్ద ఆకెరు వాగును సందర్శించారు. ఆమె వెంట మరిపెడ ఎంపీపీ గుగులోట్ అరుణ రాంబాబు, జిల్లా కో ఆప్షన్ మెంబెర్ యాకుబ్ పాషా, సర్పంచ్ లక్ష్మి లకృతి బిక్కు తదితరులు ఉన్నారు.

## సోయం పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలునాయక్



తొర్రూరు, జూలై 28, (మనం న్యూస్): రెండు తెగల మ. ద్య చిచ్చుపెట్టేలా మాట్లాడిన ఎంపీ సోయం బాబూరావు పార్లమెంట్ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ బాలు నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో లంబాడీలను ఎస్టీ జాబితాలో తొలగించాలని బిజెపి అది లాబాద్ ఎంపీ బాబురావు కేంద్ర మంత్రి అమిత్ షా కు తెలియజే యడం చూస్తుంటే బిజెపి పార్టీ తెలంగాణను కూడా తెగల మధ్య గొ డవలు సృష్టించి మరో మణిపూర్ లతయారు చేయడానికి కుట్ర జరుగుతుందని, కులాల మతాల పేరుతో రాజకీయం పబ్బం గడు పుకుంటూ కిందిస్థాయి కులాల పైన మత, కులపరమైన దాడులు చే స్తూమరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపి పార్టీని లంబాడీలు, బహుజన ప్రజలు ప్రజాస్వామ్యకవాదులు ఐక్యమై మతో న్మాద పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ ఏం మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఆది లాబాద్ ఎంపీ సోయం బాబురావు ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంతో జాతీయ స్థాయిలో లంబాడి బంజారా ప్రజలకు వ్యతిరేకులుగా చరిత్రలో మిగిలిపోతారని ఆయన అన్నారు. సోదరా భావాలతో ఉన్న గిరిజనులను కులాల, మ తాల పేరున విభజించి మరో మణిపూర్ ల గొడవలు సృష్టించి రాజ కీయ లబ్ధి పొందాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర పండుతుం దని ఆయన అన్నారు. బాబురావు లంబాడీల జోలికొస్తే లంబాడి ప్ర జల ఆగ్రహానికి గురికాగా తప్పదని ఆయన హెచ్చరించారు.బిజెపి పార్టీలో ఉన్నలంబాడి ప్రజాప్రతినిధులు రిజర్వేషన్ పేరుతో గెలిచి కనీసం లంబాడి ప్రజల ఆత్మ గౌరాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడు తున్న బాబురావు బిజెపి పార్టీని విమర్శించకుండా ఆ పార్టీలో కొనసా గడం సిగ్గుచేటన్నారు.

## నాటిన ప్రతి మొక్కను రక్షించడం అందరి బాధ్యత

- మున్సిపల్‌కమిషనర్ ప్రసన్నరాణి



మహబూబాబాద్ జూలై 28, ( మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జీవవైవిధ్య కమిటి ( బి ఎం సి) ప్రజాహృదయం స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రసన్న రాణి. హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నలు మాటాడుతూ. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలు పెరిగిపోతున్నందున అంతరించి పోతున్న అడవులను జీవవైవిధ్యాన్ని రక్షించాలంటే మీరు కూడా మీ వంతు మొక్కలు నాటాలని తెలిపారు.అలాగే రాబోయే భావి తరాల కోసం స్వచ్ఛమైన గాలి అందించటం కోసం కాలుష్యాన్ని తగ్గించడానికి కూడా కృషి చేయాలని కోరారు. పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయి. దీనివల్ల ప్రతీ చోట వీటి సాంద్రత పెరిగి, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోంది. నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది, దీనికి కారణం కాలుష్యం. పర్యావరణ పరిరక్షణ అనేది వ్యక్తుల, సమూహాల మరియు ప్రభుత్వాల బాధ్యత అన్నారు .నివసించే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం మన కనీస బాధ్యత.పర్యావరణ కాలుష్యన్ని నివారించాలి. మనం చేసే పనుల వలనే అన్నీ జరుగుతున్నాయి. దాన్ని నివారంచటం మన చేతుల్లోనే ఉంది. మనం వాడే పరికరాల వలనే వ్యాధులు ప్రబలడం జరుగుతోంది. ఇంధనం వాడకాన్ని తగ్గించాలి. కాలుష్యాన్ని కలిగించే వస్తువుల వాడకం తగ్గించాలని కోరారు. ముఖ్యంగా ప్లాస్టిక్స్ వాడకాన్ని తగ్గించాలి.ప్లాస్టిక్స్ భమిలో కొన్ని వేల సంవత్సరాల వరకు విలీనం కావు... మనం వదిలే కలుషిత గాలి వల్ల కూడా ఎంతో కాలుష్యం జరుగుతోంది,ఇదంతా కలగకుండా కాపాడాలి అంటే చెట్లను పెంచాలి.మనం పీల్చే గాలి చెట్ల నుండి వస్తుంది. అదే ప్రాణ వాయువు. మనం చేసే పనుల వల్ల కాలుష్యం ఎంతో జరుగుతోంది. దీని వల్ల రోజూ కొన్ని వందల జీవరాశులు అంతరించిపోతున్నాయి. కారణం...భూమి వేడెక్కటం. అది కూడా మనం చేసే పనుల వలనే అని అన్నారుమీ ఇంటి దగ్గరే చెట్లు నాటండి.మీ ఇంట్లో వుండే చెత్తను కాల్చవద్దు. చెత్త కుండీలో పడేయండి. రోడ్డు ప్రక్కన పెటిన చెత్త కుండీలను ఉపయోగంచుకోండి.ప్లాస్టిక్స్ వాడకాన్ని తగ్గించండి. మీరు ఏమైనా కొనాలి అనుకున్నప్పుడు మీతో ఒక సంచి తీసుకెళ్ళండి. మంచి నీరు కూడా ఇంట్లో నుండి తీసుకెళ్ళండి. ప్లాస్టిక్ బాటిల్స్ వాడకం కూడా తగ్గించండి.ఇంధనం వాడకాన్ని తగ్గించండి. చేరవలసిన గమ్యం దగ్గరే ఐతే నడచి వెళ్ళండి. ఆరోగ్యానికి కూడా మంచిది, కాలుష్యం తగ్గుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య ,గౌరవ అధ్యక్షులు ఏర్పుల వీరాస్వామి, సంఘమిత్ర కార్యదర్శి జలగం వీరాస్వామి, ప్రముఖ కళాకారుడు ప్రజాకవి కొమిరే వెంకన్న, మదరబోయిన యాకన్న, మార్నేని కిరణ్, గుంటి కార్తిక్, దొంతరబోయిన మురళి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 4న కార్మిక గర్జనను జయప్రదం చేయండి

మరిపెడ, జూలై 28(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికుల ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికై ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆగస్టు 4న 10,000 మం ది కార్మికులతో గర్జన నిర్వహిస్తున్నామని భారత కార్మిక సంఘాల స మైక్య ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం మరిపెడ బంగ్లా లోని మున్సిపల్ కార్మికులతో కా ర్మిక గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 260000 మంది కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, వారందరికీ క నీస వేతనాల చట్టం అమలు చేయడం లేదని అన్నారు. 17 రకాల వేతనం జీవోలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా ఆపివేసిందని ఆరో పించారు. ఆటో మోటార్ రంగాలకు హమాలి మిల్ డ్రైవర్స్‌కు తదితర అసంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతనం అమలుతో పా టు ఉపాధి భద్రతతో కూడిన సమగ్ర చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న సంక్షేమ సహాయాలను రెండింతలు చేయాలని ఆయన కోరారు. కేంద్రం లోని బిజె పి ప్రభుత్వం రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం దేశ కార్మిక వర్గాన్ని అణిచివేయడానికి తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని అందుకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకు లు సోమయ్య, శ్రీను, అరుణ్ వెంకన్న, సాయిలు, మహేష్, మనోజ్ రమేష్, లక్ష్మి, వెం కటప్ప, నాగమ్మ సుశీల, సుజాత తదితరు లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నగరం జలమయం



హనుమకొండ, జులై 28, మనం ప్రతినిధి : 29 వ డివిజన్ రామన్నపేటలోని వరద బాధితులకు భోజన ప్యాకెట్లు నీళ్ళ బాటిల్ పంపిణీ చేసిన నాయిని. ప్రభుత్వ నిర్లక్ష్యం తోనే కాలనీలు నీట మునిగాయి రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమ్యాయి జలమయమైన లోతట్టు ప్రాంతాలను సందర్శిస్తూ బాధితులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులను మౌలిక వసతులు కల్పించాలి, నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. అండర్ డ్రైనేజీ పనులు నత్తనడకన సాగడం, అసంపూర్తిగా ఉండటం నగర వాసులకు శాపంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా. ముంపు ప్రాంతా లు ఏటేటా పెరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. ప్రజలకు మాటలుతప్ప ఈ ప్రభుత్వం చేసింది శూన్యం. వేల కోట్లతో నగరాన్ని అ భివద్ధి చేశాం అంటున్న ఎమ్మెల్యే ఒక్కసారి ఈ ముంపు ప్రాంతాలను సందర్శించి ఏం అభివద్ధి చెందిందో చెప్పాలి.ఇదేనా మీ ప్రగతి ? అభి వద్ధి ? నగరాభివద్ధికి ఏటా వంద కోట్లు ఇస్తాం అన్న సీఎం కెసిఆర్ హామీ ఏమైంది బీఆర్ఎస్ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదు. ప్రజా సమస్యలను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబు తారని అన్నారు. సీనియర్ నాయకులు ఎస్.చెన్నమల్లు, స్థానికులు సౌరం బాలకష్ణ, మేకల లక్ష్మణ్, పాకల మురళీ కష్ణ, కే.ప్రేమ, గొర్కటి మహేందర్, సౌరమ్ కుమార్, జి మహేష్, వేల్పుల రాజు, ఆర్య వైశ్య సంఘ నాయకుడు జి. సత్యనారాయణ, రషీద్, మహేందర్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, గొర్కటి రవి, బంక సంపత్, పల్లె రాహుల్ రెడ్డి, జి. సంగీత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలి

- జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్



తొర్రూర్ జూలై 28, (మనం న్యూస్): గత నాలుగు రోజులుగా కురిసిన భారీవర్షాల వలన, మహబూబాబాద్ జిల్లాలో వందల సంఖ్యలో చెరువులలో రాత్రికి రాత్రే చెరువుల నిండి చేపలన్నీ బయటికి వెళ్లిపోయి మత్స్యకారులకు తీరని అపార నష్టం వాటిలిందని, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ అన్నారు, ఈరోజు తోరూర్ మండల పరిధిలోని అరిపిరాల ,వెంకటాపురం, అమ్మాపురం ,చెరువులను తొర్రూరు మండల అధ్యక్షులు కొత్తూరు రమేష్ ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, భారీగా కురిసిన వర్షాల వలన జిల్లాలో దాదాపుగా మత్స్యకారులకు సుమారు 25 కోట్ల నుండి 30 కోట్ల నష్టం జరిగిందన్నారు, జిల్లాలో సంబంధిత అధికారులు కలిసి జిల్లాలో నష్టపోయిన నివేదికను తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని జిల్లా అధికారులను కోరారు, మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థికంగా నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం జరిగేలా కోరడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోరూర్ మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్ర మూర్తి, అరిపిరాల సొసైటీ అధ్యక్షులు దాసరి దశరథం, ఉపాధ్యక్షులు పులిగుజ్జ సైదులు, కార్యదర్శి రోషం శీను, వెంకటాపురం సొసైటీ అధ్యక్షులు బల్లం ప్రభాకర్ ,కనుకుంట్ల ఉప్పల స్వామి, దాసరి సాయిలు, దాసరి సారయ్య, దాసరి సాగర్, పులిగుజ్జ రాజు, కొండ వీరాలు, పులిగుజ్జ పద్మయ్య , పులుగుజ సత్యనారాయణ, పులిగుజ్జ సోమనర్సయ్య, కొండ ఉపేందర్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్యాసింజర్ రైళ్లను పునర్ ప్రారంభించాలి



మహబూబాబాద్, జూలై 28, (మనం న్యూస్) : గత రెండు నెలలుగా రద్దు చేసిన భద్రాచలం నుండి బల్లర్షా సింగరేణి, కాజీపేట నుండి విజయవాడ ప్యాసింజర్ రైలు పునర్ ప్రారంభించాలని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యస్ టీ సెల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ రవి నాయక్ అధ్యక్షతన రైల్వే సూపరింటెండెంట్ మహబూబాబాద్ గారికి వినతి పత్రం అందజేశారు. సూపరింటెండెంట్ ద్వారా పై అధికారులకు పంపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహబూబాబాద్ మరియు కేసముద్రం కొత్త రైళ్ళ ను ప్రజల సౌకర్యార్థం రైలు అపడం జరిగింది, కానీ ఇప్పుడు ఉన్న బి ఆర్ ఎస్ మరియు బిజెపి ప్రభుత్వాలు కొత్త రైళ్ళ ను అపడం కాకుండా ఉన్నరైళ్ళ ను రద్దు చేయడం జరిగింది, భద్రాచలంరోడ్ నుండి నడిచే సింగరేణి ప్యాసింజర్ రైలు గాని కాజీపేట నుండి విజయవాడ కు వెళ్లే పుస్పుల్ ప్యాసింజర్ రైళ్ళ ను గత రెండు నెలలుగా రద్దు చేయడం జరిగిందని అన్నారు. గార్ల, డోర్నకల్, ఖమ్మం జిల్లాకు వెళ్ళే రోజు వారి కార్మికులు, ఉద్యోగులు వ్యాపారులు చదువుకునే విద్యార్థులు వరంగల్ కు వెళ్లే ప్రజలనూ ఇప్పుడు సౌకర్యాలు తీర్చేందుకు మళ్ళీ యధావిధి రైళ్ళ ను కొనసాగించాలని మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మాస్టర్ ను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో యస్‌టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ గారు, మాజీ జెడ్పీటీసీ జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు, యస్ టీ సెల్ టౌన్ అధ్యక్షులు తెజావత్ శంకర్ నాయక్ , గుగులోత్ నరేష్ నాయక్, దారవత్ రవి నాయక్, అశోక్, గుగులోత్ శ్రీకాంత్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



ఖమ్మం, జూలై 28(మనం న్యూస్) : పునరావాస కేంద్రాల్లో ముంపు బాధితులకు భోజన, వసతి సౌకర్యంతో పాటు అన్ని మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, పోలీస్ కమీషనర్ తో నయాబజార్ ప్రభుత్వ పాఠశాల, రామ్‌లీల ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం, త్రాగునీరు, వసతులు పరిశీలించి, ముంపు బాధితులతో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భోజనం, సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు. పారిశుద్ధ్యం పాటించాలని, టాయిలెట్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రం పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని, వ్యర్థాలు వెంట వెంటనే తొలగించాలని వారు అన్నారు. పునరావాస కేంద్రం పరిస్థితి చక్కబడే దాకా ఉంటుందని, ఇప్పుడే ఇండ్లకు వెళ్లి, ఇబ్బందులు పడవద్దని వారు అన్నారు. ఇండ్లలో క్రిమికీటకాలు, విష సర్పాలు చేరవచ్చని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు తడి ఉండగా ఆన్ చేయడం లాంటివి చేయవద్దని వారు అన్నారు. తీగలపై బట్టలు ఆర వేయడం చేయకూడదని, విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలోని పునరావాస కేంద్రంలో కలెక్టర్, సిపిలు భోజనం మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

- ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలం



ఖమ్మం, జూలై 28(మనం న్యూస్) : వాతావరణ శాఖ అధికారులు పదేపదే భారీ వర్షాలపై సూచనలు చేసినప్పటికీ ప్రజలను అప్రమత్తం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొనానరు. ప్రభుత్వ వైఫల్యం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను, సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరు ఉధృతంగా ప్రవహించడంతో ముంపునకు గురైన ప్రాంతాలను భట్టి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పాలనను పూర్తిగా మర్చిపోయిందని, పరిపాలనకు సంబంధించిన అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని అన్నారు. ఖమ్మం నగరంలోని మున్నేరు వాగు వద్దనున్న వెంగలరావు కాలనీలోని ప్రజలు పడుతున్న భాధను తాను కళ్లారా చూసానని అన్నారు. ఇప్పటివరకు అధికారులు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు జరిగిన నష్టాన్ని కూడా అంచనా వేయలేదన్నారు. కనీసం ముంపు భాదితులను కలసి వారికీ భరోసా కూడా కల్పించకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. అధికార యంత్రాంగాన్ని ప్రజల కోసం పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హితవు పలికారు. అధికార యంత్రాంగాన్ని బీఆర్ఎస్ పార్టీ కోసం కాకుండా ప్రజల కోసం పని చేసేలా చూడాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముంపుకు గురైన అన్ని ప్రాంతాల్లో అధికారులు పర్యటించి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు వారికి పరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో పర్యటించిన ఎంఎల్‌ఏ



చర్ల, జూలై 28 (మనం న్యూస్) : చర్ల మండలం గోదావరి ముంపు ప్రాంతాలు తెగడ కొత్తపల్లి లింగాపురం గొంపల్లి గ్రామాలలో ఎంఎల్ఏ పొదెం వీరయ్య పర్యటించారు. గోదావరి నది ప్రవాహం, అక్కడ తీసుకున్నటువంటి చర్యలపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తెగడ మేడివాయి కాలనీ గ్రామస్తులను కలివేరు రైతు వేదికకు, దండుపేట గ్రామస్తులను రాళ్లగూడెం ఎంపీపీ ఎస్ స్కూలుకు తరలించగా వారిని ఆత్మీయంగా పరామర్శించారు. వారికి అందుతున్నటువంటి సదుపాయాల గురించి ఆరాతీస్తూ ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య తో పీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మాత భద్రం, కుమార్,ఆవుల పుల్లారావు, శ్రీను,విజయ్ నాయుడు,సుందరి సురేష్, సాల్మన్, ఇర్ప శ్రీను, రాజా గణపతి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య చర్యలు చేపట్టాలి

- వరద సహాయక చర్యలపై మంత్రి పువ్వాడ సమీక్ష



ఖమ్మం, జూలై 28 (మనం బ్యూరో) : భారీ వర్షాలు, మున్నేరు వరద అనంతరం పారిశుధ్యం, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం టిటిడిసి సమావేశ మందిరంలో అధికారులతో వరద అనంతరం చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్నేరు స్వల్పంగా శాంతించిందని, ముంపు బాధితులకు అన్ని విధాలా ఆదుకోవాలని తెలిపారు. ప్రజా రవాణాను ఎక్కడ ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రమాదస్థాయికి ఉన్న ప్రాంతాల్లో తప్ప క్షేమకరం దారులన్నీ పునరుద్ధరించాలనిమంత్రి అన్నారు. వాహనాల రాకపోకలు మూసివేసిన ప్రకాష్ నగర్ బ్రిడ్జిపై రవాణా అనుమతించాలని తెలిపారు. మున్నేరు శుక్రవారం మధ్యాహ్నం నాటికి 21.10 అడుగులు ఉందని, 19 అడుగులకు చేరిన అనంతరం కాల్వొడ్డు మున్నేరుపై వాహనాలు అనుమతించాలని సూచించారు. పూర్తిస్థాయిలో మున్నేరు తగ్గు ముఖం పట్టే వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండలని, వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తతో బ్లీచింగ్ చల్లి, మురుగు తొలగించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, అన్ని రకాల మందుల నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్యంపై దృష్టి సారిస్తూ, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు సమర్థవంతంగా ప్రజలకు సేవలందించేలా ఉండాలని అన్నారు. సురక్షిత త్రాగునీరు ఎంతో ముఖ్యమైన విషయమని, దీనిపట్ల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని, అవసరమైన సిబ్బందిని ఇతర మునిసిపాలిటీల నుండి రప్పించాలని అన్నారు. నగరంలో 7 బస్తీ దవాఖానాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందిని చుట్టుప్రక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి విధుల్లో నియమించాలని అన్నారు. క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. సురక్షిత త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, వరద భీభత్సం అనంతరం ఆరోగ్యం, ఇతర సమస్యలు లేకుండా చూడడం అధికారుల ముందు ఉన్న కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం చేపట్టే చర్యలు ప్రజల మంచి కోసమే అని భావించి, ప్రజలు, అధికారులకు సహకరించాలని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, వరద నీటికి భయపడకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేసారన్నారు. వరదల అనంతరం బురద, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సమిష్టిగా పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం చక్కగా పనిచేసి, ఇబ్బందుల్లో ఉన్న వారి ఇబ్బందులు తొలగించాలన్నారు. ముంపు బాధితుల సహాయానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఇరిగేషన్ సిఇ శంకర్ నాయక్, అదనపు డిసిపి ఏ.ఎస్.సీ. బోస్, జెడ్పి సిఇఓ అప్పారావు, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎసిపిలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

- వరదలతో ఖమ్మం అభివృద్ధి ఏంటో రుజువయింది
- తొమ్మిది ఏండ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- బీఆర్ఎస్వి ప్రచార ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



ఖమ్మం, జూలై 28 (మనం న్యూస్) వర్షపాతం నమోదుపై వాతావరణ శాఖ హెచ్చరిస్తూనే ఉన్న ముందస్తు చర్యలు చేపట్టడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలలో ఖమ్మం జిల్లాను ఎంతో సుందరంగా తీర్చిదిద్దామని గొప్పలు చెప్పుకుంటున్న స్థానిక మంత్రి మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలను కాపాడడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. తొమ్మిదేళ్ల ఖమ్మం అభివృద్ధి రెండు రోజుల వర్షంతోనే బయటపడిందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కో ఖమ్మం నగరం ఎలా ఉందో ప్రత్యేక తెలంగాణలోనూ అంతే ఉందని విమర్శించారు. వాతావరణ శాఖ ముందే హెచ్చరిస్తున్న మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించకపోవడం దారుణమని అన్నారు. గత రెండు రోజుల నుండి వర్షంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ వారికి ధైర్యం చెబుతూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. బంగారు తెలంగాణలో వర్షాలు వస్తే పడవలేసుకొని తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు. జలగం నగర్ కు చెందిన సతీష్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోతున్న అతన్ని పట్టించుకునే పరిస్థితిలో నేడు ప్రభుత్వం లేదని అన్నారు.ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మున్నేటి పరివాహక ప్రాంతంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని వారికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, వరినార్లు, మిరప నార్లు పోసిన రైతులకు అండగా నిలిచి వారికి కూడా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వి ప్రచారాల ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం అని రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో తేటతెల్లం అయిందని అన్నారు.ఎంతో కొంత డబ్బు ముట్ట జెప్పి మళ్ళీ ఎన్నికల్లో గెల్వవచ్చు అనే ఆలోచన తప్ప ముంపు బాధితులకు అండగా ఉండాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు అని విమర్శించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను బేఖాతర్ చేసి ప్రభుత్వం మున్నేటి పరిసర ప్రాంత ప్రజలను కాపాడడంలో విఫలం చెందిందని అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అనే పతకం ప్రవేశపెట్టినది పరివాహక ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేసి ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఆ విధమైన చర్యలు చేపట్ట కుండ ఎన్నికల హడావిడిలో భాగంగా అధికారుల తరలింపు చర్యల్లో నిమగ్నమై ఉన్నారని విమర్శించారు. ఎఫ్‌సిఐ గోదాం నుండి మున్నేరు వరకు ఉన్న ప్రాంత ప్రజల ఇండ్లలో సామాన్లు వాహనాలు వరదకు కొట్టుకు పోయాయని ఆరోపించారు. పరిస్థితిని తెలుసుకునేందుకు మున్నేరు పరివాహక ప్రాంతంలో పర్యటించగ తనకు అన్ని సమస్యలే ఎదురు అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్ట పోయిన బాధితులకు తక్షణమే 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ.. మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలపై ప్రభుత్వం మొద్దు నిద్రవీడాలని ఇప్పటికైనా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ సైల ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా ఎస్సీసెల్, మైనార్టీసెల్ అధ్యక్షులు బొడ్డుబొందయ, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్సెల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలిధు వెంకటేశ్వరరావు, దుద్దు కూరి వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, నగర సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోజట్ల సత్యనారాయణ, మిక్కిలినేని నరేంద్ర, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, జహీర్ భాయ్, నగర మైనారిటీ సేవాదళ్ ఎస్టీసెల్ అధ్యక్షులు, అబ్బాస్ బాయ్, గౌస్, శంకర్ నాయక్, నాయకులు సాదే శంకర్, శ్రీశైలం, మజాయుద్దీన్, శ్రీనివాస్, వాషిం తదితరులు పాల్గొన్నారు.

# దయనీయం ... కడుదుర్భరం

- 20 రోజుల నుంచి పనులు లేక పస్తులు
- భారీ వర్షాలు, వరదలతో ప్రజాజీవనం అస్తవ్యస్తం
- ప్రభుత్వం తక్షణ సాయంగా 10 వేలు మంజూరు చేయాలని డిమాండ్



భద్రాచలం, జూలై 27 (మనం న్యూస్): 20 రోజులుగా భారీ వర్షాలు, వరదలతో భద్రాచలం ఏజెన్సీలో ప్రజా జీవన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజల పరిస్థితి అత్యంత దయనియంగా కడుదుర్భంగా ఉంది. 20 రోజులుగా ప్రజలకు పనులు లేక కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. రెక్కాడితే గాని డొక్కాలని శ్రామికులకు 20 రోజుల నుంచి పనులు లేక అత్యంత దీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అధికారులు వరద సమీక్షలు, సమావేశాలతో బిజీగా ఉన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షాలను ఎండగట్టడంలో బిజీగా ఉంది. వర్షాలకు వరదలకు అల్లాడుతున్న ప్రజల ను పట్టించుకున్నా దాఖలాలు లేవు. గత సంవత్సరం వచ్చిన వరదలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇప్పటికి కొంతమందికి అందలేదు. వరద సహాయం అంటే వరద తగ్గిన వెంటనే బాధితులకు కొంత ఉపశమనం కలిగించేందుకు ఇచ్చే తక్షణ సాయం. దానిని కూడా ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్న బాధితుల ఖాతాలోకి జమ చేయకపోవడం, ప్రజల పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధిని గుర్తుచేస్తుంది. వరదలు వస్తున్నాయంటే రేషన్ షాప్ ద్వారా 10 కేజీల బియ్యం ఇవ్వటం కాదు సాయం అంటే. బాధితులకు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఉందని భరోసా కల్పించటం ముఖ్యం. ఆ పనిని ప్రభుత్వం బాధితులకు భరోసా ఇవ్వటంలో విఫలం చెందిందని ప్రజలు విమర్శిస్తున్నారు. భారీ వర్షాలకు వరదలకు పని లేక అల్లాడుతున్న పేద ప్రజలకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు ఆర్థిక సాయం ప్రతి కుటుంబానికి చేయాలని ప్రజలు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# ముంపు బాధితులను ఆదుకుంటాం

- వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్, సీపి పర్యటన



ఖమ్మం, జూలై 28 (మనం న్యూస్) : ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ లతో కలిసి, మున్నేరు ముంపు ప్రాంతాలు పోలేపల్లి, కరుణగిరి లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులు పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి, బాధితులకు ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. పారిశుద్ధ్యం, క్రిమీ కీటకాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముంపు బెడద పూర్తిగా తొలగేవరకు పునరావాస కేంద్రంలో ఉండాలని ముంపు బాధితులకు సూచించారు. ఈ సందర్భంగా జెడ్పి సిఇఓ అప్పారావు, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ సుమ, అధికారులు తదితరులు ఉన్నారు.

## మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి

- మణిపూర్‌లో అల్లర్లను అరికట్టడంలో బీజేపీ విఫలం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




ఖమ్మం, జూలై 28 (మనం న్యూస్) : మణిపూర్ అల్లర్లను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రం సుందరయ్య భవన్ లో పాలేరు అసెంబ్లీ సమావేశం ఈ జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లడుతూ, మణిపూర్ ఘటన దేశాన్ని కలిచి వేసినా, కనీసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం, మహిళల పట్ల బిజెపి. ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందని, బిజెపి పాలిత ప్రాంతమైన మణిపూర్‌లో మహిళలకు రక్షణ లేదని నేడు జరిగిన సంఘటనతో అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళల పట్ల దాడులు, అత్యాచారాలు, హత్యలు అత్యధికం అవుతున్నా, కనీసం రక్షణ కల్పించలేని కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉండడం దురదృష్టకరమని, రానున్న కాలంలో మహిళల భద్రత పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉండబోతోందని అర్థమవుతుందని వారు తెలిపారు. వెంటనే మణిపూర్‌ను రక్షించాలని, మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి మణిపూర్ అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జాతీయ కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవిటి సరళ, యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, జిల్లా కమిటి సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, సుదర్శన్‌రెడ్డి, మండల కమిటి కార్యదర్శులు నర్ర ప్రసాద్, కొమ్ము శ్రీను, వెంకట్రాం రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎస్. నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఏన్కూరు, జూలై 28 (మనం న్యూస్): అనారోగ్యంతో చికిత్స పొందిన పలువురి కుటుంబాలను వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ గురువారం పరామర్శించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పూర్ణకంటి సుధాకర్, పగిడిపల్లి సైదులు, రాయల రాము కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు.వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఆది భాస్కరరావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, భాస్కరరావు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, గార్లఒడ్డు ఆలయ అభివృద్ధి చైర్మన్ భూక్య చందులాల్, సర్పంచ్ ప్రసాద్, సీనియర్ నాయకులు పూర్ణకంటి మోషే, చీరాల నరసింహారావు, పార్టీ ఉపాధ్యక్షులు పూర్ణకంటి మైసారావు, భూక్య బాలాజీ, వర్ధబోయిన శ్రీను, పట్టణ అధ్యక్షులు ఈవూరి సైదులు, సీతారాములు, భూక్య ధర్మ, కట్ట సత్యనారాయణ, శ్రీను, చంటి, వీరు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో డెంగ్యూ విజృంభణ..

(మొదటిపేజీ తరువాయి)

జ్వరం భయపెడుతండటంతో ప్రజలు ఆందోలన చెందుతున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లక్షణాలతో జ్వరాలు వస్తుండడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు నిండిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఎన్సీఆర్ పరిధిలో ఇటీవల వచ్చిన వర్షాలు, వరదలతో ఢిల్లీలో డెంగ్యూ, మలేరియా కేసులు పెరుగుతున్నాయి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది జూలై 22 వరకు ఢిల్లీలో మొత్తం 187 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. 2018 నుంచి పోలిస్తే ఈ స్థాయిలో కేసులు రావడం ఇదే అత్యధికం. కేవలం జూలై మొదటి మూడు వారాల్లో డెంగ్యూ కేసులు దాదాపు 65 నమోదయ్యాయి. జూన్లో 40, మేలో 23 వెలుగు చూశాయి. వీటికి తోడు 61 మలేరియా కేసులు నమోదయ్యాయ్యాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో డెంగ్యూ పరిస్థితిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సచివాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నగరాన్ని పట్టి పీడిస్తున్న డెంగ్యూ కేసులను ఎదుర్కోవడానికి సమగ్ర వ్యూహాన్ని రూపొందించాలని లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశానికి ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్, మేయర్ షెల్లీ ఒబెరాయ్, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. అనంతరం ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 20 డెంగ్యూ నమూనాలకు జీనోమ్ సీక్వెన్సింగ్ నిర్వహించగా.. వాటిలో 19 నమూనాలలో టైప్-2 తీవ్రమైన స్ట్రెయిన్ ఉన్నట్లు తేలినట్లు చెప్పారు. డెంగ్యూ రోగులకు ఆసుపత్రుల్లో పడకలు రిజర్వ్ చేయాలని, ఆసుపత్రులు 'మొహల్లా' క్లినిక్లలో తగినన్ని మందుల నిల్వ ఉండేలా చూడాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్య శాఖను ఆదేశించినట్లు భరద్వాజ్ తెలిపారు. ఇంటి చుట్టుపక్కలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి ఉండటం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల్లో దోమలువృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందన్న ఆయన.. ఈ కారణంగానే దేశ రాజధానిలో పరిస్థితి తీవ్రతరంగా మారినట్లు తెలిపారు. ఈ క్రమంలో డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించే చర్యల్లో భాగంగా దోమల ఉత్పత్తికి అవకాశమిచ్చే ఇళ్లకు రూ. 1000, వాణిజ్య సంస్థలకు రూ. 5000కు జరిమానాను పెంచుతున్నట్లు పేర్కొన్నారు.

# గ్రూపింగ్‌కు కన్వీనర్‌ను నియమిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పటోలే శుక్రవారం ప్రకటించారు. 26 పార్టీలతో కూడిన ప్రతిపక్ష కూటమి గతంలో జూలై 17-18 తేదీల్లో బెంగళూరులో సమావేశమైంది. ఎన్సీపీ అధినేత శరద్ పవార్తో సమావేశం అనంతరం కాంగ్రెస్ నాయకుడు నానా పటోలే మాట్లాడుతూ.. సెప్టెంబర్ మొదటి వారంలో సమావేశాన్ని షెడ్యూల్ చేయాలని కాంగ్రెస్ సూచించిందని చెప్పారు. అయితే తేదీలు ఇంకా ఖరారు కాలేదని ఆయన తెలిపారు. 'ఇండియా' కూటమిలో ఏ సభ్యుడు కూడా అధికారంలో లేని రాష్ట్రంలో ప్రతిపక్ష సమావేశం జరగడం ఇదే తొలిసారి. విపక్ష పార్టీల మొదటి సమావేశానికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు చెందిన జేడీయూ పాట్నాలో ఆతిథ్యం ఇవ్వగా, రెండోది బెంగళూరులో జరగగా.. కాంగ్రెస్ ఆతిథ్యం ఇచ్చింది. ముంబైలో జరిగే సమావేశానికి శివసేన (యూబీటి), ఎన్సీపీ శరద్ పవార్ వర్గం, కాంగ్రెస్ ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఉంది. జులై 17-18 తేదీల్లో బెంగళూరులో 26 పార్టీల ప్రతిపక్ష కూటమి 'ఇండియా' రెండో సమావేశం జరిగిన తర్వాత, గ్రూపింగ్‌కు కన్వీనర్‌ను నియమించేందుకు కూటమి 11 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. మేము 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాము. కమిటీ కన్వీనర్గా ఎవరు ఉండాలనే దానిపై సమావేశం నిర్వహిస్తుంది. సమావేశం ముంబైలో జరుగుతుంది అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఒక సమావేశం తర్వాత సంయుక్త విలేకరుల సమావేశంలో అన్నారు.

# అంతా ఏఐ మాయ!

న్యూఢిల్లీ, జూలై 28 : ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హాలీవుడ్ చిత్రం బార్బీ ఫీవర్ నడుస్తోంది. వార్నర్ బ్రదర్స్ సమర్పణలో మార్గోట్ రాబీ, ర్యాన్ గోస్లింగ్ నటించిన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ చిత్రం పుణ్యమాని అంతటా గులాబీ రంగు పులుముకొంది. ఆఖరికి గూగుల్లో బార్బీ చిత్రం గురించి సెర్చ్ చేసినా బ్రౌజర్ సైతం అదే రంగు కనిపిస్తోంది. దీనికి ఏఐని, పొలిటికల్ యాంగిల్ని మిక్స్ చేస్తే ఎలా ఉంటుంది? అదే ఆలోచన వచ్చింది ఓ ఔత్సాహికుడికి. మన దేశ రాజకీయ నాయకులకు అలా ఏఐ సాయంతో బార్బీ మేకోవర్ ఇచ్చాడు ఓ వ్యక్తి. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్గాంధీ, నితిన్ గడ్కరీ, మమతా బెనర్జీ, అమిత్ షా, లాలూ ప్రసాద్ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్‌కు సినిమాటిక్ లుక్ ఇచ్చారు. మంచి మేకప్, కొత్త హెయిర్ స్టైల్స్, గులాబీ రంగుల దుస్తులతో మెరుస్తున్న ఆ ఫొటోలను ఓ వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నాడు. 'ఇందులో మీకు నచ్చిన వ్యక్తి ఎవరు?' అంటూ కామెంట్ను జోడించాడు. అంతే ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. నిత్యం ఒకే తరహా దుస్తుల్లో కనిపించే నాయకులు.. ఇలా ట్రెండీ లుక్కులో కనిపించడంతో ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి.

# మహారాష్ట్రను కుదిపేస్తున్న వర్షాలు

ముంబయి, జూలై 28 : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మహారాష్ట్రను అతలాకుతలం చేస్తున్నాయి. రాజధాని ముంబయితో పాటు పూణె, నాగ్‌పూర్, షోలాపూర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. గడిచిన 24 గంటల్లో ముంబయి శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోందని అన్నారు. నేడు నగరంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నగరానికి రెడ్ అలెర్ట్ జారీ చేసినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు బృహన్ ముంబయి మునిసిపల్ కార్పొరేషన్ (బిఎంసి) తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని బిఎంసి హెచ్చరించింది.గత 24 గంటల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌లో 153.5 మి.మీ, బైకుల్లాలో 119 మి.మీ, బాంద్రాలో 106 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండి అధికారులు తెలిపారు.

# ప్రతిష్టంభన మధ్యే విపక్షాల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)



వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, వామపక్షాలు, టీఎంసీ, ఎస్పీ, ఆప్, ఎన్సీపీ, డీఎంకే పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం ఉదయం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అయితే సభ ప్రారంభమైన వెంటనే ఇద్దరు సభ్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది. పదవీ విరమణ చేస్తున్న బీజేపీ ఎంపీ వినయ్ దినుర్ టెండూల్కర్‌కు వీడ్కోలు పలికింది. అనంతరం రూల్ 267 ప్రకారం నోటీసులిచ్చిన ఎంపీల పేర్లను రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా స్వల్ప కాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ప్రతిరోజూ ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించానని, ఈ సమాచారం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. రుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతి రోజూ రూల్ 267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏళ్లలో ఇలాంటి ఎన్ని నోటీసులకు అనుమతి లభించిందో ఈ సభకు తెలుసునని చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనదని, ఎంపీలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారని చెప్పారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదని తెలిపారు. దీంతో డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ, ఇదంతా మాకు తెలుసని అన్నారు. ఈ సమావేశాలు ప్రాంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. జగదీప్ ధన్‌కర్ స్పందిస్తూ, 'దీని గురించి మీకు తెలుసునని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు. మీరు వింటే, మీకు అర్థమవుతుంది' అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధన్‌కర్ కోరారు. మిస్టర్ డెరెక్ ఒబ్రెయిన్, నాటకీయ ప్రదర్శనలు చేయడం మీకు అలవాటుగా మారింది. ప్రతిసారీ మీరు లేచి నిలబడతారు, అది మీ విశేష అధికారంగా భావిస్తారు. సభాపతి స్థానాన్ని గౌరవించడం మీ కనీస కర్తవ్యం. నేను ఏం చెప్పినా, మీరు లేచి, నాటక ప్రదర్శనలు చేస్తారని మండిపడ్డారు. జగదీప్ ధన్‌కర్ వ్యాఖ్యలపై స్పందించిన ఒబ్రెయిన్ మాట్లాడుతూ, ఆయన ముందు ఉన్న బల్లపై గట్టిగా కొడుతూ, తాను నిబంధనలకు అనుగుణంగానే ప్రవర్తిస్తున్నానని చెప్పారు. దీంతో ధన్‌కర్ స్పందిస్తూ, 'బల్ల మీద కొట్టకండి. దాన్ని కొట్టకండి. ఇది రంగస్థలం కాదని అన్నారు. 'మేం దీనిని సహించం, ఐయామ్ సారీ' అన్నారు. ఒబ్రెయిన్ ఏదో చెప్పబోతుండగా, ధన్‌కర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. 'దీనిని మేం భరించలేం' అని అంటూ సభ నుంచి వెళ్లిపోయారు. మణిపూర్ అంశంపై పార్లమెంటు ప్రతిష్టంభనకు కారణమవుతున్న రూల్ 267 పై కేంద్ర మంత్రి, రాజ్యసభలో బీజేపీ పక్ష నేత పీయూష్ గోయల్ తొలిసారి వివరణ ఇచ్చారు. ఏ సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని, కానీ విపక్ష పార్టీలు రూల్ 267 కింద చర్చ జరపాలని పట్టుబట్టడం సరికాదని అన్నారు. మణిపూర్ హింసపై చర్చ విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య ఏడు రోజులుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. రూల్ 267 కింద సభాకార్యక్రమాలన్నీ రద్దు చేసి చర్చ జరపాలని ప్రతిపక్షాలు పట్టుపడుతుండగా, అధికార పార్టీ మాత్రం నిరాకరిస్తోంది. స్వల్పకాలిక చర్చకు సిద్ధమని పదేపదే చెబుతోంది. ఈ నేపథ్యంలో రూల్ 267 నిబంధన కింద ఎందుకు చర్చను ప్రభుత్వం ఎందుకు కాదంటోందో కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ శనివారంనాడు వివరణ ఇచ్చారు. మణిపూర్ అంశంపై సరైన పద్ధతిలో చర్చ జరపాలని మరోసారి విపక్షాలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ఏ సమస్యకైనా చర్చలే పరిష్కారం. పార్లమెంటులో చర్చకు మేము అంగీకరించాం. అయితే విపక్షాలు మాత్రం రూల్ 267 రూల్ కిందనే చర్చ జరపాలని ఆ తర్వాత పట్టుబట్టాయి. మరొక మార్గం లేనప్పుడు మాత్రమే ఈ రూల్ వర్తింపజేయాలి. కానీ, ఈరోజుతో ఏడు రోజుల సభాసమయం గడిచిపోయింది. అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే రూల్ 267 అమలు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ రూల్ కింద చర్చ జరపాలంటే, సభాపతి అనుమతిపై ఆరోజు నిర్దేశిరచిన సభా కార్యక్రమాలన్నీ రద్దు చేసి అత్యవసరంగా చర్చ మొదలుపెట్టాలి.

# కావాలనే లీక్ చేశారు..





న్యూఢిల్లీ, జూలై 28 : మణిపూర్ పరిణామాలు.. కాంగ్పోక్పి మహిళల నగ్న ఊరేగింపు ఘటన కేసుపై సుప్రీం కోర్టుకు హోం శాఖ నివేదించిన(అఫిడవిట్ రూపంలో) అంశాలను ఆయన మీడియాకు వివరించారు. ఈ క్రమంలోనే ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 1990 నుంచి మణిపూర్లో జాతుల నడుమ ఘర్షణలు జరుగుతున్నాయని.. తాజా పరిణామాల వరకు మాట్లాడారాయన. కేంద్రంలో మణిపూర్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు.. 1993లో నాగా-కుకీ, 1993 మే నెలలో మెయితీ-పంగల్, 1995లో కుకీ-తమిళులు, 1997-98 నడుమ కుకీ-పైతే ఘర్షణలు జరిగాయని గుర్తు చేశారాయన. అలాగే.. తాజా కుకీ-మెయితీ ఘర్షణల్లో భాగంగా మే 4వ తేదీన మహిళలపై జరిగిన దారుణంపైనా స్పందించారు. ఘటనలో వీడియో తీసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. అతని నుంచి వీడియో తీసిన మొబైల్ ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నాం. పార్లమెంటు వర్షాకాల సమావేశాల నేపథ్యంలో.. మోదీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు అభాగ్యులైన కుకీ మహిళలతో కూడిన వీడియోను వైరల్ చేసి ఉంటారని భావిస్తున్నాం. వీడియోను కుట్రతోనే.. ఉద్దేశపూర్వకంగా లీక్ చేసి ఉంటారని అనుకుంటున్నాం. ఈ కుట్రను తేల్చేందుకే దర్యాప్తు కొనసాగుతోంది అని తెలిపారాయన. ఇదేకాదు.. మణిపూర్ ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందు 2022లో మయన్మార్లో జరిగిన సంఘటనల తాలూకా రెండు వీడియోలను సోషల్ మీడియాలో ప్రసారం చేస్తున్నారు. వాటికి సంబంధించి కూడా మణిపూర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు అని వివరించారాయన. 'మణిపూర్ ఘటనకు సంబంధించిన కేసు సీబీఐకి బదిలీ అయ్యింది. ఆరు కేసులను ఇప్పటికే సీబీఐకి పంపాం. ఏడో కేసు ఫైల్ కూడా పంపాల్సి ఉంది. మరో మూడు కేసుల్ని జాతీయ దర్యాప్తు సంస్థకి అప్పగించాం. దర్యాప్తు నిష్పక్షపాతంగా కొనసాగుతుందని హామీ ఇస్తున్నాం. అలాగే.. మణిపూర్ వీడియో ఘటన కేసు విచారణ కూడా మణిపూర్ రాష్ట్రం బయటే జరగడం సబబుగా భావిస్తున్నాం. అందుకే ఈ విషయాన్ని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశాం' మణిపూర్ మహిళల ఊరేగింపు సమయంలో.. అక్కడ పోలీసులుగానీ, ఆర్మీగానీ లేదని తేలింది. ఇటు నిఘా సంస్థలుగానీ, అటు హోం శాఖ గానీ.. వీడియోకు సంబంధించిన ఎలాంటి క్లూస్ దొరకలేదని వెల్లడించారాయన. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

మణిపూర్ అల్లర్లకు సంబంధించి ఇప్పటిదాకా 6,065 ఎఫ్ఐఆర్లు నమోదు అయ్యాయని తెలిపారు. కేంద్రం జోక్యం తర్వాత మణిపూర్ పరిస్థితి కొంతవరకు అదుపులోకి వచ్చింది. జులై 18వ తేదీ నుంచి మణిపూర్లో మరో మరణం సంభవించకుండా చూశాం అని అమిత్ షా మీడియాకు వివరించారు. మే 3వ తేదీ నుంచి జరుగుతున్న మణిపూర్ ఘర్షణలతో ఇప్పటిదాకా 147 మంది మరణించగా.. 40 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే.. ప్రస్తుతం అక్కడి పరిస్థితులు అదుఉలోనే ఉన్నాయని.. 72 శాతం ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరారని.. 82 శాతం విద్యార్థులు తిరిగి బడి బాట పట్టారని వెల్లడించారు. వీలైనంత త్వరలో మణిపూర్ గడ్డపై శాంతిభద్రతలు పూర్తిస్థాయిలో సాధారణం అవుతాయని భావిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు.

# ఫిరాయింపుల నిరోధక చట్టం సవరణ

- అలాంటి ప్రతిపాదన లేదన్న కేంద్రం

న్యూఢిల్లీ, జూలై 28 : ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని సవరించే ప్రతిపాదనేదీ తమ వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో తెలిపింది. ఎన్నికైన, నామినేటెడ్ సభ్యులు తమ పార్టీని ఫిరాయించకుండా నిరోధించేందుకు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో నిబంధనలు పొందుపరిచారు. పదో షెడ్యూల్‌ని కానీ, ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కానీ సవరించే యోచన లేదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఓ ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. చట్ట సవరణపై లోక్‌సభ స్పీకర్ గత జూలైలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని తెలిపారు. చట్టాన్ని అధ్యయనం చేసేందుకు నియమించిన కమిటీ సభ్యుల్లో రెండు భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభాపతికి మరిన్ని అధికారాలు కల్పించాలని మెజార్టీ సభ్యులు అభిప్రాయపడ్డారు. పార్టీ అధ్యక్షుడికి అధికారం కల్పించాలని మరికొంత మంది సభ్యులు సూచించారు. ఒక పార్టీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు మరో పార్టీలోకి ఫిరాయిస్తున్న ఘటనలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# బుల్లెట్ ట్రైన్‌కు భూసేకరణ సమస్య

- జాప్యానికి అదే కరాణమన్న మంత్రి వైష్ణవ్

న్యూఢిల్లీ, జూలై 28 : భూసేకరణలో ఎదురవుతున్న సవాళ్లతోనే ముంబైఅహ్మదాబాద్ మధ్య ప్రతిష్టాత్మక బుల్లెట్ రైలు ప్రాజెక్టులో జాప్యం జరుగుతోందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. భూసేకరణ సమస్యలతోనే ప్రాజెక్టులో అవాంతరాలు ఎదురవుతున్నాయని మంత్రి శుక్రవారం రాజ్యసభలో చెప్పారు. ఈ మెగా ప్రాజెక్టు పలు అంశాల్లో పురోగతిలో ఉన్నా భూసేకరణ అంశం ఇప్పటికీ ప్రధాన అవరోధంగా ముందుకొచ్చిందని అన్నారు. 2015లో చేపట్టిన అధ్యయన నివేదిక ఆధారంగా ఈ ప్రాజెక్టు లక్షా8వేల కోట్ల వ్యయంతో 8 ఏండ్ల వ్యవధిలో పూర్తవుతుందని అంచనా వేశారు. భూసేకరణ సహా పలు సమస్యల కారణంగా ప్రాజెక్టు అంతకంతకూ జాప్యమవుతోంది. ఈ ప్రాజెక్టు కోసం 1389 హెక్టార్ల భూమి అవసరం కాగా ఇప్పటికే 1381 హెక్టార్ల భూమి సేకరించారు. మహారాష్ట్రలో ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రాజెక్టుకు ప్రధాన అడ్డంకిగా మారింది. భూసేకరణలో సవాళ్లు ఎదురవుతున్నా నిర్మాణపరంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పలు మైలురాళ్లను అధిగమించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ కాంట్రాక్టులన్నింటినీ నిర్మాణ సంస్థలకు అప్పగించామని, ప్రాజెక్టును 28 కాంట్రాక్ట్ ప్యాకేజీలుగా విభజించి 23 ప్యాకేజీలను ఇప్పటికే కాంట్రాక్టర్లకు కేటాయించామని తెలిపారు. 248.64 కిలోమీటర్ల ఫౌండేషన్, 206.96 కిలోమీటర్ల మేర పిల్లర్లను పూర్తిచేయడం కీలక మైలురాయి అని మంత్రి పేర్కొన్నారు. దీనికి తోడు 69.8 కిలోమీటర్ల సూపర్‌స్ట్రక్చర్ కూడా పూర్తయిందని చెప్పారు. ఇక ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుపై ఏకంగా రూ.45,621.17కోట్ల వ్యయాన్ని వెచ్చించినట్టు వెల్లడించారు. భూసేకరణ ప్రక్రియ కొలిక్కిరాగానే ప్రాజెక్ట్ వ్యయం, పూర్తయ్యే సమయంపై స్పష్టత వస్తుందని చెప్పారు. రాబోయే నెలల్లో భూసేకరణ ప్రక్రియ వేగవంతమవుతుందని అన్నారు.

# రొట్టెల పండగకు ప్రత్యేక ఏర్పాట్లు

- పెయిడ్ ఆర్టిస్టులను పెట్టి తిట్టించడం సరికాదు
- నెల్లూరు దర్గాలో విపిఆర్, ఆదాల ప్రత్యేక ప్రార్థనలు



నెల్లూరు, జూలై 28 (మనం న్యూస్): రొట్టెల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఒకపక్క పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుంటే అది ఓర్వలేక పెయిడ్ ఆర్టిస్టులను పెట్టి తిట్టిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు నియోజకవర్గంలోని. 41వ డివిజన్లో కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ బాబ్జిల ఆధ్వర్యంలో శుక్రవారం 10 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డుకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరులో తిట్టుకునే సంస్కృతి ఇప్పుడు మొదలైందని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గత 30 ఏళ్లుగా నెల్లూరు వాసులకు నేనేంటో తెలుసునని అన్నారు. వాళ్లు విమర్శలు చేయడం వల్ల వారికే నష్టం తప్ప, మాకు ఒరిగేదేమి లేదని పేర్కొన్నారు. 41వ డివిజన్లో నాలుగేళ్లలో మూడున్నర కోట్ల రూపాయలు నిధులు ఖర్చు పెట్టామని తెలిపారు. ఇటీవల 20 లక్షల రూపాయలతో రోడ్డు వేశామని చెప్పారు. స్థానిక అవసరాలను బట్టి ఇంకా 30 నుంచి 40 లక్షల రూపాయలు దాకా వెచ్చించేందుకు వెనుకాడమని తెలిపారు. గురువారంతో ముగిసిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం ఎంతో గొప్పదని ఎంపి ప్రశంసించారు. ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షుడు ఆనం విజయ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇన్చార్జ బాబ్జి, కార్పొరేటర్లు అవినాష్, నూనె మల్లికార్జున యాదవ్, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, నవీన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ఆర్ఎస్సార్, మేఘనాథ్ సింగ్, హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాసులు, శివ సునీల్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారావు,మధు,తలారి విఠల్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే సాయంత్రం నెల్లూరు నగరంలోని బారాషాహీద్ దర్గాను రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి తదితరులు శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఆలయ కమిటీ వారికి ఘన స్వాగతం పలికింది.. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ బారాషాహీద్ దర్గా రొట్టెల పండగకు లక్షలాదిమంది చేస్తున్నారని అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు కూడా సిద్ధం చేశామని పేర్కొన్నారు.

# హైదరాబాద్-విజయవాడ హైవే బంద్

టీఎస్ ఆర్టీసీ అలెర్ట్

హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్): వరద బీభత్సం.. హైదరాబాద్-విజయవాడ మార్గంలో బస్సులు రద్దు.. ప్రత్యామ్నాయ మార్గాల్లో అందుబాటులోకి బస్సులు కీసర మధ్య మున్నేరు వాగు ఉధృతి తెలుగు రాష్ట్రాల్లో కుండపోతగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్-విజయవాడ హైవేపై వరద ప్రవహిస్తోంది. దీని ప్రభావంతో రోడ్డును మూసివేసిన అధికారులు.. వేరే మార్గంలో వాహనాలను పంపిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్-విజయవాడ రెగ్యులర్ బస్సులను టీఎస్ఆర్టీసీ రద్దు చేసింది. వర్షపు నీరు చేరుకోవడంతో హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవేపై వాహనాలు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లా కీసర టోల్గేట్ సమీపంలోని ఐతవరం వద్ద హైవేపై మున్నేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణాలు పూర్తిగా ఆగిపోయాయి. రోడ్లపైకి భారీగా నీళ్లు చేరుకోవడంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ మీదుగా అధికారులు దారి మళ్లిస్తున్నారు. వేరే మార్గంలో వాహనాలను మళ్లిస్తుండటం, వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కోదాడ-హుజూర్నగర్ రహదారిపై ఏకంగా 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఐతవరం సమీపంలో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బస్సు సర్వీసుల విషయంలో ప్రయాణికులను అలర్ట్ చేస్తుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్లో సజ్జనార్ హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై వరద ప్రభావం గురించి పేర్కొన్నారు.

## శివాలయ నిర్మాణానికి తూడి మేఘారెడ్డి రూ. 3లక్షల విరాళం



వనపర్తి ప్రతినిధి, జూలై 28 (మనం న్యూస్): పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో నిర్మించనున్న శివాలయం నిర్మాణం కోసం నియోజకవర్గ నాయకుడు తూడి మేఘారెడ్డి రూ. 3లక్షల ఆర్థిక సాయాన్ని గ్రామస్తులకు శుక్రవారం అందజేశారు. గ్రామంలో శివాలయం నిర్మిస్తున్నాము తన వంతు విరాళం అందజేయాలని గ్రామస్తులు మేఘారెడ్డిని కోరారు. సానుకూలంగా స్పందించిన మేఘారెడ్డి రూ. 3లక్షల ఆర్థిక సాయం చేశారు. అత్యవసర పనులపై తాను స్థానికంగా లేకున్నా గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం తాను తన అనుచర ఘనంతో కలిసి లక్షరాల మూడు లక్షల రూపాయల నగదును గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా దొడగుంటపల్లి ప్రజలు తూడి మేఘారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వెల్టూరు సర్పంచు శ్రీనివాస రెడ్డి, గ్రామ పెద్దలు పోన కంటి వెంకట్ రెడ్డి, కొన్నూరు గోవింద రెడ్డి, విట్ట నారాయణ రెడ్డి, భగవంతు రెడ్డి, రాచూరి రాజశేఖర్ శెట్టి, కొత్తకాపు వెంకటేశ్వర రెడ్డి, కొర్రపాటి సుదర్శన్, ఆనంద రెడ్డి, రాములు, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన రిజర్వు ఇన్‌స్పెక్టర్లు




వనపర్తి ప్రతినిధి, జులై 28 (మనం న్యూస్) : వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చిన రిజర్వు ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, అప్పల నాయుడు బాధ్యతలను స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందజేశారు. గతంలో గతంలో వీరు మహబూబ్‌నగర్ జిల్లాలో పని చేశారు. అక్కడి నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న రిజర్వు ఇన్‌స్పెక్టర్లు వెంకట్ జోగుళాంబ గద్వాల జిల్లాకు, జగన్ నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## ఘనంగా అచ్యుత రామారావు జన్మదిన వేడుకలు



వనపర్తి ప్రతినిధి, జూలై 28 (మనం న్యూస్) : తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అచ్యుతరామరావు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు నందిమల్ల అశోక్, రావుల చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 79వ. జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి నూతన వస్త్రాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ అచ్యుతరామారావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు కలకొండ రమేష్ చంద్ర, రాష్ట్ర ఐటిడిపి వైస్ ప్రెసిడెంట్, ఎన్టీర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు చేప విత్తనాల సైజు ఉండాలి

- అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు



వనపర్తి ప్రతినిధి, జులై 28 (మనం న్యూస్) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేప విత్తనాల సైజు ఉండాలని అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు అన్నారు. ఫిషరీస్ ఏ.డి. రహమాన్‌తో కలిసి ఆత్మకూర్ మండలంలోని చేప విత్తనాల కేంద్రంను ఆయన శుక్రవారం సందర్శించి చేప విత్తనాల లభ్యతను పరిశీలించారు. శివ ఫిష్ సీడ్ ఫార్మ్, రాజేందర్ సీడ్ ఫార్మ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ త్వరలో జిల్లాలోని చెరువులు, రిజర్వాయర్‌లలో చేప విత్తనాలు వదలడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సైజులు, మేలు రకం విత్తనాలు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట ఫిషరీష్ ఏ.డి రహమాన్, ఇతర బృందం సభ్యులు ఉన్నారు.

# ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలి







- ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషం
- జిల్లా ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 28 (మనం న్యూస్) : ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటే భవిష్యత్తులో ప్రయివేటు సంస్థల అరాచకాలకు అడ్డుకట్ట వేయవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలో ఆయిల్ ఫెడ్ సంస్థ వారి విజయ వంట నూనెల విక్రయ కేంద్రాన్ని జెడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిలతో కలిసి మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మనం తీసుకునే ఆహారం ఏదో రకంగా కల్తీ అవుతుందన్నారు. వనపర్తి జిల్లా ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే ఉద్దేశ్యంతో ఛైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి విజయ వంట నూనెల రిటైల్ ఔట్లెట్ నిర్మించడానికి స్థలం కావాలని అడడగానే ప్రజల ఆరోగ్యం కోసం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతోపాటు ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రిటైల్ ఔట్లెట్లు ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి రిటైల్ ఔట్లెట్ కోసం స్థలం అడగగానే కేటాయించిన మంత్రికి, మున్సిపల్ ఛైర్మన్‌కు ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నేడు మంత్రి చేతుల మీదుగా రిటైల్ అవుట్ లేట్ ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు. పట్టణ ప్రాంత ప్రజలే గాకుండా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు కల్తీ లేని విజయ వంట నూనెలు, వంట సరుకులను మాత్రమే ఉపయోగించాలన్నారు. వంట నూనెతో పాటు శుద్ధమైన కిన్నెర తాగు నీరు అందుబాటులో ఉంటుందనానరు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని రిటైల్ ఔట్లెట్‌లను ప్రారంభిస్తామన్నారు. అనంతరం వనపర్తి సమీపంలోని చిట్యాల వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్లు, ట్రాన్స్ ఫార్మర్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఎం.డి సురేందర్, జెడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు కోసం పనులు చేపట్టాలి





- మర్రికుంట చెరువు, మినీ ట్యాంక్ బండ్ పరిశీలన
- మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 28 (మనం న్యూస్): రాజకీయ నాయకులు ప్రజల శ్రేయస్సు కోసం పనులు చేపట్టాలని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మర్రికుంట చెరువు, మినీ ట్యాంక్ బండ్‌ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులు గాకుండా ఏ పని చేస్తే ఎక్కువ డబ్బులు మిగులుతాయోననే ఆలోచనతో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నిరంజన్ రెడ్డి సొంత జెసిబి, టిప్పర్లతో వేర్వేరు పేర్లతో వారే పనులు చేయడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్నా లేకపోయినా ఊరికి ఒక ట్యాంక్ బండ్ ఉంటుందన్నారు. కానీ ఇక్కడ దొరికిన చెరువుని ట్యాంక్ బండ్ చేస్తున్నామనన పేరుతో వారి జెసిబిలతో, పెద్దపెద్ద ప్రొక్లెయిన్లు, టిప్పర్లతో గుట్టలన్నీ సాపు చేసి ఆ మట్టి తీసుకొచ్చి కట్టల పైన పోసి విపరీతమైన బిల్లులు చేయించుకోవడం, ప్రభుత్వ డబ్బు వృథా చేస్తున్నారని ఆరోపించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కట్ట కోతకు గురైందని, వర్షాలు అధికంగా కురిస్తే కట్ట మొత్తం కొట్టుకు పోయేదన్నారు. కట్ట తెగిపోవడం వల్ల పేదల ఇల్లు ప్రమాదానికి గురయ్యేవన్నారు. మినీ ట్యాంక్ బండ్‌కు ఎంత ఖర్చు అయ్యింది? ఎంత బిల్లు పేమెంట్ అయ్యింది? సమగ్రమైన ఎంక్వయిరీ చేయించాల్సిన అవసరం ఉందన్నారు. మర్రికుంట ప్రజల కోసం, వనపర్తి ప్రజల కోసం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ పేర్లతో పనులు పూర్తి చేయకుండానే వాళ్ల పేర్లు పెట్టుకుంటున్నారు అని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మర్ మియా, మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్ధన్, మాజీ సర్పంచు సురేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రోహిత, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, రాంజీ నాయక్, రాములు, ఆంజనేయులు, రాజు, తిరుమలేష్, గోపాల్, వెంకటేష్, చీర్ల మన్నెంకొండ, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్టు 9 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా..

## 'మేరీ మట్టి మేరా దేశ్'ను ఘనంగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్లకు కేంద్ర హోం శాఖ సూచన

వనపర్తి/నాగర్ కర్నూల్ ప్రతినిధి, జూలై 28 (మనం న్యూస్): స్వాతంత్ర్య అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమాల్లో భాగంగా ఆగసు 9 నుండి 30 వరకు భారత దేశ వ్యాప్తంగా 'మేరీ మట్టి మేరా దేశ్' ప్రచారాన్ని ఘనంగా నిర్వహించాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి విజయ్ తివారీ వివరించారు. న్యూ ఢిల్లీ హోం శాఖ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నీ రాష్ట్రాల ప్రధాన మంత్రులు, కలెక్టర్లు, డిఆర్‌డిఓలు, డిపిఓలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలు చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, అలాగే స్వాతంత్ర్యనంతరం దేశ రక్షణ కోసం ఎందరో జవాన్లు అమరవీరులు అయ్యారని గుర్తు చేశారు. అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల స్మారకార్థం దేశంలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో, అన్నీ మున్సిపాల్టీల్లో ఆగస్టు 9 నుండి 30 వరకు మేరీ మట్టి మేరా దేశ్ ప్రచారం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, వీరుల పేర్లతో శిలాఫలకాలు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను సత్కరించాలని సూచించారు. ఆగస్టు 9 నుండి 15 వరకు జరుగుతాయని ఇందులో ప్రతి గ్రామంలో వీరుల బ్యానర్లు రూపొందించి నివాళ్లు అర్పించాలన్నారు. సెల్ఫీలు దిగి ఆన్‌లైన్లో అప్లోడ్ చేయాలి ఉంటుందన్నారు. ఈ ప్రచారం కింద వసుధ వందనంలో 75 మొక్కలు నాటాలని సూచించారు. దీంతో పాటు గతేడాది మాదిరిగానే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కింద ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రతి గ్రామం నుండి తీసిన మట్టి కలశాలను రాజధాని ఢిల్లీకి పంపించాలన్నారు. అనంతరం ప్రధాన కార్యక్రమంలో ఆగస్టు 27 నుండి 30 మధ్య న్యూ ఢిల్లీలో జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా నుండి డిఆర్‌డిఓ పీడీ నర్సింహులు, డిపిఓ సురేష్, డిపిఆర్వో సీతారం, ఎన్ఐసి సిబ్బంది, నాగర్ కర్నూల్ జిల్లా నుండి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, యువజన సర్వీసుల శాఖ అధికారి సీతారాం, ఇన్ ఐసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ స్కీం ద్వారా ఆరోగ్య భద్రత కల్పించాలి



- టియుడబ్ల్యూజె(ఐజేయు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు
- కొనసాగుతున్న పోస్టల్ కార్డు ఉద్యమం

వనపర్తి ప్రతినిధి, జూలై 28 (మనం న్యూస్): రాష్ట్రంలో జర్నలిస్ట్ హెల్త్ స్కీం ద్వారా జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించాలని టియుడబ్ల్యూజె(ఐజేయు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గోపాల్‌పేట మండల కేంద్రంలో జర్నలిస్టులు శుక్రవారం పోస్టల్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. పోస్టాఫీస్‌కు వెళ్లి సిఎం కేసిఆర్‌కు పోస్ట్ కార్డులను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైందని, అలాంటి జర్నలిస్టులు నేడు స్వరాష్ట్రంలో ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించే జర్నలిస్టులు వార్తల సేకరణ విషయంలో తమ తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా పని చేయడం జరుగుతుందన్నారు. కానీ జర్నలిస్టులకు ఎక్కడా హెల్త్ కార్డులు పని చేయడం లేదన్నారు. ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హెల్త్ కార్డు స్కీమ్ పథకాన్ని రూ. 2 లక్షల నుండి రూ. 5లక్షలకు పెంచుతున్నట్లు జీఓ విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్నీ ఆస్పత్రుల్లో జర్నలిస్టులకు హెల్త్ స్కీం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు బలరాం, శివ ప్రసాద్, శివ కుమార్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ నాయుడు, శ్రీనివాస్ చారి, అనీల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

- వనపర్తి-పెబ్బేరు రోడ్డు వల్ల తీవ్ర ఇబ్బందులు
- కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- జిల్లా అధ్యక్షుడు ఎం. రాజేంద్ర ప్రసాద్ యాదవ్



వనపర్తి ప్రతినిధి, జూలై 28 (మనం న్యూస్) : ఎడతెరిపి లేకుండ కరుస్తున్న వర్షాల వల్ల నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం. రాజేంద్ర ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. పార్టీ అధిష్టానం మేరకు పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరంతరం కురుస్తున్న వర్షాల వల్ల పట్టణ, గ్రామాల్లోని పేదల ఇల్లు అకస్మాత్తుగా కూలిపోయి బాధితులు రోడ్డున పడుతున్నారి అన్నారు. ప్రభుత్వం స్పందించి వారికి పునరావాసాలు ఏర్పాటు చేయడంతోపాటు నష్టపోయిన వారికి పరిహారం అందించాలని తెలిపారు. పంట నష్టం కింద ఎకరాకు రూ. 10వేలు ఇస్తామని 2020 అక్టోబర్ 5న సిఎం కేసిఆర్ చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఉమ్మడి పెబ్బేరు మండలంలో శేరిపల్లి, వెంకటాపురం, శ్రీరంగాపురం, పాతపల్లి, రామేశ్వరం శివారు సూగూరు జానంపేట తదితర గ్రామాల్లో వందల సంఖ్యలో పంట నష్టం వాటిల్లిందని, వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యేనే వనపర్తి నుండి పెబ్బేరు వెళ్లే రహదారి బాగోలేదని కొత్తకోట నుండి పెబ్బేరు మండలంలో కార్యక్రమాలు చేసుకుంటున్నారంటే ఈ నియోజకవర్గంపై ఏపాటి చిత్తశుద్ధి ఉందో ప్రజలు గమనించాలన్నారు. వారి ఫామ్ హౌజ్‌కి మంచి రోడ్డు వేసుకొని నిత్యం వేల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రయాణం చేసే రోడ్డు గుంతలుగా మార్చారని తెలిపారు. నిరంతరం కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ శ్రేణులు అందుబాటులో ఉంటూ బాధితుల కష్టసుఖాలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీ సర్పంచు సురేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు మణ్యం, శ్రీరంగాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, జిల్లా సోసల్ మీడియా కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ సాగర్, మైనార్టీ నాయకులు ఎం.డి షకీల్, మాజీ డైరెక్టర్ రాములు, చందు, ప్రణీత్ ఉన్నారు.

## గాఢమైన రంగుల్లేకుండా బిర్యానీలు తయారుచేయాలి



సూర్యాపేట టౌన్ జూలై 28 మనం న్యూస్: బిర్యానీ, ఇతర వంటకాలలో గాఢమైన రంగులు లేకుండా హోటళ్లలో తయారుచేయాలని, నాణ్యత ప్రమణాలను పాటించి వినియోగదారుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని ఆహార భద్రత, ప్రత్యేక తనిఖీ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు దుకాణాలు, హోటళ్లు, సూపర్‌మార్కెట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అపరిశుభ్రత వాతవరణంలో, ఈగలు వాలకుండా ఆహారాన్ని భద్రపరుచుకోవాలని, హోటళ్ల పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షకాలం కావడంతో విష జ్వరాలు త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అందుకు కారణమైన దోమలు, ఈగలను వృద్ధి చెందకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆహర భద్రతాధికారి కృష్ణమూర్తి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అతడి స్థానం మా గుండెల్లో..




## శాంసన్‌పై సూర్యకుమార్ కామెంట్స్ వైరల్

టెస్టు సిరీస్లో వెస్టిండీస్‌ను చిత్తు చేసిన భారత జట్టు వన్డే సిరీస్లోనూ అదరగొట్టింది. గురువారం జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో కరీబియన్లను మట్టికరిపించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్లో సంజూ శాంసన్ తుది జట్టులో చోటు దక్కించుకపోవడంతో అభిమానులు నిరాశ చెందారు. అయితే.. విధ్వంసక ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ శాంసన్ జెర్సీతో దర్శనమిచ్చి ప్రేక్షకులను ఒకింత అయోమయానికి గురి చేశాడు. సంజూ పేరుతో ఉన్న జెర్సీతో సూర్య కుమార్ బౌండ్రీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అభిమానులు 'శాంసన్ ఎక్కడా?.. శాంసన్ ఎక్కడా?' అని బిగ్గరగా అరవడంతో.. సూర్య అభిమానుల వైపు తిరిగి తన స్పందన తెలియజేశాడు. రెండు చేతులను హృదయాకారంలో చేసి సంజూ తన గుండెల్లో ఉన్నాడంటూ సైగల ద్వారా వాళ్లకు తెలిపాడు. ఈ వీడియో కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.దీనిపై అభిమానులు తమదైన శైలిలో పంచ్లు పేలుస్తున్నారు. 'సంజూ స్థానంతో పాటు అతడి జెర్సీ కూడా కొట్టేశావా?' అని ఓ నెటిజన్ ప్రశ్నించగా.. 'నీ ప్రేమకు మేం ఫిదా బ్రో' అంటూ మరొకరు ట్వీట్ చేశారు. అయితే.. సూర్య కుమార్కి కేటాయించిన జెర్సీ సైజ్ సరిపోకపోవడంతో అతను శాంసన్ జెర్సీ వేసుకున్నాడట. అతడి కొత్త జెర్సీ రెండో వన్డే తర్వాత రానుంది. విండీస్తో టీ20 సిరీస్‌కు ఎంపికైన వాళ్లతో బీసీసీఐ సూర్య జెర్సీని పంపించనుందని సమాచారం.

### బెడిసి కొట్టిన ప్రయోగాలు

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి వన్డేలో సునాయాసంగా నెగ్గిన రోహిత్ సేన.. శనివారం రెండో వన్డేలో తలపడనుంది. తొలి మ్యాచ్‌లో చేసిన ప్రయోగాలు బెడిసి కొట్టడంతో ఈ సారి కూడా బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు చేస్తారా? లేదా? పాత పద్ధతినే కొనసాగిస్తారా? అనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. అంతేకాదు రెండో వన్డేలోనైనా సంజూను ఆడిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# అబ్బెబ్బే.. నాకు అలాంటి బలహీనత లేదు..

## బుకాయిస్తున్న బాబర్!




శ్రీలంకపై పాకిస్తాన్ టెస్టు సిరీస్ నెగ్గింది. ఏడాదిగా టెస్టు విజయం లేని పాక్కు ఇది శుభవార్తే. అయితే ఆ టీం కెప్టెన్, స్టార్ ప్లేయర్ బాబర్ ఆజమ్ మాత్రం ఈ సిరీసులో తేలిపోయాడు.ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్సులో కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియను బాబర్ ఏమాత్రం ఎదుర్కోలేకపోయాడు. ఈ సిరీసులో మూడు ఇన్నింగ్సుల్లో బ్యాటింగ్ చేసిన బాబర్.. కేవలం 25.33 సగటుతో 76 పరుగులే చేశాడు. ఈ మూడు సార్లూ ప్రభాత్ బౌలింగ్లోనే బాబర్ అవుటయ్యాడు. దీంతో ప్రభాత్ను బాబర్ ఎదుర్కోలేడని విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేం లేదని బాబర్ తేల్చిచెప్పాడు.గతేడాది నుంచి ఇప్పటి వరకు ప్రభాత్ బౌలింగ్లో బాబర్ ఏకంగా ఆరుసార్లు అవుటయ్యాడు. దీంతో బాబర్ బలహీనతను ప్రభాత్ పట్టేశాడని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలు ఏమాత్రం కరెక్ట్ కాదని బాబర్ అన్నాడు. 'ఒక మ్యాచ్లో ప్రభాత్ ఏకంగా 50 ఓవర్లు వేస్తే.. ఏదో ఒక టైంలో నేను పొరపాటు చేయడం సహజమే' అని చెప్పాడు. 'తను శ్రీలంక బెస్ట్ బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్లో నేను చాలాసార్లు అవుటవడం నిజమే. అయితే దీనిపై నేను కూడా బాగా వర్క్ చేశా. చివరి ఇన్నింగ్సులో పరుగులు కూడా చేశా' అని బాబర్ అన్నాడు.

# ఆసీస్‌ను ఆదుకున్న స్టీవ్ స్మిత్



లండన్: యాషెస్ 2023 సిరీస్లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ తన జోరు కొనసాగిస్తున్నాడు. ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదో టెస్టో స్మిత్ అసాధారణ బ్యాటింగ్తో ఆసీస్ను ఆదుకున్నాడు. తొలి ఇన్నింగ్స్లో 185 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా కొనసాగుతున్న జట్టుకు తనకే సాధ్యమైన ఆటతో ఊపిరిపోసాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు పరిస్థితులు బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్నా.. ఇంకోవైపు ఇంగ్లండ్ బౌలర్లు చెలరేగుతున్నా.. చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో క్రీజులో అడ్డు గోడగా నిలబడ్డాడు. 123 బంతుల్లో 6 ఫోర్లతో 71 పరుగులు చేసిన స్మిత్.. ఇంగ్లండ్ భారీ ఆధిక్యానికి గండికొట్టాడు. చివరకు క్రిస్ వోక్స్ బౌలింగ్లో కీపర్ క్యాచ్గా వెనుదిరిగిన స్మిత్.. అప్పటికే చేయాల్సిన నష్టం చేసాడు. 61/1 ఓవర్నైట్స్కోర్ రెండో రోజు తొలి ఇన్నింగ్సును కొనసాగించిన ఆసీస్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓవర్నైట్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ను జోరూట్ స్టన్నింగ్ క్యాచ్తో పెవిలియన్ చేర్చడంతో ఆసీస్ 115/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్కు వెళ్లింది.రెండో సెషన్ ఆరంభం లోనే ఉస్మాన్ ఖవాజా(47)ను స్టువర్ట్ బ్రాడ్ ఔట్ చేయగా... ఆ కొద్ది సేపటికి ట్రావిస్ హెడ్(4) కూడా అతని బౌలింగ్లోనే వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో స్మిత్, మిచెల్ మార్ష్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేయగా.. అండర్సన్ దెబ్బకొట్టాడు. ఆ వెంటనే అలెక్స్ క్యారీని జోరూట్ ఔట్ చేయగా.. మిచెల్ స్టార్క్(7)ను మార్క్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో ప్యాట్ కమిన్స్‌తో కలిసి స్మిత్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న స్మిత్‌ను క్రిస్ వోక్స్ ఔట్ చేయగా..8వ వికెట్‌ను నమోదైన 51 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. 95 ఓవర్లు ముగిసే సరికి ఆసీస్ 8 వికెట్లకు 273 పరుగులు చేయగా.. క్రీజులో ప్యాట్ కమిన్స్, టాడ్ మర్ఫీ ఉన్నారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ బజ్‌బాల్ బ్యాటింగ్‌తో 54.4 ఓవర్లలోనే 283 పరుగులు చేసింది.

మనం సినిమా
manamcinema

# బన్నీ సినిమాకు నో చెప్పిన శ్రీలీల.. కారణం ఏంటంటే?



ఇప్పుడంతా టాలీవుడ్‌లో శ్రీలీల నామమే జపం చేస్తున్నారు. తెలుగులో ఇప్పుడు రానున్న క్రేజీయెస్ట్ సినిమాలన్నింటిలో ఆమెనే కథానాయిక. వచ్చే ఏడాది వరకు చేతినిండా సినిమాలతో తెగ బిజీగా గడుపనుంది. ఇక ఇప్పుడు ఏ యంగ్ హీరోను తట్టిన శ్రీలీలనే హీరోయిన్‌గా కావాలని అంటున్నారట. అంత లక్కీ ఛార్మ్ అయిపోయింది ఈ కన్నడ సొగసరి. డెబ్యూ సినిమాతో బోటా బోటి మార్కులతో సరిపెట్టుకున్నా.. ధమాకాతో తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అందం, నటనే కాదు తన డ్యాన్స్‌లతోనూ అందరితో విజిల్స్ వేయించుకుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ పుష్ప-2 ఆఫర్‌ను తిరస్కరించిందని టాక్ నడుస్తుంది. పుష్ప-2 సినిమాలో ఓ ఐటెం సాంగ్ కోసం మేకర్స్ సంప్రదించగా శ్రీలీల సున్నితంగా వద్దని చెప్పేసిందట. దానికి కారణం కూడా లేకపోలేదు. కెరీర్ పీక్స్ స్టేజీలో ఉన్నప్పుడు ఐటెం పాట చేయడం రిస్క్ అని భావిస్తుందట. ఈ బ్యూటీ. అంతేకాకుండా ఐటెం సాంగ్ అంటే గ్లామర్ ఒలకబోయాల్సి ఉంటుంది. కానీ అది తన వల్ల కాదని నో చెప్పిందట. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ ఈ వార్త మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. దీనిపై పలువురు నెటీజన్లు సైతం పాట చేయకపోవడమే సరైన నిర్ణయం అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆ మధ్య త్రివిక్రమ్ డైరెక్షన్‌లో బన్నీ, శ్రీలీల కలిసి ఓ యాడ్ చేశారు. యాడ్ చూసిన వాళ్లకు వీళ్ల పేయిర్ చాలా ఫ్రెష్‌గా అనిపించింది. భవిష్యత్తులో బన్నీతో సినిమా చేసే చాన్స్ కూడా వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక శ్రీలీల చేతిలో ప్రస్తుతం అరడజను సినిమాలకు పైగానే ఉన్నాయి. అందులో పెద్దది అంటే గుంటూరు కారం అనే చెప్పాలి. ఈ సినిమా గనుక క్లిక్ అయితే శ్రీలీల రేంజే మారిపోతుంది.

# జైలర్ ఆడియో లాంచ్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా తమన్నా

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జైలర్ . టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. జైలర్ ఆగస్టు 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా జైలర్ ఆడియో లాంచింగ్ ఈవెంట్‌ను చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబోతున్నారు. ఈవెంట్లో నువ్ కావాలయ్యా సాంగ్‌కు రిహార్సల్స్ చేస్తున్న వీడియో ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఆడియో లాంఛింగ్ ఈవెంటుకు తలైవా, డైరెక్టర్ నెల్సన్ దిలీపు కుమార్‌తోపాటు నిర్మాతలు, నటీనటులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈవెంట్‌లో అభిమానుల కోసం 1000 ఉచిత పాస్లను జారీ చేస్తున్నట్టు ప్రకటించిన వెంటనే.. కేవలం 15 సెకన్లలో మొత్తం పాస్లు క్లెయిమ్ చేసుకున్నారని మేకర్స్ ఇప్పటికే అప్డేట్ అందించారు. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలయాళ సూపర్ స్టార్ హీరో మోహన్ లాల్, సునీల్, తమన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే సినిమాలోని పాత్రలను ఇంట్రడ్యూస్ చేస్తూ విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. జైలర్లో కన్నడ స్టార్ హీరో శివరాజుకుమార్, రమ్యకృష్ణ, యోగిబాబు, వసంత్ రవి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. రజినీకాంత్ మరోవైపు జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వంలో తలైవా 170 కూడా ప్రకటించాడని తెలిసిందే. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.




# దుల్కర్ సల్మాన్ - రానా కాంబో రెడీ..

## ఇంట్రెస్టింగ్‌గా కాంత టైటిల్ లుక్

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ బర్త్ డే సందర్భంగా అభిమానులకు బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ అందిస్తూ ఖుషీ చేస్తున్నాడు. తాజాగా కొత్త సినిమా వార్త అందించారు. బాహుబలి స్టార్ రానా దగ్గుబాటితో కలిసి తాజా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు, దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి కాంత టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. నీల ఫేం సెల్వమణి సెల్వరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. సెల్వరాజ్ తెరకెక్కించిన డాక్యుమెంటరీ సిరీస్ ది హంట్ ఫర్ వీరప్పన్ ఆగస్టు 4న నెట్ఫ్లిక్స్లో విడుదల కానుంది. ఈ సినిమా ఏ జోనర్లో రాబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. లేటెస్ట్ టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ ఇదివరకెన్నడూ కనిపించని సరికొత్ అవతార్లో కనిపించబోతున్నాడట. వేఫరెర్ ఫిలిమ్స్, స్పిరిట్ మీడియా సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. కాంత అనేది మమ్మల్ని ఒకచోట కలిపిన ప్రాజెక్ట్. అపారమైన ప్రతిభావంతులైన దుల్కర్ సల్మాన్, వేఫేరర్ బ్యానర్‌తో ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం పట్ల సంతోషిస్తున్నాము. దుల్కర్ సల్మాన్ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కాంత ప్రపంచంలోకి స్వాగతం అని ట్వీట్ చేశాడు రానా.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.